
సాక్షి 24|7

తూర్పుగోదావరి

ఆదివారం 13-8-2017



15న సీఎం పర్యటన ఖరారు

2లో..

తేలని సీట్ల పంచాయితీ

9లో..



కాకినాడలోని 2వ డివిజన్ శశికాంత్ నగర్ రోడ్డు నెంబర్ 3లో యుద్ధ ప్రాతిపదికన రోడ్డు వేసేస్తున్నారు. ఇదే తరహాలో నగరంలో ఎక్కడికక్కడ సీసీ రోడ్లకు మోక్షం కలిగిస్తున్నారు. ఇదండీ ఓటు మహిమ..!

అబ్బో... ఎంత ఓటు ప్రేమయో..!

మా వీధిలో లైటు వెలగడం లేదు ... మా వార్డు రహదారుల్లో గజానికో గుంతతో గాయాలవుతున్నాయి... అదిగో ఆ వీధి మలుపులో విద్యుత్తు స్తంభం ఒరిగిపోతోంది ... మరో సందులో తీగలు వేలాడుతున్నాయి...ఇలా ఎన్నో అభ్యర్థనలు ... వేడుకోళ్లు ... విన్నపాలు ... ఫోన్ కాల్స్ ... నో రెస్పాన్స్. ఇదంతా గతం. ఇప్పుడు అడగకుండానే చకచకా...ఇదంతా ఓట్ల మాయాజాలం. ఓ వైపు ఎన్నిక జరగకుండా ఓ వర్గం పావులు కదుపుతుండగా ... ఇంకోవైపు ఎందుకైనా మంచిదని ఓటరు కరుణ కోసం పైపై పనుల పూతలకు దిగుతున్నారు.

- ఎన్నికల వేళే వెతలు గుర్తుకొచ్చాయి
- ప్రజలు నిలదీస్తారేమోనన్న భయంతో ఆగమేఘాల మీద పనులు
- ఓట్ల కోసం దొంగ నాటకాలు

సాక్షి ప్రతినిధి, కాకినాడ :

ఎన్నికల వేళ నగరంలో కనిపిస్తున్న హడావుడికి పై చిత్రమే సాక్ష్యం. కార్పొరేషన్ పరిధిలో యుద్ధ ప్రాతిపదికన పెండింగ్ పనులు చక్కబెడుతున్నారు. అధికారులంతా ఓ వైపు ఎన్నికల బిజీలో ఉంటే... కాదూ కుదరదంటూ పెండింగ్‌లో ఉన్న పనుల్ని చేయిస్తున్నారు. ఇన్నాళ్లూ వదిలేసిన నేతలు ఓట్ల కోసం మరోసారి ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారు.

కార్పొరేషన్ ఎన్నికలొచ్చాయి. పాలకులకు సమస్యలు గుర్తుకొచ్చాయి. హామీలిచ్చి - మిగతా 2లో▸

శాంతియుత వాతావరణంలో కార్పొరేషన్ ఎన్నికలు

- అధికారుల సమీక్షలో కలెక్టర్ కార్తికేయ మిశ్రా
- ఎన్నికల నియమావళిని ఖచ్చితంగా అమలు చేయాలని ఆదేశం

కాకినాడ సిటీ:

కార్పొరేషన్ ఎన్నికల పోలింగ్ నిష్పక్షపాతంగా, శాంతియుత వాతావరణంలో నిర్వహించాలని కలెక్టర్ కార్తికేయ మిశ్రా సూచించారు. కలెక్టరేట్‌లో శనివారం ఎన్నికల ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్లు స్వేచ్ఛగా అధిక సంఖ్యలో పాల్గొని ఓటు హక్కు వినియోగించుకునేలా చూడాలన్నారు. ఎన్నికల నియమావళిని కచ్చితంగా అమలు చేయాలని, నియమావళిని అతిక్రమిస్తే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 196 పోలింగ్ స్టేషన్లలో 2,29,373 మంది ఓటు హక్కును వినియోగించుకోనున్నారన్నారు. కార్పొరేషన్ వెబ్‌సైట్‌లో ఓటర్ల జాబితా అందుబాటులో ఉంచాలని కమిషనర్‌కు సూచించారు. 1200 ఓటర్లున్న పోలింగ్ స్టేషన్లు 127 ఉన్నాయని, 1200 పైబడి ఓటర్లున్న పోలింగ్ స్టేషన్లు 69 ఉన్నాయన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్లో సీసీ కెమేరాలతో పర్యవేక్షణ ఉంటుందన్నారు. ఎన్నికలకు 17 మంది తహసీల్దార్లు, ఎంపీడీవోలను రిటర్నింగ్, మరో 17 మందిని అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులుగా నియమించామన్నారు. రిజర్వుతో కలిపి 258 మంది ప్రిసైడింగ్ అధికారులు, 296 మంది అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు, 826 మంది ఇతర పోలింగ్ సిబ్బందిని నియమించినట్టు తెలిపారు.


కార్పొరేషన్ ఎన్నికలపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న కలెక్టర్ కార్తికేయ మిశ్రా

ఎన్నికల సిబ్బందికి 19,22 తేదీల్లో శిక్షణ...

ఎన్నికల సిబ్బందికి ఈ నెల 19,22 తేదీల్లో శిక్షణను రంగరాయ మెడికల్ కళాశాల ఆడిటోరియంలో నిర్వహిస్తున్నట్టు కలెక్టర్ తెలిపారు. పోలింగ్ నిర్వహణకు 400 ఈవీఎంలు సిద్ధంగా ఉన్నాయన్నారు. ఎన్నికల నిర్వహణకు సామగ్రి పంపిణీ, పోలింగ్ ముగిసిన తరువాత ఎన్నికల సామగ్రి తీసుకునే ప్రక్రియ అంతా రంగరాయ మెడికల్ కళాశాల ఆడిటోరియంలో జరుగుతుందన్నారు. ఓటర్ల లెక్కింపు సెప్టెంబర్ ఒకటిన ఉదయం 8 గంటలకు ప్రారంభమవుతుందన్నారు. జిల్లా ఎస్పీ విశాల్ గున్నీ మాట్లాడుతూ సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు గుర్తించామని, ఆ కేంద్రాల వద్ద ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, ఎన్నికల నిర్వహణకు చెక్‌పోస్టులు ఏర్పాటు చేశామన్నారు. జిల్లాకు చెందిన పోలీస్ సిబ్బందితోపాటు ఇతర ప్రాంతాల నుంచి సిబ్బంది రానున్నారని తెలిపారు. ఈ సమావేశంలో కార్పొరేషన్ కమిషనర్ ఆలీమ్ బాషా, అడిషనల్ కమిషనర్ శ్రీనివాసరావు, డీఆర్‌వో ఎం.జితేంద్ర పాల్గొన్నారు.

15న సీఎం పర్యటన ఖరారు

సీతానగరం (రాజానగరం): ఈ నెల 15న పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం ప్రారంభోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఖరారయింది. హెలికాప్టర్‌పై సీతానగరం డిగ్రీ కళాశాలకు మధ్యాహ్నం 1.30 గంటలకు చేరుకుంటారు. రోడ్డు మార్గం ద్వారా పురుషోత్తపట్నం చేరుకుని ఎత్తిపోతల పథకం ప్రారంభిస్తారు. నాగంపల్లి పంచాయతీ అచ్చ్యుయ్యపాలేనికి హెలికాప్టర్ ద్వారా చేరుకుని, ఎత్తిపోతల పథకం నుంచి వచ్చే నీరు పోలవరం ఎడమ కాలువకు చేరుకునే ప్రదేశంలో విలేకరుల సమావేశం నిర్వహిస్తారు. అనంతరం 2.45 గంటలకు జగ్గంపేట బహిరంగ సభకు తరలివెళతారని అధికారులు తెలిపారు.

స్వాతంత్ర్య స్ఫూర్తితోనే ఏఐటీయూసీ ఆవిర్భావం

పీసీసీ ప్రధాన కార్యదర్శి రుద్రరాజు

అమలాపురం రూరల్ :

స్వాతంత్ర్య స్ఫూర్తితోనే ఏఐటీయూసీ ఆవిర్భవించిందని, నాడు ట్రేడ్ యూనియన్‌లో దేశ తొలి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ పనిచేసిన దాఖలాలు ఉన్నాయని పీసీసీ ప్రధాన కార్యదర్శి గిడుగు రుద్రరాజు అన్నారు. అమలాపురంలోని విశ్వబ్రాహ్మణ కమ్యూనిటీ హాలులో జరుగుతున్న ఏఐటీయూసీ తూర్పు గోదావరి, ఉత్తర ఆంధ్ర జిల్లాల శిక్షణలో రుద్రరాజు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఏఐటీయూసీ కార్మిక హక్కుల కోసం పోరాటంలో ఎప్పుడూ ముందు ఉంటుందన్నారు.

ప్రస్తుత ఎన్‌డీఏ ప్రభుత్వంలో బీజేపీ అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక నిర్ణయాలు, కార్యక్రమాలను ఏఐటీయూసీ అడ్డుకుని పోరాటాలు చేయాలని ఆయన ఆకాంక్షించారు. ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓబులేసు, రాష్ట్ర కార్యదర్శి కిర్ల కృష్ణారావు ప్రసంగించి కార్మిక నాయకులకు హక్కుల కోసం పోరాడే విధానాలపై అవగాహన కల్పించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కె.సత్తిబాబు అధ్యక్షతన జరుగుతున్న ఈ శిక్షణలో జిల్లా అధ్యక్షుడు మీసాల సత్యనారాయణ, జిల్లా కార్యదర్శి పి.కృష్ణ, కార్మిక నాయకులు వాసంశెట్టి సత్తిరాజు, కొండా దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.



శిక్షణలో మాట్లాడుతున్న పీసీసీ ప్రధాన కార్యదర్శి గిడుగు రుద్రరాజు

అబ్బో... ఎంత ఓటు ప్రేమయో..!





▶ మొదటి పేజీ తరువాయి

మోసగించారని ప్రజలు తిరగబడుతున్న వేళ ఎన్నికల ప్రచారానికి వెళితే ఎక్కడ నిలదీస్తారేమోనన్న భయంతో దీర్ఘకాలంగా ఉన్న సమస్యల్ని చకా చకా పరిష్కారం చేయిస్తున్నారు...అధికారుల్ని పరుగులు పెట్టిస్తున్నారు.

ఎన్నికల కోసమే...

టీడీపీ నేతల్ని కార్పొరేషన్ ఎన్నికలు భయపెడుతున్నాయి. హామీలు అమలు చేయక పోగా ఎక్కడికక్కడ అవినీతికి పాల్పడ్డారు. అన్ని రకాలుగా దగా చేయడంతో ప్రజలు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారు. ఎక్కడికక్కడ సమస్యలు ఉన్నా వాటిని పరిష్కరించిన దాఖలాల్లేవు. దీంతో ఎన్నికలొస్తే తగిన బుద్ధి చెబుతామని ప్రజలు శపథం పూనుతున్నారు. దీంతో అధికార పార్టీ నేతలకు ఎన్నికల గుబులు పట్టుకుంది. ఈ సమయంలో ప్రచారానిరి వెళితే ఓటర్లు ఎక్కడ నిలదీస్తారోనని భయపడుతున్నారు. దీంతో డివిజన్ల వారీగా ఉన్న సమస్యలను గుర్తించి యుద్ధ ప్రాతిపదికన పనులు చేయిస్తున్నారు. ఎన్నాళ్లగానో పట్టించుకోని....పరిష్కరించని కార్యక్రమాలన్నీ అధికారుల చేత చేపడుతున్నారు. దీన్ని చూసి ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. ఎన్నికల వేళ తమ సమస్యలు పచ్చ నేతలకు గుర్తుకొచ్చాయని...కపట ప్రేమ చూపిస్తున్నారని...వీరి డ్రామాలన్నీ తెలుసునని వాపోతున్నారు.

ఇసుక అక్రమ రవాణాపై సరిహద్దుల వద్ద నిఘా

– అధికారులను ఆదేశించిన కలెక్టర్ కార్తికేయ మిశ్రా

కాకినాడ సిటీ: పొరుగు రాష్ట్రాలకు ఇసుక అక్రమ రవాణాపై సరిహద్దుల వద్ద నిఘా ఏర్పాటు చేయాలని కలెక్టర్ కార్తికేయ మిశ్రా అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. జిల్లాలో నిర్వహణలో ఉన్న రీచ్‌లలో ఉచితంగా సరఫరా చేసే యూనిట్ ఇసుకకు తవ్వకం, లోడింగ్, అన్‌లోడింగ్, రవాణా, ర్యాంపు నిర్వహణకు అయ్యే ఖర్చులకు చెల్లించాల్సిన ధర నిర్ణయానికి జిల్లా స్థాయి కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా ఎస్పీ, డీటీసీ, రివర్ కన్జర్వేటర్, జలవనరుల శాఖ ఈఈ సభ్యులుగానూ, గనులు భూగర్భ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ మెంబర్ కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. జిల్లా స్థాయి కమిటీ నిర్ణయాలు, నిర్దేశాలను క్షేత్ర స్థాయిలో అమలు చేసేందుకు రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్‌శాఖల అధికారులతో మండల స్థాయి టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేశారు. రీచ్‌ల వారీగా దూరాన్ని పరిగణనలోకి తీసుకుని ట్రాక్టర్, లారీ రవాణాకు ఛార్జీలు, లోడింగ్, ర్యాంపు నిర్వహణకు చెల్లించాల్సిన ఛార్జీలపై జిల్లా కమిటీ సమీక్షించి, సమగ్ర క్రోడీకరణ అనంతరం ప్రకటించాలని సమావేశంలో నిర్ణయించారు. సమావేశంలో జిల్లా ఎస్పీ విశాల్ గున్నీ, రాజమహేంద్రవరం కమిషనర్ విజయరామరాజు, ట్రెనీ కలెక్టర్ ఆనంద్, భూగర్భ గనులశాఖ ఏడీ కేఎల్‌వీ ప్రసాద్, డీటీసీ సిరి ఆనంద్, డీఆర్‌వో జితేంద్ర, ఆర్డీవోలు పాల్గొన్నారు.

సీఎం పర్యటన ఏర్పాట్లపై సమీక్ష...

ఈనెల 15న ముఖ్యమంత్రి చంద్రబాబు జిల్లా పర్యటన ఏర్పాట్లపై కలెక్టర్ కార్తికేయ మిశ్రా జిల్లా ఎస్పీ విశాల్ గున్ని, రాజమహేంద్రవరం అర్బన్ ఎస్పీ రాజకుమారిలతో కలిసి అధికారులతో శనివారం కలెక్టరేట్‌లో సమీక్షించారు. ఏపీఎస్పీ ఆవరణలో నిర్వహించనున్న స్వాతంత్ర్య దినోత్సవానికి ఏర్పాట్లపై కలెక్టర్ కార్తికేయ మిశ్రా అధికారులతో సమీక్షించి ఆదేశాలు ఇచ్చారు.

నేడు కిర్లంపూడి బంద్

కిర్లంపూడి (జగ్గంపేట) : కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం చేపట్టిన పాదయాత్రను అడ్డుకున్నందుకు నిరసనగా కిర్లంపూడి, జగపతినగరం, చిల్లంగి గ్రామాల్లో నాయకులు ఆదివారం బంద్‌కు పిలుపు ఇచ్చారు. ఆయా గ్రామాలకు చెందిన వ్యాపారులు, ఇతర సంస్థల ప్రతినిధులు ముద్రగడకు మద్దతుగా స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొంటున్నట్టు చెప్పారు. ప్రజలు, వినియోగదారులు సహకరించాలని వారు కోరారు.

16 న పుదుచ్చేరి నుంచి విమాన సర్వీసులు ప్రారంభం

సివిల్ ఏవియేషన్ మంత్రి మల్లాడి వెల్లడి

యానాం : పుదుచ్చేరి నుంచి విమాన సర్వీసులను ఈ నెల 16న ప్రారంభిస్తున్నట్టు పుదుచ్చేరి సివిల్ ఏవియేషన్ మంత్రి మల్లాడి కృష్ణారావు శనివారం విలేకరులకు తెలిపారు. పుదుచ్చేరి నుంచి హైదరాబాద్‌కు, అదే విధంగా హైదరాబాద్ నుంచి విజయవాడకు ఈ సర్వీసులు ప్రారంభమవుతాయని తెలిపారు. ఈ ప్రారంభ కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారాయణ సామితోపాటు మంత్రులందరూ హాజరు కానున్నారని తెలిపారు. విమాన సర్వీసులు ప్రారంభం కావడంతో పర్యాటకం మరింత వేగం పుంజుకోనుందని తెలిపారు.

కీచక గురువు

- విద్యార్థినులను లైంగిక వేధింపులకు గురిచేస్తున్న పీఈటీ జావీద్
- పంచాయతీలో బంధించి, పోలీసులకు అప్పగించిన గ్రామస్తులు
- వెలుగుచూసిన కీచక పర్వం



అరట్లకట్టలో గ్రామస్తులను వేడుకుంటున్న పీఈటీ

కరప (కాకినాడ రూల్) :



విద్యాబుద్ధులు నేర్పించాల్సిన గురువే విద్యార్థినుల పాలిట కీచకుడుగా మారాడు. పాఠశాల విద్యార్థినులను లైంగిక వేధింపులకు గురిచేస్తున్నట్టు తెలియడంతో గ్రామస్తులు పట్టుకుని, పంచాయతీ కార్యాలయంలో బంధించి, పోలీసులకు అప్పగించిన సంఘటన కరప మండలం అరట్లకట్టలో వెలుగుచూసింది. స్థానికులు, బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. అరట్లకట్ట ముత్యాల సుబ్బన్న మెమోరియల్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో జావీద్ కరీముద్దీన్ పీఈటీగా పనిచేస్తున్నాడు. వారం రోజులక్రితమే రాయవరం హైస్కూల్‌కు బదిలీపై వెళ్లాడు. రెండు రోజుల్లో ఇల్లు ఖాళీ చేసి వెళ్లిపోవడానికి అన్నీ సద్దుకుంటున్నాడు. పీఈటీ జావీద్ హాకీ, ఫ్లోర్ బాల్ ఇతర క్రీడల్లో విద్యార్థులకు తర్ఫీదు ఇచ్చి, జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయి పోటీలలో పాల్గొనేలా చేసి, అందరిలో గుర్తింపు పొందాడు. మరో కోణంలో



అరట్లకట్ట పంచాయతీ కార్యాలయంలో గ్రామస్తుల నుంచి వివరాలు సేకరిస్తున్న కరప ఎస్సై జానకిరాం

రాసలీలలు సాగించడం జరుగుతోందని గ్రామస్తులు పసిగట్టారు. నాలుగైదేళ్లుగా వేధింపులకు గురిచేస్తున్నట్టు పుకార్లు వచ్చినా ఎవరూ బయటకు చెప్పకపోవడంతో పీఈటీ నయవంచన బయట పడలేదు. గత ఏడాది నవంబర్‌లో నలుగురు విద్యార్థులు హాకీ పోటీలకు రాష్ట్ర జట్టుకు ఎంపిక కాగా ఉత్తరప్రదేశ్ తీసుకెళ్లారు. ఫోన్లలో అసభ్యకర మెసేజ్‌లు పంపడం, గతంలో అమ్మాయిలతో ముద్దుల పెట్టుకున్న ఫొటోలు చూపించి అలా ఫొటో తీయించుకోవచ్చని వేధింపులకు గురిచేసే వాడు. మార్చి నుంచి వేధింపులు ఎక్కువయ్యాయి. కాకినాడలోని ఒక ప్రైవేటు కళాశాలలో చదువుతున్న పాఠశాల విద్యార్థినిని వదలకుండా ఫోన్ మెసేజ్‌లు ఎక్కువయ్యాయి. వేధింపులు ఎక్కువ కావడంతో తల్లిదండ్రులకు చెప్పింది. రెండో శనివారం సెలవు కావడంతో ఇంటివద్ద ఉన్న పీఈటీ జావీద్‌ను గ్రామస్తులందరూ లాక్కొచ్చి, పంచాయతీ కార్యాలయంలో ఉంచారు. చితక్కొడుతుంటే సర్పంచ్ భర్త కంటే సత్తిబాబు వారించి, కరప పోలీసులకు సమాచారం అందించి, అప్పగించారు. పాఠాలు చెప్పాల్సిన ఉపాధ్యాయుడు వేధింపులకు గురి చేయడం ఏమిటని గ్రామస్తులు తిట్లపురాణం మొదలుపెట్టారు. ఈలోగా పీఈటీ భార్య వచ్చి గ్రామస్తులను బతిమాలడంతో కొట్టకుండా వదిలేశారు. పోలీసులు అదుపులోకి తీసుకోవడంతో గొడవ సద్దుమణిగింది. కరప ఎస్సై మెల్లం జానకిరాం పంచాయతీ కార్యాలయంలో జరిగిన సంఘటన విచారణ జరిపి, బాధిత కుటుంబ సభ్యుల నుంచి, గ్రామస్తుల నుంచి జరిగిన సంఘటనపై ఆరా తీసి, వివరాలు సేకరించి కేసు దర్యాప్తుచేస్తున్నారు.

పెళ్లి పనులకు వెళ్లి తిరిగిరాని లోకాలకు..

ట్రాక్టర్ బోల్తా పడి యువకుడి మృతి






రామచంద్రపురం వద్ద ఏటిగట్టుపై నుంచి బోల్తా కొట్టిన ట్రాక్టర్, సురేష్ మృతదేహం

సీతానగరం (రాజానగరం) : పెదనాన్న కొడుకు పెళ్లి పనులు చేయాలనే తపనతో ఎంతో హుషారుగా వెళ్లిన ఆ యువకుడు ప్రమాదవశాత్తూ తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయాడు. పురుషోత్తపట్నం పంచాయతీ రామచంద్రపురానికి చెందిన కొండిపాటి సురేష్ (27) ట్రాక్టర్ బోల్తా కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు సురేష్ పెదనాన్న కొడుకు పెళ్లి సందర్భంగా రఘుదేవపురం శ్రీషిర్డీ సాయిబాబా కల్యాణ మండపానికి రామచంద్రపురం టెంట్ హౌస్ నుంచి సప్లయ్ సామాన్లు ట్రాక్టర్‌పై తీసుకువెళ్లారు. అయితే తీసుకు వెళ్లిన సామగ్రి అవసరం లేకపోవడంతో రఘుదేవపురం నుంచి రామచంద్రపురం తిరిగి వెళుతుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ట్రాక్టర్ చక్రం మడ్ గార్డుపై సురేష్ కూర్చున్నాడు. అలాగే సహాయానికి వచ్చిన గద్దె జగదీష్ ట్రక్కులో ఉన్నాడు. రామచంద్రపురం దగ్గరకు వచ్చే సమయంలో ట్రాక్టర్ చక్రం నుంచి ఒక్కసారిగా వాలిపోవడంతో అదుపు తప్పి, ఏటిగట్టుపై నుండి కిందకు బోల్తా కొట్టింది. డ్రైవర్ అన్నాబత్తుల నాగు, జగదీష్ ట్రాక్టర్‌పై నుంచి కిందకు దూకేశారు. అయితే సురేష్ మాత్రం అలాగే ఉండటంతో ఏటిగట్టుపై నుంచి కిందకు బోల్తా కొడుతూ చెట్టును ఢీకొంది. సురేష్ ట్రాక్టర్ కింద ఉండిపోవడంతో స్థానికుల సహాయంతో ట్రాక్టర్‌ను పైకి లేపి సురేష్‌ను బయటకు తీశారు. ఆటోలో సీతానగరం బస్టాండ్ వద్ద గల ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు నిర్ధారించారు. మృతుడు సురేష్ తండ్రి సుబ్బారావు, తల్లి నాగమణి, అక్క శ్రీదేవిలు కన్నీటిపర్యంతమయ్యారు. హెడ్ కానిస్టేబుల్ మునికుమార్ కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం రాజమహేంద్రవరం ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి మృతి



ఉందుర్తి వెంకట్రావు(ఫైల్)

మధురపూడి (రాజానగరం): ఆర్టీసీ బస్సు ఢీకొని ఓ వ్యక్తి శనివారం అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. కోరుకొండ మండలం మధురపూడికి చెందిన ఉందుర్తి వెంకట్రావు (65) కొంతమూరు లోని ఓ కంపెనీలో పని చేస్తున్నాడు. ఉదయమే ఇంటి నుంచి సైకిల్‌పై బయలుదేరి, గాడాల సెంటర్‌లో టీ తాగిన అనంతరం రాజమహేంద్రవరం వైపు వెళుతుండగా, వెనుక నుంచి వచ్చిన ఆర్టీసీ బస్సు ఢీకుంది. దాంతో బస్సు ముందు చక్రం కింద పడి, తలకు బలమైన గాయమైంది. అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కోరుకొండ ఎస్సై మురళీమోహన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బాలికను వేధిస్తున్న కేసులో నిందితుడి అరెస్టు

ఆకతాయి రాజమహేంద్రవరం వాసి

టంగుటూరు : కొంతకాలంగా ఆన్‌లైన్‌లో బాలికను వేధిస్తున్న యువకుడిని పోలీసులు చాకచక్యంగా అరెస్టు చేశారు. శనివారం స్థానిక పోలీసుస్టేషన్‌లో ఎస్ఐ వెంకటేశ్వర్లుతో కలిసి సింగరాయకొండ సీఐ భీమానాయక్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి నిందితుడి వివరాలు వెల్లడించారు. సీఐ కథనం ప్రకారం.. టంగుటూరుకు చెందిన 17 ఏళ్ల బాలికను రాజమహేంద్రవరానికి చెందిన చింతపల్లి బాబు వరప్రసాద్ కొన్ని నెలలుగా వివిధ మార్గాల్లో వేధిస్తున్నాడు. బాలిక తన తల్లిదండ్రులతో తిరుపతి వెళ్లగా అక్కడ గోత్రనామాలతో అర్చనలు చేయించుకునే సమయంలో వివరాలు విన్న వరప్రసాద్.. ఫేస్‌బుక్ ద్వారా బాలికకు ఫ్రెండ్ రిక్వెస్ట్ పంపాడు. తాను కోటీశ్వరుడినని, తన తండ్రి ఎస్ఐగా పనిచేస్తున్నారని బాలికతో పరిచయం పెంచుకున్నాడు. ఫేస్‌బుక్ ద్వారా ఆన్‌లైన్‌లో మాటలు కలిపాడు. అనంతరం తనను ప్రేమించాలంటూ బాలికపై ఒత్తిడి చేశాడు. కళాశాలకు వచ్చి బలవంతంగా బాలిక ఫొటోలు తీసుకున్నాడు. తల్లిదండ్రులు ఇంట్లో లేని సమయంలో వచ్చి బాలికతో అసభ్యంగా ప్రవర్తించాడు. అనంతరం ఫొటోలు మార్ఫింగ్ చేసి అసభ్యంగా తయారు చేశాడు. ఆ ఫొటోలను తన స్నేహితులు, బాలిక తల్లిదండ్రులకు పంపాడు. ఏడాదిన్నరగా వరప్రసాద్ వేధింపులు తట్టుకోలేక బాధితురాలు తన తల్లిదండ్రుల వద్ద గోడు వెళ్లబోసుకుంది. తల్లిదండ్రులు గత నెల 16న స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు నిందితుడు వరప్రసాద్‌ను స్థానిక రైల్వేస్టేషన్ వద్ద అరెస్టు చేశామన్నారు.

ప్రియుడితో కలిసి భర్తను చంపిన భార్య

- కేసును ఛేదించిన పోలీసులు
- నిందితుల అరెస్టు



హత్యా విధానాన్ని వివరిస్తున్న డీఎస్పీ రమేష్‌బాబు. చిత్రంలో వెనుక వరుసలో ఇద్దరు నిందితులు

రాజానగరం : ప్రియుడిపై పెంచుకున్న మోజుతో తాళికట్టిన భర్తనే అంతమొందించింది ఓ భార్య. తన విలాసాలకు అడ్డురాకూడదనే ఉద్దేశంతో భర్తను పథకం ప్రకారం హత్యచేసిన సంఘటనలో మహిళతో పాటు అతడి ప్రియుడిని కూడా పోలీసులు అరెస్టు చేసి కోర్టుకు తరలించారు.

కేసుకు సంబంధించి రాజమహేంద్రవరం తూర్పు మండల డీఎస్పీ కె.రమేష్‌బాబు శనివారం విలేకర్లకు వివరాలు వెల్లడించారు. రాజానగరం మండలం తోకాడకు చెందిన అరుగుల వీరబాబుకు నరేంద్రపురానికి చెందిన వీరలక్ష్మితో 12 ఏళ్ల క్రితం వివాహమైంది. భార్యకు ఏ కష్టం కలగకుండా ఇంట్లో అన్ని వసతులు కల్పించి ఎంతో ప్రేమగా చూసుకునేవాడు వీరబాబు. వారికి పిల్లలు కలగలేదు. భర్త ఎంతో ప్రేమగా చూసుకుంటున్నా.. వీరలక్ష్మి మాత్రం మరో వ్యక్తితో వివాహేతర సంబంధం పెట్టుకుంది. ఇంటి నిర్మాణ పనులు చేసేందుకు వచ్చిన రంగంపేట మండలం ముకుందవరానికి చెందిన అవివాహితుడైన తాపీమేస్త్రి వాసంశెట్టి శ్రీనుతో వివాహేతర సంబంధం కొనసాగిస్తోంది. ఒకరోజు వారిద్దరినీ చూసిన వీరబాబు శ్రీనును కొట్టి, భార్యను మందలించాడు. అయినప్పటికీ వారిలో మార్పు రాలేదు. ఇది గ్రహించి ఒకసారి శ్రీనును పొలంలోకి తీసుకెళ్లి హతమార్చబోయాడు వీరబాబు. శ్రీను అక్కడి నుంచి తప్పించుకుని పారిపోయాడు. ఆ తర్వాత జూలైలో వీరలక్ష్మి నరేంద్రపురంలోని పుట్టింటికి వెళ్లిన సమయంలో ఆమెను కలుసుకుని జరిగిన విషయాన్ని శ్రీను తెలియజేశాడు. తనను కూడా ఇబ్బందులకు గురిచేస్తున్నాడని ఆమె వాపోయింది. ఈ తరుణంలో ఎలాగైనా వీరబాబును అడ్డు తొలగించాలనుకున్నారు. పథకం ప్రకారం తిరిగి అత్తింటికి వచ్చిన వీరలక్ష్మి ఈ నెల ఆరున భర్త ఉదయాన్నే తోకాడ నుంచి వీరంపాలెంలోని పొలానికి వెళుతున్నాడనే విషయాన్ని శ్రీనుకు సమాచారం ఇచ్చింది. అతడు దారికాచి మోటారు బైకుపై వస్తున్న వీరబాబును హతమార్చాడు. తన తండ్రి కల్లుగీత కత్తిని సాన పట్టేందుకు ఉపయోగించే కర్రతో తలపై విచక్షణారహితంగా బాధి హతమార్చాడు. చనిపోయాడని గ్రహించి, ప్రమాదం జరిగినట్టుగా భావించేట్టు రోడ్డు పక్కన మృతదేహాన్ని పడవేసి, కాళ్లపై బైకు పడినట్టుగా పెట్టి పారిపోయాడు.

రాజానగరం సీఐ ముక్తేశ్వరరావు పలు కోణాల్లో విచారణ చేపట్టగా వాస్తవాలు వెలుగుచూశాయి. పరారీలో ఉన్న నిందితుడు శ్రీనును, మృతుడి భార్య వీరలక్ష్మిని అరెస్టు చేయడంతో వారు జరిగిన విషయాన్ని అంగీకరించారు. వారిద్దరినీ కోర్టుకు హాజరుపర్చడంతో రిమాండ్ విధించారన్నారు. గత నెలలో ఇదే తరహాలో ముక్కినాడ వద్ద యువకుడి హత్య జరిగిందని డీఎస్పీ వివరించారు.


ఖైరతాబాద్‌కు పెయింటర్ల పయనం

కాజులూరు (రామచంద్రపురం) : ఖైరతాబాద్ వినాయకునికి రంగులు వేసేందుకు శనివారం గొల్లపాలెం నుంచి పెయింటర్లు పయనమయ్యారు. గొల్లపాలేనికి చెందిన 'సత్య ఆర్ట్స్' సభ్యులు 12 ఏళ్లుగా ఖైరతాబాద్ వినాయకుడికి రంగులు వేస్తున్నారు. గ్రామంలోని వినాయక ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం గురువు గీసాల వీరవెంకట సత్యనారాయణ (సత్య) చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా టీమ్ లీడర్ గీసాల భీమేశ్వరరావు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన అన్న సత్య కూడా ఏటా ఖైరతాబాద్ వినాయకుడికి రంగులు వేసేవారని తెలిపారు.

భవిష్యం

మేషం: కొత్త విషయాలు తెలుసుకుంటారు. ఆకస్మిక ధనలాభం. ప్రముఖులతో పరిచయాలు. సన్మానయోగం. వృత్తి, వ్యాపారాలు సాఫీగా సాగుతాయి.

వృషభం: పనుల్లో అవాంతరాలు. రుణాలు చేస్తారు. ఆలోచనలు నిలకడగా ఉండవు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు మందకొడిగా సాగుతాయి.



మిథునం: దూరపు బంధువుల కలయిక. వినోదవినోదాలు. కార్యజయం. ఇంటర్వ్యూలు అందుతాయి. వ్యాపార, ఉద్యోగాలలో నూతనోత్సాహం.

కర్కాటకం: ఉద్యోగయత్నాలు కలిసివస్తాయి. సభలు, సమావేశాలలో పాల్గొంటారు. వస్తు లాభాలు. పాతబాకీలు వసూలవుతాయి. వృత్తి, వ్యాపారాలు సజావుగా సాగుతాయి.

సింహం: ఆదాయానికి మించిన ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. కుటుంబసమస్యలు. అనారోగ్యం. దైవచింతన. వ్యాపార, ఉద్యోగాలలో ఒత్తిడులు.

కన్య: ఆకస్మిక ప్రయాణాలు. ఆరోగ్యభంగం. శ్రమాధిక్యం. పనుల్లో ఆటంకాలు. వ్యాపారాలలో ఒడిదుడుకులు. ఉద్యోగమార్పులు.

తుల: వ్యవహారాలలో విజయం. ఆప్తుల కలయిక. వినోదవినోదాలు. ఆర్థిక వ్యవహారాలలో పురోగతి. వృత్తి, వ్యాపారాలు నిరుత్సాహపరుస్తాయి.

వృశ్చికం: ఆకస్మిక ధనలాభం. యత్నకార్యసిద్ధి. విలువైన సమాచారం. శుభకార్యాలలో పాల్గొంటారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూలత.

ధనుస్సు: రుణాలు చేస్తారు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. బంధువులతో తగాదాలు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో గందరగోళం.

మకరం: ఆకస్మిక ప్రయాణాలు. ఇంటాబయటా చికాకులు. ఆరోగ్యభంగం. దైవదర్శనాలు. ఖర్చులు. వృత్తి, వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి.

కుంభం: కొత్త విషయాలు తెలుస్తాయి. సభలు, సమావేశాలలో పాల్గొంటారు. వినోదవినోదాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో నిరాశ.

మీనం: మిత్రులతో విభేదాలు. ఆర్థిక ఇబ్బందులు. ఆకస్మిక ప్రయాణాలు. మానసిక అశాంతి. వృత్తి, వ్యాపారాలలో చికాకులు.

– సింహంభట్ల సుబ్బారావు

జిమ్నాస్టిక్స్‌లో తూర్పు మెరుపులు

భానుగుడి(కాకినాడ) : ఏపీ ఇంటర్ డిస్ట్రిక్ట్ జిమ్నాస్టిక్స్ పోటీలలో తూర్పు గోదావరి జిల్లా పలు విభాగాల్లో విజయకేతనం ఎగురవేసింది. జిల్లా క్రీడాకారులు పతకాలు గెలుచుకుని సత్తాచాటారు. రెండో రోజు పోటీలను శాప్ ఎండీ బంగార్రాజు పర్యవేక్షించారు. ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీరామరాజు తదితరులు పాల్గొన్నారు.

రెండోరోజు విజేతలు వీరే..

అండర్–12 ఫ్లోర్ ఎక్సర్ సైజ్‌లో కె.సుస్మిత (వైఎస్సార్ కడప),పి.జ్ఞానేశ్వరి(వైఎస్సార్ కడప), మోహన్‌రావ్ (గుంటూరు),టేబుల్‌వాల్ట్‌లో పి.రుద్రవేణి(వైఎస్సార్ కడప), సి.సుధ(వైఎస్సార్ కడప), డి.మోహనరావు(గుంటూరు),బ్యాలెన్స్ భీమ్‌లో డి.మోహన రూప (గుంటూరు),పి.జ్ఞానేశ్వరి(వైఎస్సార్ కడప), పి.రుద్రవేణి(వైఎస్సార్‌కడప)లు తొలిమూడు స్థానాల్లో విజేతలుగా నిలిచారు. **ఆల్ రౌండ్ బాలుర విభాగంలో:** పి.చంద్ర స్వరూప్(తూర్పు గోదావరి), పి.అభినవ్ జశ్వంత్ (గుంటూరు), పి.పార్థివ్(తూర్పు) లు తొలి మూడుస్థానాల్లో విజేతలుగా నిలిచారు. **ఆల్‌రౌండ్ బాలికలు:** డి.మోహనరూప



జిమ్నాస్టిక్స్‌లో క్రీడాకారుల అద్భుత విన్యాసాలు

(గుంటూరు), పి.జ్ఞానేశ్వరి (వైఎస్సార్ కడప), పి.రుద్రవేణి (తూర్పు) తొలి మూడుస్థానాల్లో విజేతలుగా నిలిచారు.

అండర్–12 బాలుర విభాగంలో

పి.అభినవ్ జశ్వంత్ (గుంటూరు),పి.చంద్రస్వరూప్(తూర్పుగోదావరి), వి.చరణ్‌తేజ(గుంటూరు)లు తొలిమూడుస్థానాల్లో విజేతలుగా నిలిచారు. **పొమ్మెల్ హార్స్:** పి.చంద్ర స్వరూప్(తూర్పు), పి.పార్థివ్, పి.అభినవ్ జశ్వంత్(తూర్పు)లు విజేతలుగా నిలిచారు. **టేబుల్ వాల్ట్‌లో:** పి.అభినవ్ జశ్వంత్(గుంటూరు),జి.నిత్యసంతోష్(వైఎస్సార్ కడప), పి.పార్థివ్(తూర్పు)లు విజేతలుగా నిలిచారు. **పార్లల్ బార్:** చంద్రస్వరూప్ (తూర్పు),అభినవ జశ్వంత్(గుంటూరు),పి.పార్థివ్(ఈస్ట్ గోదావరి)లు విజేతలుగా నిలిచారు. **రింగ్:** ఎమ్.హర్షవర్ధన్ రెడ్డి(గుంటూరు), పి.చంద్రస్వరూప్(గుంటూరు)లు విజేతలు గా నిలిచారు. **హైబార్:** పి.చంద్రస్వరూప్ (తూర్పు గోదావరి),వి.తేజ(గుంటూరు),జి.నిత్యసంతోష్(వైఎస్సార్ కడప)లు విజేతలుగా నిలిచారు.

రిథమిక్ అండర్–10 బాలికలు

ఫ్రీహ్యాండ్ : పుష్యమి నాగసాయి(తూర్పు),పాలక్ రాయ్(తూర్పు)రాజ్యలక్ష్మి(వైఎస్సార్ కడప)లు విజేతలుగా నిలిచారు. **హూప్ విభాగంలో..** పుష్యమి నాగసాయి,(తూర్పు),రాజ్యలక్ష్మి (వైఎస్సార్ కడప), కె.సిరిలు, బాల్ విభాగంలో పుష్యమినాగసాయి (ఈస్ట్),పాలక్ రాయ్(ఈస్ట్),కీర్తి(గుంటూరు)లు విజేతలుగా నిలిచారు. అండర్ –8 రిథమిక్ ఫైనల్ రిజల్ట్‌లో.. **ఫ్రీ హ్యాండ్:** హరిప్రియ(తూర్పు),వైష్ణవి జాదవ్(తూర్పు), దీక్షిత(గుంటూరు). **హూప్ విభాగంలో..** ఎమ్.చరిష్మా,రంజిత(తూర్పు), కె.నాగనందన(వైజాగ్)లు విజేతలుగా నిలిచారు.

నేడు సోమసుందర్ విగ్రహావిష్కరణ

పిఠాపురం టౌన్ : ప్రముఖ అభ్యుదయ కవి, సాహితీవేత్త, విమర్శకుడు ఆవంత్స సోమసుందర్ ప్రథమ వర్ధంతిని పురస్కరించుకుని ఆదివారం సాయంత్రం ఆయన విగ్రహావిష్కరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు. పట్టణంలోని సూర్యరాయ గ్రంథాలయంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. డాక్టర్ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ చేతుల మీదుగా సోమసుందర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం జరుగుతుందన్నారు. తొలి పలుకులు డాక్టర్ కె.వెంకట్రావు అందిస్తారని ఆత్మీయ అతిథిగా డాక్టర్ చందు సుబ్బారావు పాల్గొంటారని తెలిపారు. సోమసుందర్ సాహితీ వ్యక్తిత్వం–సామాజిక స్ఫూర్తి అంశంపై సన్నిధానం నరసింహ శర్మ ప్రసంగిస్తారని, తెలుగు సాహిత్య వైతాళికులు – సోసు వివేచనలో సమగ్రత అంశంపై వాడ్రేవు వీరలక్ష్మీదేవి, సోసు దీర్ఘ కావ్యాలు–టీఎస్ ఇలియట్ ప్రభావం అంశంపై శశికాంత శాతకర్ణి, కలలు–కన్నీళ్లు సోసు ఆత్మకథ విశిష్టత అంశంపై గజారావు సీతారామస్వామి ప్రసంగిస్తారని తెలిపారు.

నేడు కందుకూరి వారి నారద విలాపం సమాలోచన ఆవిష్కరణ

మధురపూడి (రాజానగరం) : రాజమహేంద్రవరం విమానాశ్రయం సమీపంలోని కన్నా ఆశ్రయ ఫౌండేషన్‌లో ఆదివారం ప్రముఖ రచయిత ఎస్ఆర్ పృథ్వీ 24వ రచన కందుకూరి వారి నారద విలాపం సమాలోచన ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఫౌండేషన్ చైర్మన్ గండి శకుంతలాదేవి తెలిపారు. శనివారం ఆమె ఆవిష్కరణ కార్యక్రమంలో పద్మభూషన్ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, గుడా చైర్మన్ గన్ని కృష్ణ, సన్నిధానం నరసింహశర్మ పాల్గొంటారని తెలిపారు.

అంబాజీపేట కొబ్బరి మార్కెట్



కొబ్బరి రకం	ధర (రూ.లలో)
కొత్త కొబ్బరి (క్వింటాల్)	8,000 – 8,400
కొత్త కొబ్బరి (రెండో రకం)	6,500
కురిడీ కొబ్బరి (పాతవి)	
గండేరా (వెయ్యి)	10,000
గటగట (వెయ్యి)	6,500
కురిడీ కొబ్బరి (కొత్తవి)	
గండేరా (వెయ్యి)	9,000
గటగట (వెయ్యి)	6000
నీటికాయ	
పాత (ముక్కుడు) కాయ (వెయ్యి)	7,000 – 7,500
కొత్త (పచ్చి) కాయ (వెయ్యి)	8,000 – 8,300
కొబ్బరి నూనె (15 కిలోలు)	2,100
ఒక కిలో	170

తిరుమల సమాచారం

తిరుమలలో శనివారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండి క్యూ వెలుపలికి ఉంది.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు , రూ.50, రూ.100, రూ.500 గదులు – ఖాళీ లేవు


సేవలు ..

సహస్రదీపాలంకరణ సేవ, వసంతోత్సవం, ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు

ఓం నమో వేంకటేశాయ



అన్నవరం సమాచారం



అన్నవరం: సత్యదేవుని ఆలయానికి ఆదివారం వచ్చే భక్తులకు స్వామివారి దర్శనానికి గంట, ప్రత్యేక దర్శనానికి అరగంట సమయం పడుతుంది. ప్రకాష్‌సదన్ సత్రంలో 20, ఇతర సత్రాలలో 30 గదులు ఖాళీ ఉన్నాయి. స్వామివారిని శనివారం 40 వేల మంది భక్తులు దర్శించుకున్నారు. స్వామివారి వ్రతాలు 4,122 జరిగాయి. 28 మంది భక్తులు స్వామివారి కల్యాణంలో పాల్గొన్నారు. సత్యదేవుని నిత్యాన్నదాన పథకానికి రూ 1,20,000 విరాళాలు వచ్చాయి. అన్ని విభాగాల ద్వారా దేవస్థానానికి రూ.35 లక్షలు ఆదాయం సమకూరింది.

మే ఐ హెల్ప్‌యూ

ఫోన్ నెంబర్: 08868–239999

రిసెప్షన్ ఫోన్ నెంబర్: 08868–238163

ఆక్వా మార్కెట్

వెనామీ ప్రాన్ (కిలో ఒక్కింటికి రూ.ల్లో)

20	కౌంట్	570	43–47 ॥	280
25	॥	470	50 ॥	260
30	॥	380	51–60 ॥	240
32	॥	460	63–70 ॥	230
40	॥	320	73–80 ॥	220
42	॥	390	83–90 ॥	200

రావులపాలెం అరటి మార్కెట్

రకం (గెల రూ.ల్లో)	కనిష్ట	గరిష్ట
కర్పూర	150	450
చక్కెరకేళి (తెలుపు)	150	400
బుషావళి	100	300
బొంత (కూర అరటి)	200	300
అమృతపాణి	200	430
చక్కెరకేళి (ఎరుపు)	300	600

బుల్లితెర




ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 సత్యవాక్యం
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.09.00 సరదాగా కాసేపు
ఉ.09.30 జ్యూక్ బాక్స్
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 భవిత
ఉ.11.30 సదరన్ స్పైస్
మ.02.30 కెరీర్ ప్లస్
సా.04.30 కొత్త ప్రపంచం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 జనపథం
రా.07.30 స్టార్ స్టార్ సూపర్ స్టార్
రా.08.00 మనసులో మాట
రా.09.00 న్యూస్ 360
రా.10.30 సదరన్ స్పైస్

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 పాపే నా ప్రాణం
ఉ.09.30 ప్రియుడు
మ.12.00 ఏప్రిల్ 1 విడుదల
మ.03.00 పెళ్లికాని ప్రసాద్
సా.06.00 ఐపీఎస్ రాములమ్మ



మూవీస్ నౌ
ఉ.07.45 అండర్‌డాగ్
ఉ.09.25 అక్టోపస్సీ
సా.04.50 ద డార్క్ నైట్ రైజెస్ అవర్
సా.06.35 మాన్‌స్టర్ హంట్
రా.09.00 స్కైఫాల్




హెచ్‌బీవో
ఉ.07.44 స్పై కిడ్స్ 3డి
ఉ.10.51 బిగ్ మ్యాన్
మ.01.00 ద అకౌంటెంట్
సా.05.05 ద హ్యాంగోవర్–3
రా.11.22 ఆర్గో



స్టార్ మూవీస్
ఉ.08.36 ఫెంటాస్టిక్ ఫోర్
మ.12.37 అవతార్
మ.03.56 ఇండిపెండెన్స్ డే
రా.09.00 జురాసిక్ పార్క్
రా.11.11 ద హిల్స్ హ్యావ్ ఐస్ 2




మా మూవీస్
ఉ.07.00 విజయం
మ.12.00 రౌడీ అల్లుడు
మ.03.00 నువ్వా నేనా
సా.05.00 పెళ్లాం
రా.10.30 మిస్టర్ పెళ్లికొడుకు



జీ సినిమా
ఉ.04.45 షాదీ సే పెహ్లే
ఉ.08.35 బోల్ రాధా బోల్
ఉ.11.59 బాఘీ
సా.05.57 చెన్నై ఎక్స్‌ప్రెస్
రా.09.00 బెంగాల్ టైగర్


తూర్పుగోదావరి వాతావరణం

గరిష్టం : 30.0° / కనిష్టం : 27.6°



నేడు : ఆకాశం మేఘావృతమవుతుంది. చలిగాలులు వీస్తాయి. చిరుజల్లులు పడతాయి. ఉక్కగా ఉంటుంది.

గరిష్టం : 33 డి. కనిష్టం : 26 డి.



రేపు : ఉదయం చిరుజల్లులు పడతాయి. ఆకాశం మేఘావృతమై ఉంటుంది. ఉక్కగా ఉంటుంది.

గరిష్టం : 32 డి. కనిష్టం : 24 డి.



సోమవారం : ఆకాశం మేఘావృతమవుతుంది. రోజంతా వేడిగా, ఉక్కగా ఉంటుంది.

గరిష్టం : 31 డి. కనిష్టం : 24 డి.


మధురపూడి విమానాశ్రయ సమాచారం



జెట్ ఎయిర్‌వేస్ మొదటి సర్వీసు : హైదరాబాద్ నుంచి ఉదయం 9–20 గంటలకు బయలుదేరి, 10–55కు మధురపూడి వస్తుంది. తిరిగి 11–20 గంటలకు హైదరాబాద్‌కు బయలుదేరుతుంది. **2వ సర్వీసు :** హైదరాబాద్ నుంచి మధ్యాహ్నం 1–10 గంటలకు బయలు దేరి, 2–20 గంటలకు మధురపూడి చేరుతుంది. తిరిగి హైదరాబాద్‌కు 2–40గంటలకు బయలుదేరుతుంది. **విచారణ కౌంటర్ 0883, 2487009**

స్పైస్ జెట్ : మొదటిసర్వీసు హైదరాబాద్ నుంచి 10–10 గంటలకు బయలుదేరి, 11–05 గంటలకు మధురపూడి వస్తుంది. తిరిగి హైదరాబాద్‌కు 11–35 గంటలకు పయనమవుతోంది. **2వ సర్వీసు :** చెన్నై నుంచి మధ్యాహ్నం 1–10 గంటలకు బయలుదేరి, 2–30 గంటలకు మధురపూడి చేరుతుంది. ఇక్కడి నుంచి 3 గంటలకు బయలుదేరి, 4–15 గంటలకు చెన్నై చేరుతుంది.

విచారణ కౌంటర్ : 0883–2004002



రిపోర్టర్ల ఫోన్ నెంబర్లు : సాక్షి రాజమహేంద్రవరం - కోటి రెడ్డి : 9010840011, రాజమహేంద్రవరం సిటీ - శేఖర్ రెడ్డి : 94915 17813, కంబాలచెరువు - గంగాధర్ : 80999 95559, దేవీచౌక్/కల్చరల్ - సుబ్రహ్మణ్యం : 95055 04768, తాడితోట/క్రైం - సోమరాజు : 92908 70253, ఆల్కాట్‌తోట - విశ్వనాథం : 90107 46673, కోటగుమ్మం - వెంకటరావు : 99890 32426, దానవాయిపేట - దానవాయిబాబు : 93912 05745

- ప్రతినెలా సాహిత్య కార్యక్రమాలు
- శాశ్వత వేదిక లేనివైనం

సాహిత్యానికి చిరునామా.. నన్నయ వాఙ్మయం



'నన్నయ' ఆధ్వర్యంలో జరుగుతున్న సాహితీ ప్రసంగం (ఫైల్)

రాజమహేంద్రవరం కల్చరల్ : రాజమహేంద్రవరం పేరు చెబితే ముందుగా గుర్తుకు వచ్చేది గోదావరి, ఆదికవి నన్నయ, యుగపురుషుడు కందుకూరి వీరేశలింగం. నాటి కవిత్రయంలోని మిగతా ఇద్దరు తిక్కన, ఎర్రాప్రగడలు, సహజకవి పోతనామాత్యుడు మొదలు నిన్నటి విశ్వనాథ సత్యనారాయణ, మధునాపంతుల సత్యనారాయణశాస్త్రి వరకు నన్నయను ప్రస్తుతించని కవులు లేరు. నన్నయ నడయాడిన గడ్డపై ఆయనపేరిట ఒక సాహితీస్మారక సంస్థ లేకపోవడం సహజంగా నగర సాహితీవేత్తలను ఆవేదనకు గురి చేసింది. పద్యపక్షపాతి, రాష్ట్రపతి పురస్కారగ్రహీత, ప్రజ్ఞారాజహంస చింతలపాటి శర్మ ఆవేదనలోంచి నన్నయ సారస్వత పీఠం ఆవిర్భవించింది. పొరుగున ఉన్న పశ్చిమ గోదావరి జిల్లా తణుకులో నన్నయ భట్టారక పీఠం ఉండగా, నన్నయ నడయాడిన ఈ గడ్డపై స్మారక సాహితీ సంస్థ లేకపోవడం సిగ్గుచేటుగా ఆయన భావించారు. ఆలోచన ఆచరణగా రూపాంతరం చెందింది. 2012 నవంబర్ ఒకటో తేదీ మధ్యాహ్నం 11.40 గంటలకు , మహామహోపాధ్యాయ మధుర కృష్ణమూర్తి శాస్త్రి నిర్ణయించిన ముహూర్తాన నన్నయ సారస్వత పీఠం ఆవిర్భవించింది.

ఆశయాలు ఇవే..

నెలనెలా నన్నయ పేరిట లబ్ధప్రతిష్ఠులయిన కవులతో సాహితీ ప్రసంగాలు ఏర్పాటు చేయడం, వారిని శక్తి మేరకు సత్కరించడం, విద్యార్థులలో పద్యంపై ఆకర్షణ కలిగించడం సంస్థ లక్ష్యాలు. సంస్థ రిజిస్ట్రేషన్ సమయంలో ఎదురైన కొన్ని సాంకేతిక సమస్యలతో పేరు నన్నయ వాఙ్మయ వేదికగా మారి సాహిత్య సేవలను కొనసాగిస్తోంది.

ప్రముఖుల ప్రసంగాలు

భాగవత విరించి డాక్టర్ టీవీ నారాయణరావు, 'భారత భారతి' శలాక రఘునాథ శర్మ, దేవెళ్ల చిన్నికృష్ణయ్య (చెన్నై), మెట్టా వెంకటేశ్వరరావు (విజయవాడ), జటావల్లభుల జగన్నాథం (పశ్చిమ గోదావరి జిల్లా కై కరం) డాక్టర్ కేసాప్రగడ సత్యనారాయణ, డాక్టర్ చిర్రావూరి శ్రీరామశర్మ, డాక్టర్ పాలపర్తి శ్యామలానంద ప్రసాద్ (విజయవాడ). డాక్టర్ దోర్బల ప్రభాకర శర్మ.. ఇలా ఎందరో మహాకవుల వాగమృత ధారలకు సంస్థ వేదికైంది. విద్యార్థులకు కంఠస్థ పోటీలను నిర్వహిస్తోంది. సాహితీ కాళిదాసం పేరిట దశదిన ప్రసంగాలను శర్మ ఏర్పాటు చేశారు.

వేదిక కరువు



ప్రతినెలా నన్నయవాఙ్మయ వేదిక నిర్వహించే కార్యక్రమాలకు ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ ఎస్పీ గంగిరెడ్డి తమ కళాశాలలో వేదికను ఇస్తున్నారు. కానీ.. నన్నయ నడయాడిన గడ్డపై ఆయనకో చిరునామా శాశ్వత ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని అధికారులను అడుగుతూనే ఉన్నాం. వారు మా గోడు వింటూనే ఉన్నారు. నన్నయకు చిరునామా కల్పించే మంచిరోజు కోసం ఎదురుచూస్తున్నాం.

– చింతలపాటి శర్మ

ఘనంగా జాతీయ గ్రంథపాలకుల దినోత్సవం



గ్రంథాలయ దినోత్సవంలో మాట్లాడుతున్న అధ్యాపకులు

కంబాలచెరువు : జాతీయ గ్రంథ పాలకుల దినోత్సవం ఆదిత్య డిగ్రీ కళాశాలలో శనివారం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ ఎస్పీ గంగిరెడ్డి మాట్లాడుతూ జ్ఞాన సమపార్జనకు గ్రంథాలయాలు ఉత్తమ సాధనాలన్నారు. వీటికి రూపురేఖలు తీర్చిదిద్ది గ్రంథాలయ పితామహుడుగా పేరుగాంచిన ఎస్ఆర్ రంగనాథన్ జన్మదినాన్ని జాతీయగ్రంథ పాలకుల దినోత్సవంగా ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ఆయన మద్రాస్ యూనివర్సిటీలోని లైబ్రరీలో ఏ ఒక్క రోజు సెలవు తీసుకోకుండా వారానికి ఏడు రోజులు, 13 గంటల పాటు పనిచేసిన ఘనుడన్నారు. కార్యక్రమంలో సీతానగరం ప్రభుత్వ కళాశాల లైబ్రేరియన్ ఎ.విజయ్‌కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ కేసీ.సాగర్, ఎన్.ధనలక్ష్మి పాల్గొన్నారు.

నేడు ఉపాధ్యాయులకు సన్మానం

కంబాలచెరువు : స్థానిక ప్రభుత్వ ట్రైనింగ్ కళాశాలలో 1971–76 మధ్య చదువుకున్న పూర్వవిద్యార్థులు వారికి అప్పట్లో విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఆదివారం సన్మానించనున్నారు. ఈ విషయాన్ని ఆ కళాశాల పూర్వ విద్యార్థులు శనివారం తెలిపారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల సౌకర్యార్థం బెంచీలు అందించనున్నామని, దీనితో పాటు వాటర్ ప్యూరిఫై ప్లాంట్‌ను బహూకరిస్తామన్నారు. కార్యక్రమానికి దువ్వూరి సత్య, కాకి పి.రావు, పుల్లారావు, సుబ్బారావు, శోభనాద్రి హాజరవుతారన్నారు.

తాపీమేస్త్రులకు ఉచిత వైద్య శిబిరాలు



కార్యక్రమంలో మాట్లాడుతున్న అల్ట్రాటెక్ సిమెంట్ టెక్నికల్ మేనేజర్ బాబు మహేష్

కోటగుమ్మం : తాపీమేస్త్రుల కోసం ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తామని అల్ట్రాటెక్ సిమెంట్ టెక్నికల్ మేనేజర్ కె.బాబు మహేష్ వెల్లడించారు. నగరంలోని ఒక కల్యాణ మండపంలో శనివారం రాజమహేంద్రవరం నగరంలో మేస్త్రులు, కాంట్రాక్టర్లకు అల్ట్రాటెక్ సిమెంట్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బాబు మహేష్ మాట్లాడుతూ టెక్నికల్ సర్వీసు, మొబైల్ కాంక్రీటు ఎక్స్‌పర్ట్ ఉచిత సేవల గురించి వివరించారు. కాంక్రీటు తయారు చేసేందుకు కావాల్సిన ముడి పదార్థాలైన ఇసుక, కంకర, నీరు వంటి వాటిని మొబైల్ కాంక్రీటు ఎక్స్‌పర్ట్‌లో పరీక్షలు నిర్వహించి వాటి నాణ్యతను వివరించారు. నిర్మాణం సమయంలో అనుభవజ్ఞులైన సివిల్ ఇంజనీర్లతో సైట్ పర్యవేక్షణ ఉచితంగా అందిస్తామన్నారు. అల్ట్రాటెక్ సిమెంట్ రీజనల్ మేనేజర్ వెంకటరామన్, మార్కెటింగ్ మేనేజర్ ఎన్.మహేష్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ముస్తఫా పాల్గొన్నారు.

పేపర్‌మిల్లు కాలుష్యంపై గ్రీన్ ట్రిబ్యునల్‌కు ఫిర్యాదు



గ్రీన్ ట్రిబ్యునల్‌కు పంపించిన ఫిర్యాదు నకలును మీడియాకు చూపిస్తున్న దాస్యం ప్రసాద్

దానవాయిపేట : పేపర్ మిల్లు కాలుష్యంపై గ్రీన్ ట్రిబ్యునల్‌కు ఫిర్యాదు చేసినట్టు ఏపీ బీసీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు దాస్యం ప్రసాద్ తెలిపారు. శనివారం సీతంపేటలోని సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పేపర్ మిల్లు కాలుష్యాన్ని అరికట్టాలని కోరుతూ ఏపీ బీసీ యువజన విభాగం ఆధ్వర్యంలో ఇప్పటికే సెంట్రల్ పొల్యూషన్ బోర్డు, స్టేట్ పొల్యూషన్ బోర్డు, జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశామన్నారు. వెంకటనగరం వద్ద గోదావరి నదిలో కలుస్తున్న బ్లాక్ లీకర్ అనే విషపూరిత రసాయనాల వల్ల తాగునీరు కలుషితమవుతోందన్నారు. దీనిపై గ్రీన్ ట్రిబ్యునల్‌కు ఫిర్యాదు చేశామన్నారు. ఆ ఫిర్యాదు నకలును మీడియాకు చూపించారు. తక్షణమే పేపర్ మిల్లు యాజమాన్యం పైపులైన్‌ను తొలగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో నిరాహారదీక్షకు దిగుతామని హెచ్చరించారు. సమావేశంలో సంఘం సిటీ, రూరల్ అధ్యక్షులు గెడ్డం నాగరాజు, విత్తనాల శివ వెంకటేష్, వనచర్ల సతీష్, మైచర్ల సంతోష్ పాల్గొన్నారు.

ముస్లింల పాత్ర చిరస్మరణీయం

దానవాయిపేట : భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ముస్లింల పాత్ర చిరస్మరణీయమని జమాతే హింద్ రాష్ట్ర సలహా మండలి సభ్యుడు ఎంఏ సుభాన్ అన్నారు. 70వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం సాయంత్రం పుష్కర్ ఘాట్ వద్ద స్టూడెంట్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో బహిరంగ సభ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎంఏ సుభాన్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం అనంతరం ఒక పథకం ప్రకారం దళితులు, మైనార్టీలు, బలహీన వర్గాలు వివక్షకు గురవుతున్నాయన్నారు. ఇమ్రాన్, అమీర్, నగర అధ్యక్షుడు చాన్ బాషా తదితరులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరికీ హాస్యం, చమత్కారం తప్పనిసరి

మలికిపురం (రాజోలు) : ప్రతి ఒక్కరి జీవితంలో హాస్యం, చమత్కారం తప్పనిసరిగా ఉండాలని, అవి లేకపోతే మనిషి జీవిత మనుగడ అసాధ్యమని ఆదికవి నన్నయ్య యూనివర్సిటీ ప్రొఫెసర్ ఆచార్య కె.శ్రీరమేష్, కేరళ ఫాజిల్స్ డైరెక్టర్ ఆచార్య ఎన్.భక్త వత్సల రెడ్డి పేర్కొన్నారు. 'జానపద, భారతీయ ఆంగ్ల సాహిత్యంలో హాస్యం, చమత్కారం' అనే అంశంపై మలికిపురం ఎంవీఎన్ జేఎస్ అండ్ ఆర్వీఆర్ డిగ్రీ కళాశాలలో శనివారం సెమినార్ నిర్వహించారు. నన్నయ యూనివర్సిటీ దాక్షిణాత్య జానపద విజ్ఞాన సంస్థ ఆధ్వర్యంలో రెండు రోజులపాటు జరిగే సెమినార్‌ను ప్రముఖులు కేవీ రామకృష్ణంరాజు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించగా తొలి రోజు సెమినార్‌లో ఆచార్య కె.శ్రీ రమేష్, ఆచార్య ఎన్.భక్త వత్సల రెడ్డి ప్రధాన వక్తలుగా ప్రసంగించారు. ప్రిన్సిపాల్ కేవీ ఆనందం అధ్యక్షతన జరిగిన సదస్సులో ఆంగ్ల, తెలుగు విభాగాల్లో 60 మంది సభ్యులు పరిశోధనా పత్రాలను సమర్పించారు. కరస్పాండెంట్ ఎంవీ సత్యనారాయణమూర్తి, రొటేరియన్ కేవీ రామకృష్ణంరాజు, అధ్యాపకులు పాల్గొన్నారు.


సదస్సులో ప్రసంగిస్తున్న ప్రిన్సిపాల్ ఆనందం, పాల్గొన్న ప్రొఫెసర్లు

పదోన్నతులు దక్కేదెన్నడో?

- అయ్యవార్లకు దక్కని నెలవారీ ప్రమోషన్లు
- మూడేళ్లుగా ఎదురుచూపులు
- వివిధ కేటగిరీల్లో 398 వరకూ పదోన్నతులకు అవకాశం

రాయవరం(మండపేట):

జిల్లాలో ఉపాధ్యాయ బదిలీ ప్రక్రియ ముగిసింది. ఇప్పుడు అయ్యవార్ల చూపు పదోన్నతులపై పడింది. సమారుగా మూడేళ్లుగా పదోన్నతుల ప్రక్రియ నిలిచిపోయింది. పలు కారణాలతో ఏర్పడ్డ ఖాళీలకు పదోన్నతులు ఎప్పుడు నిర్వహిస్తారోనని ఉపాధ్యాయులు ఎదురుచూపులు చూస్తున్నారు.

మూడేళ్లుగా నిలిచిన పదోన్నతులు..

మూడేళ్ల క్రితం వరకు జిల్లాలో నెలవారీ పదోన్నతులు ఇచ్చారు. సీనియార్టీ ప్రాతిపదికన పదోన్నతులను ఇస్తుండగా, ప్రభుత్వం పదవీ విరమణ వయస్సును రెండేళ్లు పెంచడంతో నెలవారీ పదోన్నతులు మందగించాయి. 2013 డిసెంబర్‌లో గెజిటెడ్ హెచ్‌ఎం పదోన్నతులు ఇవ్వగా, 2014 ఆగస్టులో నాన్ లాంగ్వేజి స్కూల్ అసిస్టెంట్ పదోన్నతులు ఇచ్చారు. అప్పటి నుంచి జిల్లాలో నెలవారీ పదోన్నతులు నిలిచాయి. ఏజెన్సీ పరిధిలో ఉన్న ఉపాధ్యాయ ఖాళీల్లో పదోన్నతులకు గిరిజన ఉపాధ్యాయులతోనే భర్తీ చేపట్టాలని సంబంధిత ఉపాధ్యాయ సంఘం న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. దీంతో నెలవారీ పదోన్నతులు, పండిట్, పీఈటీల అప్‌గ్రేడేషన్‌కు బ్రేక్ పడింది. దీనిపై రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంలో వాదనలు చివరి దశకు చేరుకుని, ఈ నెల 21 తుది తీర్పు వచ్చే అవకాశం ఉన్నట్లు ఉపాధ్యాయ సంఘ నేతలు చెబుతున్నారు. ఏజెన్సీ పరిధిలో ఉన్న పదోన్నతులు ఏజెన్సీ వారితోనే భర్తీ చేసేందుకు ఉద్దేశించిన జీఓ 3ను అమలు చేసేందుకు ప్రభుత్వం తన సుముఖతను న్యాయస్థానానికి తెలియజేసినట్లు ఉపాధ్యాయ సంఘాలు చెబుతున్నాయి. జీవో 3ను ప్రభుత్వం అమలు చేస్తేనే పదోన్నతులకు లైన్ క్లియర్ అయ్యే అవకాశం ఉంది.


బోధన చేస్తున్న ఉపాధ్యాయుడు

జూన్ నాటికి ఖాళీగా ఉన్న పోస్టుల వివరాలు

గెజిటెడ్ హెచ్‌ఎం	80
బయలాజికల్ సైన్స్	35
ఇంగ్లీషు	19
హిందీ	11
గణితం	41
పీఎస్	37
సోషల్	66
పీఎస్ హెచ్‌ఎం	76
తెలుగు	29
ఫిజికల్ డైరెక్టర్(పీడీ)	04

జిల్లాలో 394 పదోన్నతులకు అవకాశం..

ప్రస్తుతం జిల్లాలో ఉన్న ఖాళీలకు పదోన్నతులు ఇవ్వాలని ఉపాధ్యాయులు డిమాండ్ చేస్తున్నారు. ఖాళీగా ఉన్న స్కూల్ అసిస్టెంట్, పీఎస్ హెచ్‌ఎం, గెజిటెడ్ హెచ్‌ఎం పోస్టుల్లో ఎస్‌జీటీలకు అవకాశం ఇవ్వాలని పలువురు కోరుతున్నారు. దీనిపై పలు ఉపాధ్యాయ సంఘాల నేతలు ఇప్పటికే పలుమార్లు జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారులతో ప్రాతినిధ్యం నెరిపారు. దీర్ఘకాలంగా పదోన్నతులకు నోచుకోనందువల్ల ప్రమోషన్స్‌కు అవకాశం ఉన్న ఉపాధ్యాయులకు మేలు కలుగుతుందని పేర్కొంటున్నారు.

పునరుద్ధరించాలి..



గతంలో మాదిరిగానే నెలావారీ పదోన్నతులను పునరుద్ధరించాలి. రెండున్నరేళ్లుగా పదోన్నతులు నిలిచి పోవడంతో పదోన్నతులు ఆశిస్తున్న వారిలో నిరాశా నిస్పృహలు ఏర్పడుతున్నాయి. కొందరు పదోన్నతులు దక్కకుండానే రిటైర్ అయ్యే పరిస్థితి నెలకొంది.

– చింతాడ ప్రదీప్‌కుమార్,
జిల్లా ప్రధాన కార్యదర్శి, పీఆర్‌టీయూ

వెంటనే నోటిఫికేషన్ ఇవ్వాలి..



జిల్లాలో ఖాళీగా ఉన్న పోస్టుల్లో పదోన్నతులకు జిల్లా విద్యాశాకాధికారి వెంటనే నోటిఫికేషన్ ఇవ్వాలి. పదోన్నతులు ఇవ్వడం వల్ల బదిలీ అయిన ఉపాధ్యాయులకు కూడా రిలీవయ్యే అవకాశం ఉంటుంది.

– పి.సుబ్బరాజు,
జిల్లా అధ్యక్షుడు, ఎస్‌టీయూ

స్తబ్దత నెలకొంది



గత మూడేళ్లుగా పదోన్నతులు ఇవ్వక పోవడం వలన ఉపాధ్యాయుల్లో స్తబ్దత నెలకొంది. పదోన్నతులు ఇవ్వడం వల్ల నిరుద్యోగులకు కూడా అవకాశం కలుగుతుంది. ప్రభుత్వం ఈ విషయంలో సీరియస్‌గా ఆలోచన చేయాలి.

– టి.కామేశ్వరరావు,
ప్రధాన కార్యదర్శి, యూటీఎఫ్

ఉపాసనతోనే కర్మ, జ్ఞానం

- మహామహోపాధ్యాయ చిర్రావూరి శ్రీరామశర్మ
- ముగిసిన కళాగౌతమి వేదాంత ఉపన్యాసాలు


మహామహోపాధ్యాయ డాక్టర్ చిర్రావూరి శ్రీరామశర్మను సత్కరిస్తున్న కళాగౌతమి సభ్యులు,ఇతర ప్రముఖులు

రాజమహేంద్రవరం కల్చరల్ : ఉపాసనతోనే కర్మ, జ్ఞానం సిద్ధిస్తాయని, కర్మ, జ్ఞాన కాండల్లో అంతర్లీనంగా, మాలలో దారంలా ఉపాసన ఉందని మహామహోపాధ్యాయ డాక్టర్ చిర్రావూరి శ్రీరామశర్మ తెలిపారు. కళాగౌతమి ఆధ్వర్యంలో ప్రకాశ్‌నగర్ ధర్మంచర కమ్యూనిటీ హాలులో జరిగిన వేదాంత ఉపన్యాస పరంపరల ముగింపు సభలో ఆయన శనివారం ఉపాసనాతత్త్వం అనే అంశంపై ప్రసంగించారు. 'ఉప' అంటే సమీపం, ఆసనమంటే ఉండుట, నివసించుట అని అర్థమని తెలిపారు. ఉపాసన అన్నది బాహ్యావ్యాపారం కాదు, అంతరంగికం, లలితా సహస్ర నామాల్లో అంతర్ముఖ సమారాధ్యా అన్న శ్లోకాన్ని మనం ఈ నేపథ్యంలో గుర్తుంచుకోవాలన్నారు. మానసిక ఏకాగ్రత ఉన్నప్పుడే, ధ్యానం కుదురుతుంది, భగవచ్చింతన సాధ్యమవుతుందన్నారు. ఏకాగ్రతతో ధ్యానం చేయాలని చిర్రావూరి పేర్కొన్నారు. ధ్యానం చేయడం సాధ్యపడనివారి కోసం భగవంతుని కథలను రామాయణ, భారత, భాగవతాదుల ద్వారా ఉపాసన చెప్పారని వివరించారు. కళాగౌతమి వ్యవస్థాపకుడు డాక్టర్ బీవీఎస్ మూర్తి మాట్లాడుతూ ఈనెల 14వ తేదీన విశ్వేశ్వరస్వామి ఆలయంలో జరుగనున్న వేదసభకు అనుబంధంగా నిర్వహించిన మూడు రోజుల వేదాంత ఉపన్యాస సభలను విజయవంతం చేసిన ఆస్తికులకు కృతజ్ఞతలు తెలిపారు. 14న జరుగనున్న వేద సభను జయప్రదం చేయాలని కోరారు. ప్రధాన వక్త చిర్రావూరిని కళాగౌతమి తరపున సత్కరించారు. విశ్రాంత బ్యాంకు మేనేజర్ గాంగేయశాస్త్రి, డాక్టర్ బీఎస్‌వీ సుబ్రహ్మణ్యం, విశ్రాతం ప్రిన్సిపాల్ డాక్టర్ అద్దేపల్లి సుగుణ, ప్రవచన రాజహంస డాక్టర్ ధూళిపాళ మహాదేవమణి తదితరులు హాజరయ్యారు.

భూబినాంచారికి అభినందనలు

ఇంటర్నెట్ శిక్షణలో రాష్ట్రస్థాయిలో ఎంపిక

కొత్తపల్లి : డిజిటల్ లిటసిటీలో భాగంగా టాటా ట్రస్టు సహకారంతో జిల్లాలో స్వయం సహకార సంఘాల్లోని సభ్యులను సాంకేతిక అక్షరాస్యులుగా తీర్చిదిద్దడంలో ఎక్కువ మందికి శిక్షణ అందించిన మడద భూబినాంచారి జిల్లా స్థాయిలోనే కాకుండా రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారని మత్స్యకార సమైక్య కోఆర్డినేటర్ బి.విష్ణుమూర్తి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా స్థానికంగా మత్స్యకార సమైక్య కార్యాలయంలో ఆమెను సంఘ సభ్యులు అభినందించారు. విష్ణుమూర్తి మట్లాడుతూ సాంకేతికంగా సంఘ సభ్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు 450 మందికి ఇంటర్నెట్‌పై వెలుగు, సీపీఎఫ్, టాటా ట్రస్టుతో ఇటీవల శిక్షణ ఇచ్చామన్నారు. వీరి గ్రామాల్లో ఉన్న 1200 మందికి పైగా డ్వాక్రా మహిళలకు ఇంటర్నెట్, మొబైల్ వాడకంపై శిక్షణఇచ్చారు. ఉప్పాడకు చెందిన మహిళా సమాఖ్య సభ్యురాలు భూబినాంచారి 2500 మందికి శిక్షణ ఇచ్చి రాష్ట్రస్థాయిలో ఎక్కువ మందికి శిక్షణ ఇచ్చిన సభ్యురాలిగా ఎంపికయ్యారన్నారు. ఈమెను ఇటీవల హైదరాబాద్‌లో రాష్ట్రస్థాయిలో సీపీఎఫ్ జాయింట్ డైరెక్టర్ సి.వాసు అవార్డును అందజేశారని, కాకినాడలో జరిగిన ఒక కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ మల్లిబాబు కూడా ఆమెకు ప్రశంసాపత్రం, అవార్డు కూడా అందజేశారని తెలిపారు.



హైదరాబాద్‌లో అవార్డు అందజేస్తున్న సీపీఎఫ్ జాయింట్ డైరెక్టర్ వాసు

హామీల విస్మరణ వంచనే

- బార్ కౌన్సిల్ సభ్యుడు ముప్పాళ్ల
- ఎన్నికల మానిఫెస్టోలపై 'లోక్‌సత్తా' సదస్సు

దేవీచౌక్ (రాజమహేంద్రవరం) : ఎన్నికలలో ఇచ్చిన హామీల విస్మరణను చీటింగ్‌గానే పరిగణించాలని ప్రముఖ న్యాయవాది, రాష్ట్రబార్ కౌన్సిల్ సభ్యుడు ముప్పాళ్ళ సుబ్బారావు అభిప్రాయపడ్డారు. అలవి గాని హామీలను ఇచ్చి, తరువాత గాలికొదిలేసే పార్టీనాయకులపై క్రిమినల్ చర్యలు తీసుకునేలా చట్టంలో మార్పులు తేవాలని, హామీలను అమలు చేయని రాజకీయపార్టీల గుర్తింపు రద్దు చేయాలని సూచించారు. ఎన్నికల మానిఫెస్టోలపై లోక్‌సత్తా ఉద్యమ సంస్థ ఆధ్వర్యంలో శనివారం ఎన్జీవో హోంలో జరిగిన సమాలోచన సదస్సులో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, మేధావులు, నగర ప్రముఖులు, న్యాయవాదులు తమ అభిప్రాయాలను తెలిపారు. విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ పసల భీమన్న అధ్యక్షతన జరిగిన సమాలోచనలో ముప్పాళ్ల మాట్లాడుతూ ఎన్నికల మ్యానిఫెస్టోను చట్టపరమైన డాక్యుమెంటుగా గుర్తించనంత కాలం ప్రజలు ఇలాగే మోసపోతుంటారన్నారు. అధికార పార్టీ ఎన్నికల మానిఫెస్టోలో తమకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ న్యాయవాదులే సమ్మె బాట పట్టారని గుర్తు చేశారు. ఎలక్షన్ కమిషన్ స్వతంత్రంగా వ్యవహరించాలని కోరారు. వైఎస్సార్ సీపీ ఫ్లోర్ లీడర్ మేడపాటి షర్మిలారెడ్డి మాట్లాడుతూ అలవికాని హామీలతో, అరచేతిలో స్వర్గాన్ని చూపించి అందలమెక్కిన వారికి ప్రజలే గుణపాఠం చెప్పాలన్నారు. సీపీఐ నగర కార్యదర్శి నల్లా రామారావు మాట్లాడుతూ తప్పుడు హామీలతో గద్దెనెక్కిన పెద్దలు హామీల అమలు గురించి అడిగిన ప్రజలను వేధింపులకు, తప్పుడు కేసులకు గురిచేస్తున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రీయ ప్రజాకాంగ్రెస్ వ్యవస్థాపకుడు మేడా శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకురాలు ఆకుల భాగ్యలక్ష్మి, విశ్రాంత మేజిస్ట్రేట్ వి.విశ్వనాథం, వల్లూరి సురేష్, బి.ఎన్.వర్మ, కాళేశ్వరరావు తదితరులు ప్రసంగించారు. రాజకీయ పార్టీలు ఎన్నికల హామీలు అమలు చేసేవిషయంలో జవాబదారీతనం కలిగి ఉండాలని ఇటీవల సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జె.ఎస్.ఖేహార్ చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో ఈ సమాలోచన సదస్సును ఏర్పాటు చేసినట్టు లోక్‌సత్తా కన్వీనర్ రాజగోపాల్ పేర్కొన్నారు.


సదస్సులో మాట్లాడుతున్న రాష్ట్రబార్ కౌన్సిల్ సభ్యుడు సుబ్బారావు. చిత్రంలో వైఎస్సార్ సీపీ ఫ్లోర్‌లీడర్ షర్మిలారెడ్డి తదితరులు

ఆమోదించిన తీర్మానాలు

ఎన్నికల కమిషన్ స్వతంత్ర సంస్థగా వ్యవహరించడానికి విస్తృతమైన అధికారాలు ఇవ్వాలని, స్వతంత్రంగా వ్యవహరించాలని రాజకీయ పార్టీలు, స్వచ్ఛంద సంస్థలు కమిషన్‌పై ఒత్తిడి తేవాలని, హామీలను గాలికొదిలేసిన రాజకీ యపార్టీల గుర్తింపు రద్దు చేయాలన్న తీర్మానాలను సదస్సు ఆమోదించింది.

చెస్‌లో స్టేట్ చాంపియన్‌గా చైతన్య

అమలాపురం : రాష్ట్ర చెస్ అసోసియేషన్ విశాఖపట్నంలో నిర్వహించిన అండర్–19 చెస్ పోటీల్లో అమలాపురం విక్టరీ అకాడమీ విద్యార్థులు ప్రతిభ చూపారు. అకాడమికి చెందిన మొగలి చైతన్య సాయిరామ్ ప్రథమ స్థానంలో సాధించి స్టేట్ చాంపియన్‌గా నిలిచాడని ఆ అకాడమీ ప్రిన్సిపాల్ టీవీ సురేష్‌కుమార్ తెలిపారు. చైతన్య సెప్టెంబర్ మూడో తేదీ నుంచి బీహార్ రాష్ట్రం పాట్నాలో జరిగే అండర్–19 నేషనల్స్‌లో మన రాష్ట్రం తరపున ప్రాతినిథ్యం వహిస్తాడని చెప్పారు. అలాగే అండర్–11 కేటగిరీలో డీఎస్ ఎస్‌యూ స్వాతిక్ ప్రథమ స్థానంలో సాధించగా,అండర్–13 కేటగిరిలో సింహాద్రి సాయి హృషికేష్ ద్వితీయ స్థానం సాధించాడని తెలిపారు.

నేషనల్–బి పోటీలకు చైతన్య : గతంలో ఏడు సార్లు జాతీయ పోటీలకు ఎంపికైన చైతన్యకు ఆదివారం నుంచి గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్‌లో జరిగే నేషనల్– బి పోటీల్లో పాల్గొనడానికి సీడెడ్ ఆటగాడిగా అవకాశం లభించిందని ప్రిన్స్‌పాల్ సురేష్‌కుమార్ చెప్పారు. ఈ మేరకు చైతన్య అహ్మదాబాద్‌కు పయనమై వెళ్లాడని ఆయన పేర్కొన్నారు.


చెస్ స్టేట్ చాంపియన్ చైతన్య, వివిధ కేటగిరీల్లో విజేతలైన సాత్విక్, హృషికేష్



కుడి ఎడమైతే..
భలే క్రేజోయ్

నేడు అంతర్జాతీయ లెఫ్ట్ హ్యాండర్స్ డే

రాయవరం (మండపేట) /కపిలేశ్వరపురం/ బిక్కవోలు :

సహజ పరిస్థితికి భిన్నంగా ఏది జరిగినా వింతగానే ఉంటుంది. అలవాట్లు, అభిరుచులూ అదే కోవలోకి వస్తాయి. అరుదైనవన్నీ వింతకాక పోవచ్చు. కానీ వాటి క్రేజ్‌కు కొదవలేదు.. అందుకే కుడి ఎడమైతే పొరపాటు లేదోయ్..'అన్నాడో సినీ కవి. ఎడమ చేతివాటం కలిగిన వ్యక్తులు కూడా సమాజంలో అరుదుగా కన్పిస్తారు. ఎవరైనా కుడిచేత్తో ఎంత సునాయాసంగా పనిచేస్తారో..ఎడమ చేతివాటం కలిగిన వారూ అంతే సునాయాసంగా పనులు చక్కబెట్టుకుంటారు.


ఎడమచేత్తో రాస్తున్న విద్యార్థులు

గ్రహపాటు కాదు..

కుడిఎడమైతే గ్రహపాటు కాదు. సాధారణంగా కుడి చేతివాటం కలిగిన వారికంటే ఎడమ చేతివాటం కలవారు తమ పనులు ఎంతో వేగంగా చేయగలుగుతారట. ఎడమ చేతివాటం అనేది చిన్నతనం నుంచి అలవాటవ్వాలి తప్ప మధ్యలో ఎంత ప్రయత్నించినా కుదరని పని. సాధన చేసి ఎడమ చేతితో రాయడం, బొమ్మలు వేయడం వంటి పనులు నేర్చుకోవచ్చనని పలువురు నిరూపించారు. దీనికి మహాత్మా గాంధీయే ఉదాహరణగా పలువురు చెబుతారు. ఆయన రెండు చేతులతోనూ రాయగలిగేవారని చెబుతారు. ఇక క్రీడాకారుల విషయానికి వస్తే ఎడమ చేతివాటం ఆటగాళ్లకు భలే క్రేజ్. ముఖ్యంగా క్రికెట్‌లో ఎడమ చేతివాటం ఆటగాళ్ల నైపుణ్యం చెప్పుకోదగ్గ గుర్తింపు పొందింది.

ఎడమ చేతివాటం వారి ప్రత్యేకతలు..

మానవ శరీరంలో గుండె ఎడమవైపు ఉంటుంది. ఎడమ చేతితో రాసే వారు తమ హృదయ స్పందనను కచ్చితంగా అక్షరబద్ధం చేయగలరని ప్రముఖ విద్యా మనోవైజ్ఞానిక శాస్త్రవేత్త సిగ్మండ్ ఫ్రాయిడ్ తెలిపాడు. ప్రపంచంలో ఉన్నత పదవులు అలంకరించిన వారిలో సగానికి పైగా ఎడమ చేతి వాటం వారే. ఎడమ చేతితో పనిచేసే వారిలో అమెరికా అధ్యక్షులుగా పనిచేసిన అబ్రహం లింకన్, బిల్‌క్లింటన్, ఒబామా, క్రికెట్‌లో ప్రపంచ రికార్డులు నెలకొల్పిన సచిన్ టెండూల్కర్, రవిశాస్త్రి, సౌరబ్ గంగూలీ, సినీ రంగంలో బిగ్‌బీ అమితాబ్ బచ్చన్, తెలుగు నటీమణులు సూర్యకాంతం, సావిత్రి వంటి వారు ఎడమచేతి వాటం వారే.

అంతర్జాతీయ లెఫ్ట్ హ్యాండర్స్‌డే ప్రాధాన్యం ఇదీ..

మానవ ప్రవర్తనపై లోతైన అధ్యయనం చేసిన మేధావి సిగ్మండ్ ఫ్రాయిడ్ చెప్పినదాని ప్రకారం ప్రపంచంలో అద్భుతాలు సృష్టించిన వారిలో ఎడమ చేతివాటం వారూ అధికంగానే ఉన్నారన్నది వాస్తవం. ప్రపంచ వ్యాప్తంగా 12 శాతం మంది ఎడమ చేతి వాటం కలిగిన వారు కాగా ఆంధ్రప్రదేశ్‌లో అది 15.43 శాతంగా ఉన్నారన్నది ఓ ప్రాథమిక అంచనా. 1976 ఆగస్టు 13న అంతర్జాతీయంగా ఉన్న ఎడమ చేతి వాటం గల వారు సమావేశమై అదే రోజు లెఫ్ట్ హాండర్స్ డేను జరుపుకోవాలని నిర్ణయించారు. కుడి చేతి వాటం గల వారి ఆధిపత్యంగల సమాజంలో ఎడమ చేతి వాటం గల వారు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రచారం చేయాలని ఆ రోజు నిర్ణయించారు. అప్పటి నుంచీ లెఫ్ట్ హ్యాండర్స్ డే ను ఏటా జరుపుకోవడం ఆనవాయితీగా కొనసాగుతుంది.

ఇబ్బందులూ ఉన్నాయి..

ఎడమచేతి వాడకంపై లాభనష్టాలు, ఇబ్బందుల గురించి భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఎడమచేతి వాటం ఉన్న వారు ఎంతో అదృష్టవంతులని కొందరు అంటారు. అయితే శుభకారార్యాల్లో ఎడమచేతి వినియోగాన్ని మన సంప్రదాయాలు అంగీకరించవు. ఇటువంటి సందర్భాల్లో ఆ అలవాటు ఉన్నవారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పూజలు, శుభకార్యాలు, డబ్బులు చేతులు మారేటప్పుడు కుడి చేతినే ఉపయోగిస్తారు. సాధారణంగా ఏ వస్తువైనా అందరికీ ఆమోదయోగ్యమైన రీతిలో తయారవుతుంటాయి. ఉదాహరణకు పాఠశాలల్లో విద్యార్థులు కూర్చునే కుర్చీలకు కుడిచేతివైపు రాయడానికి వీలుగా అట్ట అమరుస్తారు. అలాగే డ్రైవర్లకు కుడిచేతి వాటానికి అనుకూలంగా హారన్ మొదలైనవి ఉంటాయి.



అలవాటైపోయింది..

ఎడమచేత్తో పనులు చేయడం చిన్నప్పటి నుంచి అలవాటైంది. పాఠశాలకు వెళ్లాక చేతిరాత కూడా ఎడమచేత్తోనే అలవాటైంది. చాలా మంది కుడిచేత్తో రాయమని చెప్పినా అలవాటును మార్చుకోలేక పోయాను. – కొవ్వూరి నాగిరెడ్డి, టీచర్, ఎంపీయూపీ స్కూల్, లొల్ల, రాయవరం మండలం.



గుండె ఎడమ వైపునే ఉంటుంది

పాఠశాలలో బోర్డుపై డయాగ్రమ్‌లు వేయడం అనివార్యం. మిగిలిన మాష్టార్లు కుడిచేత్తో బోర్డుపై రాస్తుంటారు. దానికి అలవాటు పడిన పిల్లలు ఎడమ చేత్తో రాస్తున్న నన్ను చూసి ఆశక్తిగా చూస్తారు. ఎన్ఎస్ మాష్టారుగా బోర్డుపై శరీర భాగాలను విద్యార్థులకు వివరిస్తుంటారు. శరీరంలో అత్యంత కీలకమైన గుండె ఎడమ వైపునే ఉంటుందని గమనించాలి. – ఇల్లూరి వెంకట్రావు, ఎన్ఎస్ టీచర్, జెడ్పీహెచ్ స్కూల్, నల్లూరు.



అమ్మ అలవాటే వచ్చింది

అమ్మ ఆదిలక్ష్మి కూడా ఎడమ చేతితోనే రాస్తారు. పదో తరగతి వరకూ చదువుకున్న అమ్మ నాకు అక్షరాలు దిద్దించేటప్పుడు అలవాటుగా ఎడమ చేతితో దిద్దించేది. అదే నాకూ అలవాటైపోయింది. నాకేం పెద్దగా ఇబ్బందిగా అనిపించడం లేదు.

– పోలిశెట్టి సత్య జ్యోతి, సెకండ్ ఎంపీసీ, పెనికేరు



ఎడమ చేతితోనే ఈజీగా ఉంటుంది

మొదటి నుంచీ ఎడమచేతితో పనిచేయడమే అలవాటు. ఎడమ చేతితో బొమ్మ_గీయడం, పెయింటింగ్స్ వేస్తుంటాను. రాత కూడా ఎడమ చేతితోనే . చిన్నతనంలో తల్లిదండ్రులు తిట్టినా ఎడమ చేతి అలవాటు మాత్రం మారలేదు. ఎంతో ఈజీగా ఉంటుంది.

– కడియం దుర్గాప్రసాద్, 9వ తరగతి విద్యార్థి, కొంకుదురు



రైటింగ్ అందంగా ఉంటుంది

మా అమ్మకు ఉండే ఎడమ చేతి వాటం నాకు వచ్చింది. అయితే మా పిల్లలకు మాత్రం రాలేదు. ఎడమ చేతి వాటం ఉన్న వారికి రైటింగ్ చాలా అందంగా రాస్తుండడాన్ని నేను ఎక్కువగా చూశాను. ఎడమ చేతి వాటం ఎక్కవగా వంశపార పర్యంగా వస్తుంది అని నిపుణులు చెబుతుంటారు. ఎడమ చేతి రాత వల్ల ఎలాంటి ఇబ్బందులు లేవు.

– సత్తి వెంకటరెడ్డి, ఉపాధ్యాయులు, అనపర్తి



అక్షరాలు ముత్యాలు

చిన్నతనం నుంచి ఎడమచేత్తో రాయడం అలవాటుగా మారింది. అందరూ నేను రాసిన అక్షరాలు ముత్యాల్లాగా ఉంటాయని అంటుంటారు. ఆటల్లో సైతం ఎడమ చేయి వాటమే. ఎడమ చేత్తో రాస్తున్నా ఇంటిలో తల్లిదండ్రులు ఎప్పుడూ అభ్యంతరం చెప్పకపోవడంతో అదే అలవాటుగా మారింది.

– ప్రకృతి వెంకటలక్ష్మి, పదో తరగతి విద్యార్థి, కొంకుదురు





నాన్న పట్టించుకోవద్దన్నాడు

చిన్నప్పుడు ఎడమ చేత్తో రాస్తుంటే అందరూ ఎగతాళి చేసే వారు. మా నాన్న కమ్యూనిస్టు ఉద్యమంలో పనిచేసేవారు. ఆయనకు సెంటిమెంట్లు ఉండేవి కాదు. చదువుకే అధిక ప్రాధాన్యం ఇవ్వు, ఎవరేమనుకున్నా పట్టించుకోవద్దు అనే వారు. ఎడమ చేత్తో రాసే ప్రముఖుల గురించి వివరించే వారు. దాంతో నాకు పెద్దగా ఇబ్బంది అనిపించలేదు.

– జుత్తుక మల్లికార్జునుడు, ఎంపీహెచ్ఎస్, వాకతిప్ప



మా అమ్మ నుంచి నాకు వచ్చింది

మా అమ్మకి ఎడమ చేతిరాత ఉంది. మా అమ్మ నుంచి నాకు , నా నుంచి నా కూతురుకి ఎడమ చేతి అలవాటు వచ్చింది. సూల్క్‌లో నేను డ్రాయింగ్ వేసేవాడిని. అప్పుడు బహుమతులు వచ్చేవి. అది ఇప్పుడు నేను పెయింట్ వేయడానికి ఉపయోగపడుతుంది.

కుక్కల శివకృష్ణ, పెయింటర్, పందలపాక




లెఫ్ట్.. రైట్ అలవాటే..

ఆటలు ఆడేటప్పుడు ఎడమచేతితోనే ఆడడం అలవాటైంది. అందుకే లెఫ్ట్ హ్యాండ్ వెంకటరెడ్డి అని నిక్‌నేమ్ వచ్చింది. కుడి చేత్తో రాయడం, ఎడమ చేతితో క్రికెట్, షటిల్, వాలీబాల్ తదితర ఆటలు ఆడతాను. – మల్లిడి వెంకటరెడ్డి, వ్యాపారి, రాయవరం

వేగంగా.. అందంగా..

ఎడమ చేతితో వేగంగా చూడ ముచ్చటగా ఉండే అక్షరాలతో రాయడంలో చిన్నతనం నుంచి అలవాటు అయ్యింది. ప్రతీ పనికి ఎడమ చేతిని అలవాటు చేస్తున్నాడు. పాఠశాల స్థాయిలోనే అందంగా, వేగంగా రాస్తుండడంతో ఉపాధ్యాయులు కూడా ప్రోత్సహించారు. ఇప్పుడు నాతోటి ఉపాధ్యాయులు కూడా అభినందిస్తున్నారు. ఎడమ చేతి వాటంతోనే ప్రతిభ చూపే వారు ఉన్నారు. ఎడమ చేతి వాటం లోపం కాదని, ఈ అలవాటున్న వారిలో ఎక్కవ మంది వివిధ రంగాల్లో ప్రతిభ చూపుతున్నారు. – కేవీవీఎస్ భారతి, ఉపాధ్యాయురాలు, బలభద్రపురం



‘గొయ్యుందో.. గోవిందా!



వార్ఫ్ రోడ్డుకు మధ్యలో పెద్ద గొయ్యి పడడంతో అడ్డుగా ఉంచిన కర్ర



కాకినాడ నగరంలో పలు రోడ్లు ఇలా అధ్వానంగా దర్శనమిస్తున్నాయి. కాకినాడను స్మార్ట్ సిటీగా ప్రకటించినా.. ఇక్కడ రహదార్లు అధ్వానంగా ఉండడంతో ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు. వర్షా కాలం రోడ్లన్నీ నీటితో నిండిపోవడంతో ఎక్కడ గొయ్యి ఉందో తెలియక వాటిలో పడి ప్రమాదాలపాలవుతున్నారు.

– నడిపూడి కిషోర్, సాక్షి, కాకినాడ

సంజీవయ్యనగర్ రోడ్లో ఎక్కడ చూసినా ఇలాంటి గతుకులు, గోతులే







పోర్ట్‌రోడ్డు వైపు వెళ్లే రోడ్డులో అడుగడుగునా ఇలాంటి కందకాలే..

బకింగ్ హామ్ క

- కాకినాడ టు పాండిచ్చేరి.. అలనాటి మేటి నీటిబాట
- దక్షిణాదిలో అతిపెద్ద జలరవాణామార్గం
- బ్రిటిష్ కాలంలో స్వర్ణయుగం
- ఆధునికీకరిస్తే నేటికీ అద్భుతమే



బకింగ్‌హామ్ కాలువలో అలనాటి పడవల స

కాకినాడ :

బకింగ్‌హామ్ కెనాల్.. దక్షిణాదిలో అతిపెద్ద జలరవాణా వ్యవస్థ. బ్రిటిష్ కాలంలో రూపొందిన ఈ కాలువ మూడు రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థ పురోగతిలో కీలకభూమిక పోషించింది. ఈ కాలువ ఆరంభమైంది మన జిల్లా కేంద్రమైన కాకినాడలోనే. కాకినాడ నుంచి చెన్నై (మదరాసు) మీదుగా పాండిచ్చేరి వరకు జలరవాణా జరిగేది. ప్రయాణికులతో పాటు పలు ఉత్పత్తుల ఎగుమతి, దిగుమతులు పడవల ద్వారా సాగేవి. సుదీర్ఘమైన ఈ నీటిబాటకు 19, 20 శతాబ్దాల్లో స్వర్ణయుగమనే చెప్పాలి. గోదావరి జిల్లాల నుంచి వ్యవసాయ ఉత్పత్తులు ఎగుమతి కాగా, చెన్నై నుంచి సిమెంట్, ఐరన్ వంటివి దిగుమతయ్యేవి. కాకినాడ నుంచి ధవళేశ్వరం, అక్కడ నుంచి ఏలూరు గోదావరి, కృష్ణా కాలువల మీదుగా విజయవాడ, చినగంజాం, పులికాట్ మీదుగా చెన్నై, అక్కడ నుంచి పాండిచ్చేరి వరకు రాకపోకలు సాగేవి. రాజధాని మదరాసుకు కొందరు పడవల పైనే ప్రయాణించే వారు.

చరిత్ర కెరటాలు

ఇవీ ద్రవమార్గపు ఘనతలు..

- బకింగ్‌హామ్ కెనాల్ పొడవు 1095 కిలోమీటర్లు. వెడల్పు 32 మీటర్లు (ఆక్రమణలతో ఇప్పుడు 6 మీటర్లకు కుదించుకుపోయింది.) లోతు 2.5 మీటర్లు.
- 1806లో దీనిని కోచరన్ కెనాల్ అని, తరువాత లార్డ్ క్లెవ్స్ కెనాల్ అని పిలిచేవారు. మదరాసు గవర్నర్‌గా పనిచేసిన బకింగ్ హామ్ పేరు మీద 1878 నుంచి బకింగ్‌హామ్ కాలువ (మన గోదావరి జిల్లా వాసులు మదరాసు కాలువ అనే వారు)గా స్థిరపడింది.
- 1806లో మదరాసు ఉత్తర, దక్షిణ ప్రాంతాల్లో కయ్యల్లో జలరవాణా సాగేది. తరువాత మన నెల్లూరు జిల్లా పులికాట్ వరకు విస్తరించారు.
- 1837లో విజయవాడ వరకూ, తమిళనాడు వరకు విస్తరించారు. తరువాత ఉత్తరం వైపు ద్వారా కాకినాడకు, దక్షిణం చ్చేరి వరకు ఈ కాలువ వి
- కాకినాడ, మదరాసు పో జలరవాణా కాలువగా చింది. మదరా సులో సె స్టేషన్‌ను ఆనుకుని ఈ కాలువ ఉంది.

పలు చోట్ల కాలువ ఆనవాలే లేదు..

రోడ్డు రవాణా వ్యవస్థ విస్తృతం కావడంతో క్ర హామ్ కాలువ మూలనపడింది. జలరవాణా ని తోపాటు పలుచోట్ల ఆక్రమ

ఉల్లి రేటు..

- పదిరోజుల్లో రెండు రెట్ల వర



కాకినాడ రూరల్ / మండపేట :

సామాన్యుల నుంచి సంపన్నుల వరకూ నిత్యావసరమైన ఉల్లిధర ఎన్నికల వేళ పైపైకి ఎగబాకుతోంది. వినియోగదారులను కోయకుండానే కన్నీళ్లు పెట్టిస్తోంది. ఈ పెంపుదల అధికారపక్షాన్ని కలవరపరుస్తోంది. చాలాకాలం కిందట లోక్‌సభకు జరిగిన ఎన్నికలను ‘ఆనియన్ (ఉల్లి) ఎలక్షన్స్’గా పేర్కొన్నారు. కారణం.. ఆ సమయంలో ఉల్లిపాయను సామాన్యునికి విలాసవస్తువు అనిపించేలా..విపరీతంగా పెరిగిన రేటే. పది రోజుల కిందటి వరకు స్థిరంగా ఉన్న ఉల్లి ధరలు ఇప్పుడు అనూహ్యంగా పెరుగుతున్నాయి. రైతు బజారులో ఉల్లిపాయల ధర శనివారం కిలో రూ.30 కాగా, బహిరంగ మార్కెట్‌లో కిలో రూ.35 నుంచి రూ.40 దాటి విక్రయిస్తున్నారు. తోపుడుబండ్ల వారు డిమాండ్‌ను బట్టి అధిక ధరలకు అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. పది రోజుల కిందట వరకూ కిలో ఉల్లి రూ.14, రూ.15 ధర ఉండగా నేడు రెండు రెట్ల వరకూ పెరిగింది. టమాటా ధర తగ్గుతుందనుకుంటే ఇప్పుడు ఉల్లిధర కూడా పెరగడం ప్రజలను కలవరపెడుతోంది. ఉల్లిపాయలు మూడు గ్రేడ్‌లలో లభ్యమవుతుంగా గ్రేడ్–3 రకాన్ని తక్కువకు విక్రయించాల్సిన వ్యాపారులు దానిని కూడా గ్రేడ్–1 రకం ధరకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఉల్లిపాయలు ఎక్కువగా మహారాష్ట్ర నుంచి వస్తుంటాయి. అక్కడ ఉల్లిపాయలు పండే ప్రాంతాల్లో ఇటీవల వరదలు రావడంతోనే ఉల్లి ధరలు అమాంతంగా పెరిగాయని, ఇప్పట్లో తగ్గే అవకాశం లేదని అంటున్నారు. ఈ ధరలు ఇలానే కొనసాగితే కార్పొరేషన్ ఎన్నికల్లో టీడీపీకి గట్టి దెబ్బ తగులుతుందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. కాకినాడ సిటీ, రూరల్ నియోజకవర్గాలతో పాటు చుట్టుపక్కల నియోజకవర్గాల్లో రోజుకి



హలో.. అక్కా! అంతా కులాసాయేనా?

- ఎక్కడెక్కడో ఉన్న ఓటర్లపై అభ్యర్థుల అవ్యాజానురాగం
- పోలింగ్ నాటికి తప్పక వచ్చి ఓట్లెయ్యాలని ఫోన్లు



కాకినాడ : ‘అక్కా! అంతా బాగున్నారా? బావ ఉన్నారా? అందరూ కులాసాయేనా? నేను మీ చెల్లెలిని. నేను ఎన్నికలలో పోటీ చేస్తున్నాను. మీ ఓట్లు మా వార్డులో ఉన్నాయి. ఆ రోజు తప్పక బావతో, పిల్లలతో కలిసి మనూరు రండి. మీ ఓట్లు తప్పక నాకే వెయ్యాలన్నా!..’.. కాకినాడలో ఓట్లుండి, ఉద్యోగ, ఉపాధి రీత్యా ఇతర ప్రాంతాల్లో ఉంటున్న వారికి ఇప్పుడు ఇలాంటి ఫోన్లు వస్తున్నాయి. గెలుపోటములు కొన్ని సందర్భాల్లో ఒక్క ఓటుతోనే నిర్ణయమవుతాయి. అందుకనే కార్పొరేషన్ ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులు ప్రతి ఒక్క ఓటరునూ స్వయంగా పలకరించడానికి ప్రయత్నిస్తున్నారు. అన్ని వార్డుల పరిధిలో వ్యాపారాలు, ఉద్యోగాల వంటి వ్యాపకాలతో ఇతర ప్రాంతాల్లో ఉంటున్న వారి మొబైల్ నంబర్లను సేకరిస్తున్నారు. ఫోన్లు చేసి పలకరిస్తున్నారు. ఇప్పటి వరకూ వారెక్కడున్నారో, ఇక్కడున్న వారి బంధువులెవరో ఏ మాత్రం పట్టించుకోకపోయినా.. ఉన్నట్టుండి ‘మనమంతా ఓ కుటుంబం’ అన్నట్టు ‘బిల్డప్’ ఇస్తున్నారు. అవతలి వారిని ప్రసన్నం చేసుకోవడానికి బంధుత్వాలు కలిపి ఆప్యాయంగా మాట్లాడుతున్నారు. ఎంత దూరంలో ఉన్నా పోలింగ్ రోజుకు తప్పక రావాలని, అలా వచ్చినందుకు అయ్యే ఖర్చులు భరిస్తామని చెపుతున్నారు. కొందరు సెల్‌ఫోన్లు అందుబాటులో ఉండడంతో మెసేజ్‌ల ద్వారా ఓట్లు అభ్యర్థిస్తున్నారు. ముఖ్యంగా అభ్యర్థుల అనుచరులు ఇటువంటి ఓట్ల పైనే ప్రత్యేక శ్రద్ధ వహించి, వివరాలు సేకరిస్తున్నారు. అలాంటి ఓటర్లు ఎవరితో సిఫారసు చేయిస్తే తమవైపు మొగ్గుతారోనని ఆరా తీస్తున్నారు.

అక్కడా, ఇక్కడా వైఎస్సార్‌సీపీ గెలుపు తథ్యం

ఎమ్మెల్సీ బోస్




కాజులూరు (రామచంద్రపురం) :

నంద్యాల అసెంబ్లీ ఉప ఎన్నికలలోనూ, కాకినాడ మునిసిపల్‌కార్పొరేషన్ ఎన్నికలలోనూ వైఎస్సార్‌సీపీ కచ్చితంగా ఘన విజయం సాధిస్తుందని ఆ పార్టీ కేంద్రపాలక మండలి సభ్యుడు, ఎమ్మెల్సీ పిల్లి సుభాష్‌చంద్రబోస్ అన్నారు. శనివారం కుయ్యేరు శివారు రేడుబాడవలో జరిగిన వైఎస్సార్ సీపీ నాయకుడు, స్థానిక ఎంపీటీసీ సభ్యుడు పిల్లి కృష్ణమూర్తి గృహప్రవేశ కార్యక్రమంలో బోస్ పాల్గొన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించటంలో టీడీపీ నేతలు విఫలమయ్యారన్నారు. అభివృద్ధి పేరుతో అవినీతికి తెరతీసి అడ్డూఅదుపు లేకుండా దోచుకుంటున్నారని, రాజధాని నిర్మాణం పేరుతో సంపాదించిన అక్రమార్జనతో 21 మంది ఎమ్మెల్యేలను కొనుగోలుచేసి రాజ్యాంగాన్ని అపహాస్యం పాలు చేశారని ధ్వజమెత్తారు. జగన్‌మోహన్ రెడ్డి నంద్యాలలో ఎమ్మెల్సీ చక్రపాణిరెడ్డితో పదవికి రాజీనామా చేయించే ఆయనను వైఎస్సార్ సీపీలోకి తీసుకున్నారన్నారు. ఎన్నికలనాటి హామీలను తుంగలోకి తొక్కిన తెలుగుదేశం ప్రభుత్వం జిల్లా కేంద్రమైన కాకినాడను ఏ విధంగానూ అభివృద్ధి చెయ్యలేక పోయిందని విమర్శించారు.


ఎవరేమన్నారంటే...

...కెనాల్



...ందడి (ఫైల్)

...ని ఉప్పునీటి ... రాష్ట్రంలోని ...లోని మరక్క... గోదా వరి ... వైపు పాండి ...స్తరించింది. ...ర్టుల మధ్య ... సేవలందిం... ...ంట్రల్ రైల్వే ... ...మేపీ బకింగ్ ...లిచిపోవడం



బకింగ్‌హామ్ కాలువ పునరుద్ధరణకు సంబంధించిన మ్యాప్

ణలకు గురైంది. ప్రభుత్వాలే అడ్డగోలు నిర్మాణాలు చేయడం పలుచోట్ల ఈ కాలువ ఆనవాలే లేకుండా పోయింది. 2008లో బకింగ్‌హామ్ కాలువను కేంద్రం నేషనల్ వాటర్ వే నెం.4 (ఎన్‌డబ్ల్యూ–4)గా గుర్తించింది. ఇటీవల కేంద్రం జల రవాణాకు పెద్దపీట వేయాలని నిర్ణయించడంతో బకింగ్ హామ్ కెనాల్ మరోసారి తెరపైకి వచ్చింది. కాకినాడ నుంచే కాక పోలవరం పూర్తయితే భద్రాచలం, కృష్ణాలో వజీరాబాద్ నుంచి చెన్నై, అక్కడ నుంచి పాండిచ్చేరికి సరుకు రవాణాకు వినియోగించాలని భావిస్తోంది. ఇందుకు రూ.2 వేల కోట్లు ఇస్తామని ప్రకటించింది. ఈ కాలువకు పూర్వవైభవం వచ్చి, మళ్లీ జలరవాణా మొదలైతే ఇప్పటి తరంవారికి అది ఒక వింత అనుభూతే.



హలో..హలో.. మైక్ టెస్టింగ్..!

- లౌడు స్పీకర్లు, మైక్‌సెట్లను బుక్ చేసుకుంటున్న అభ్యర్థులు
- బిజీబిజీగా ప్రింటర్లు, ఫ్లెక్స్ మెషిన్లు
- మూలనపడ్డ రిక్షాలకూ పెరిగిన గిరాకీ
- పెయింటర్ల బ్రష్‌లకూ బోలెడు పని



కాకినాడ కరపత్రాల ముద్రణలో బిజీగా ఉన్న ప్రింటర్



ఇక ఇలాంటి ఫ్లెక్సీల తయారీ ముమ్మరం



ఇక రిక్షాలు ఇలా తిరగనున్నాయి

పిఠాపురం :

కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల వేడి ఊపందుకుంది. ఇప్పటికే నామినేషన్ల ప్రక్రియ పూర్తవగా పార్టీల అభ్యర్థులతో పాటు స్వతంత్రంగాబరిలోకి దిగిన వారూ ప్రచారాలకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. డివిజన్లలో ప్రచారానికి లౌడ్‌స్పీకర్లను ఉపయోగించనుండడంతో వాటికి గిరాకీ పెరిగింది. ఈ దఫా కార్పొరేషన్ ఎన్నికలలో అభ్యర్థులు ఎక్కువ మంది పోటీ పడే అవకాశం ఉండడంతో మైక్‌సెట్లకు పోటీ పెరిగింది దీనిని వినియోగించుకుని ఎక్కువ మొత్తం రాబట్టాలని మైక్‌సెట్ల నిర్వాహకులు ఆశిస్తున్నారు. ముందుగా అడ్వాన్సు ఇచ్చి రిజర్వ్ చేసుకుంటేనే ఉంటాయని చెబుతుండడంతో అభ్యర్థులు వాటిని రిజర్వ్ చేసుకుంటున్నారు. ఇప్పటి వరకూ మైకు ద్వారా ప్రచారం కోసం ఒకవ్యక్తి అవసరం కాగా ప్రస్తుతం రికార్డింగులను ఉపయోగిస్తున్నారు. వివిధ రకాల వాయిస్‌లతో ముందుగానే నిర్ణయించిన ప్రకారం అయా అభ్యర్థుల వాగ్దానాలతో కేసెట్లు సిద్ధం చేస్తున్నారు. వాటిని రిక్షాలు, ఆటోలకు లౌడ్ స్పీకర్లు ఏర్పాటు చేసి వాటి ద్వారా ప్రచారం చేయనున్నారు. ఇప్పటికే అనేక మంది అభ్యర్థులు మైక్ పర్మిషన్ కోసం అధికారులకు దరఖాస్తు చేసుకుంటున్నారు. అసలే పెళ్లిళ్ల సీజన్ కావడంతో బిజీగా ఉన్న మైక్ సప్లయర్స్‌కు ఈ ఎన్నికలు జాక్‌పాట్‌లా తగిలాయని చెప్పవచ్చు. అలాగే ఎక్కే నాథుడు లేక, పొట్ట గడవక ఇబ్బందులెదుర్కొంటున్న రిక్షావాలాలు తమ గాడీలకు గిరాకీ పెరగడంతో సంబరపడుతున్నారు. అన్ని ప్రాంతాల్లో ఉన్న రిక్షాలను ఇప్పటికే అభ్యర్థులు బుక్ చేసుకోవడంతో ఇక డివిజన్లలో రిక్షాలపై లౌడ్‌స్పీకర్లు హోరెత్తనున్నాయి. ప్రచారానికి రోజుకు మైకులకు, సౌండ్‌బాక్సులకు రూ.1000 నుంచి రూ.2500 వరకు డిమాండ్ చేస్తున్నప్పటికీ ఆర్డర్ల మీద ఆర్డర్లు రావడం విశేషం. వీటికి తోడు బేనర్లు ఫ్లెక్స్‌లు వాల్‌పోస్టర్లు, కరపత్రాల ముద్రణకు గిరాకీ పెరగడంతో ప్రింటింగ్ ప్రెస్‌లు కిటకిటలాడనున్నాయి. ఇక గుర్తులు ఖరారు చేసే నాటికి అన్ని రకాల ఏర్పాట్లు చేసి ఉంచి ఇలా గుర్తు కేటాయించగానే వెంటనే ఆ గుర్తుతో ఉన్న వాల్‌పోస్టర్లు ఇచ్చేలా ఇప్పటికే ప్రింటింగ్ ప్రెస్‌లకు ఆర్డర్లు కుప్పలుతెప్పలుగా వచ్చిపడ్డాయి. అయితే ఇదంతా ఎన్నికల ఖర్చులో పడకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అభ్యర్థుల పేరున కాకుండా అభిమానుల పేరున ఆర్డర్లు ఇస్తున్నారు. ముఖ్యంగా ఇప్పటి ప్రచారంలో ప్రథమ భూమిక పోషిస్తున్న ఫ్లెక్స్ బోర్డుల కోసం అందరు అభ్యర్థులూ తమ ఫొటోలను, వివరాలను సిద్ధం చేసి గుర్తులు తెలియగానే ప్రింట్ వేసి ఇచ్చేలా ఆర్డరు చేస్తున్నారు. ఇక కొందరు అభ్యర్థులు పెయింటర్ల సేవలను వాడుకుంటున్నారు. పెయింటర్లు ఎక్కడెక్కడున్నదీ వాకబు చేసి మరీ డివిజన్లలో గోడలపై ప్రచారం పని అప్పగిస్తున్నారు. ఎవరి ప్రచారం ఫలించి పదవి వరిస్తుందో, ఎవరి ప్రచారం వృథా ప్రయాసగా మిగులుతుందో గానీ..కొందరి ఉపాధికి మాత్రం కొత్త ఊపు వచ్చింది.



సుమారు 150 క్వింటాళ్ల ఉల్లిపాయలు విక్రయాలుంటాయని వ్యాపారులు చెబుతున్నారు. బహిరంగ మార్కెట్‌లో హోల్‌సేల్ వ్యాపారుల నుంచి మరో 50 క్వింటాళ్ల వరకు రిటైల్ వ్యాపారులు కొనుగోలు చేస్తారంటున్నారు. వ్యాపారులు కూడా ఉల్లికి కృత్రిమ కొరత సృష్టిస్తున్నట్లు తెలుస్తోంది.

అపశకునంగా పరిగణిస్తున్న అధికార పార్టీ ఎన్నికల సమయంలో ఉల్లి రేటు సామాన్యులకు అందనంత ఎత్తుకు వెళ్తుండడంతో అధికార పార్టీ అభ్యర్థులపై తీవ్ర ప్రభావం చూపుతుందంటూ ఆ పార్టీ నాయకులు మల్లగుల్లాలు పడుతున్నారు. 'ధర ఇప్పుడే పెరగాలా? ఇది మా విజయావకాశాలకు అపశకునమే!' అని వారు నిట్టూర్చుతున్నారు. డివిజన్లలోని నాయకులు మంత్రులు, ఎమ్మెల్యేలతో మాట్లాడుతున్న సమయంలో ఉల్లి రేట్లు తగ్గించే విధంగా చర్యలు చేపట్టకపోతే పార్టీ అభ్యర్థులపై ఉల్లి రేటు తీవ్ర ప్రభావం చూసే అవకాశం ఉంటుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోలింగ్ తేదీ వరకు ఉల్లిధరలు ఇలానే కొనసాగితే నష్టం తప్పదంటున్నారు. ఉల్లి రేట్లను ప్రజలకు అందుబాటులోకి తెచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

.. విజయానికి చేటు!

- ...కూ పెరిగిన ధర
- ఎన్నికల్ని ప్రభావితం చేస్తుందని 'టీడీపీ' దడ



తేలని సీట్ల పంచాయితీ

- టీడీపీ, బీజేపీల మధ్య కుదరని సయోధ్య
- 9, 40 డివిజన్‌లపై 'కమలం' పట్టు
- ఇవ్వలేమంటున్న 'దేశం'
- వదులుకోవాలంటే వాటా పెంచాలంటున్న కాషాయ నేతలు
- అధిష్టానాల దృష్టికి వ్యవహారం
- రేపు తేలనున్న సీట్ల పంపకం



సాక్షి ప్రతినిధి, కాకినాడ : టీడీపీ, బీజేపీల మధ్య కాకినాడ కార్పొరేషన్ ఎన్నికలకు సంబంధించిన సీట్ల పంపకం ప్రతిష్టంభన కొనసాగుతూనే ఉంది. ఇరుపార్టీలూ దేనికదే పట్టు విడవకపోవడంతో సయోధ్య కుదరలేదు. బలం లేని బీజేపీకి అడిగినన్నీ ఇచ్చేస్తే అసలుకే ఎసరొస్తుందని టీడీపీ నేతలు బెంబేలు పడుతున్నారు. పొత్తును కాదనలేక, కోరిన మేర ఇవ్వలేక పచ్చనేతలు సతమతమవుతున్నారు. గత మూడు రోజులుగా ఇరుపార్టీల నాయకులు పాల్గొన్న చర్చలు పూర్తిగా ఫలించకపోవడంతో సీట్ల కేటాయింపుపై స్పష్టత రాలేదు. ఈనెల 14న పొత్తు రగడకు ఫుల్‌స్టాప్ పెట్టాలన్న నిర్ణయానికి ఇరుపార్టీ నేతలు వచ్చారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కళా వెంకట్రావు, ఆర్థికమంత్రి యనమల రామకృష్ణుడు, హోం మంత్రి నిమ్మకాయల చినరాజప్ప, బీజేపీ తరపున దేవాదాయశాఖ మంత్రి పైడికొండల మాణిక్యాల రావు, ఎమ్మెల్యేలు ఆకుల సత్యనారాయణ, విష్ణుకుమార్‌రాజు మూడురోజులు చర్చించినా ఏకాభిప్రాయానికి రాలేకపోయారు. శనివారం తుది నిర్ణయం తీసుకోవాలని అనుకున్నప్పటికీ ఎవరిపనుల్లో వారి తీరిక లేకుండా ఉండడంతో 14కి వాయిదా వేశారు.

ఆరునూరైనా 40వ డివిజన్ ఇవ్వం..

రెండంకెల సంఖ్యలో సీట్లిస్తామన్న టీడీపీ నాయకులు ఆనక మాట మార్చి తొమ్మిదే కేటాయించినట్టు బీజేపీ నేతలకు తెలియకుండా పత్రికా ప్రకటన విడుదల చేయడం చిచ్చు రేపింది. ఒప్పందం అమలు చేయకపోగా తప్పుదారి పట్టించిందని కాషాయ నేతలు గుర్రుగా ఉన్నారు. తొలుత 23 డివిజన్‌లన్న బీజేపీ నేతలు తర్వాత 13 ఇవ్వాలని డిమాండ్ చేయగా రెండంకెల్లోనే సీట్లు ఇస్తామన్న టీడీపీ నాయకుల మాటకు సరే అన్నారు. కాకపోతే 9, 40 డివిజన్‌లు తమకివ్వాలని డిమాండ్ చేశారు. సుదీర్ఘ చర్చల తర్వాత 9వ డివిజన్ విషయంలో వెనక్కి తగ్గినా.. 40వ డివిజన్ విషయంలో తలొగ్గేదే లేదని టీడీపీ నేతలు మొండి పట్టు పడుతున్నారు. 40వ డివిజన్ ఇవ్వకపోతే మరిన్ని డివిజన్‌లు తమకివ్వాలని బీజేపీ నాయకులు పట్టుబడుతున్నారు. అలాగని, బలం లేని డివిజన్‌లిచ్చి చేతులు దులుపుకోవద్దని, తామడిగిన డివిజన్‌లే కేటాయించాలని డిమాండ్ చేస్తున్నారు. దీంతో ఈ వ్యవహారాన్ని ఇరుపార్టీలూ అధిష్టానాల ముందుంచాయి.

బలవంతంగా విత్‌డ్రాయల్ ఫారాల సేకరణ

కాగా సీట్ల కేటాయింపులకు ముందే తమకు ఇచ్చిన డివిజన్‌లలో నామినేషన్ వేసిన టీడీపీ నాయకులను విత్‌డ్రా చేయించాలని బీజేపీ నాయకులు షరతు పెట్టారు. ప్రతిగా తమకొచ్చే డివిజన్‌లలో నామినేషన్ వేసిన బీజేపీ అభ్యర్థులతో కూడా విత్‌డ్రా చేయించాలని టీడీపీ నేతలు కోరారు. ఈ విషయంలో ఇరువురి మధ్య సయోధ్య కుదరడంతో ప్రాథమికంగా కేటాయించిన డివిజన్లలో ఇరుపార్టీల తరపున నామినేషన్లు వేసిన వారి నుంచి బలవంతంగా సంతకాలు చేయించి విత్‌డ్రాయల్ ఫారాలు తీసుకుంటున్నారు.



PLOT FOR SALE

■ విజయవాడ బెంజి సర్కిల్‌కి కేవలం 6 కి.మీ. దూరంలో అవనిగడ్డ బైపాస్‌రోడ్, ఇన్నర్ రింగ్‌రోడ్ దగ్గర ప్లాట్లు. చ॥గ॥ రూ. 4900/-, 8200/- మీ సొంతం. ✆ 96031 45395 [B-377]

■ కాకినాడ రామేశ్వరం రోడ్డుకు దగ్గరలో వెస్ట్ ఫేసింగ్ 127 చ.గ. స్థలం అతి తక్కువ ధరకే అమ్మబడును. 7013927523. [ONLINE-2485]

■ APరాజధానిలో,SRM, VIT యూనివర్శిటీలకు చేరువలో CRDA అప్రూవల్ 114 ఎకరాల గేటెడ్ కమ్యూనిటి శ్రీ సిటి లే-అవుట్‌లో లోన్ సౌకర్యంతో విల్లాస్ & ఓపెన్ ప్లాట్స్‌పై 09490450177 [G-316]

FLAT FOR SALE

■ కాకినాడ వెంకట్‌నగర్ వెంకటేశ్వరస్వామి టెంపుల్ దగ్గర 3BHK ఫ్లాట్ సౌత్ ఫేసింగ్ అమ్మకంనకు కలదు. 1800 SFT గంగరూప్ టవర్స్ 7 years ఓల్డ్ బిల్డింగ్. 83417 68885. [R-840462]

■ రాజమండ్రి - A.V.A. రోడ్ హైవే దగ్గరలో 2BHK, 3BHK, E&W/F ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. సంప్ర॥ 81432 22277 & 92933 39999 [R-147]

■ 1700 Sft 3 BHK Flats for sale east/west facing sasikantnagar near RTO Office Kakinada.Con: 7702128666 [C-884993]

■ AP నూతన రాజధాని అమరావతిని ఆనుకొని అపార్ట్‌మెంట్ ఫ్లాట్లు అతి తక్కువ ధరకే కలవు. రూ.16,00,000/- మాత్రమే. ✆0863-2261313, 94904 51313 [G-46]

■ Gannavaram, Vijayawada, Sai Constructions, 2 BHK DLX Flats, Ready to Occupy, CRDA Approval 100% Vaastu, Gated Comm. Cly. Ph: 9866721519, 8341975487. [HA-9432]

■ రాజమండ్రి, వీరభద్రపురం, ఇన్‌కంటాక్స్ ఆఫీస్ వెనుక వీధిలో 'సత్యవాణి రెసిడెన్సీ' నందు రెడీ టు ఆక్యుపెన్సీగా గల E/W 1500 Sft. తో 3BHK ఫ్లాట్స్ అమ్మకానికి కలవు. బ్యాంక్ లోన్ ఫెసిలిటీ కలదు. (హిందువులకు మాత్రమే) సెల్: 99894 99028. [R-293]

■ EF 3 BR flats 1st n 4th floors great quality 1600 sft 58 sqyds in Credence Pinnacle, All Bank Colony, JK Gardens, Rjy. Cell: 91333 44570. [R-10391]

HOUSE FOR SALE

■ రాజమండ్రిలో మీ స్థలంలో / స్థలం చూపించి 100% వాస్తు, ఖచ్చితమైన నాణ్యతా ప్రమాణాలతో, అందంగా భవనం నిర్మించి ఇవ్వబడును. సంప్ర॥ 94920 01119. [R-38]

LAND FOR SALE

■ అమలాపురం ఎర్రవంతెన దగ్గర కరక్కయపేట నందు కొత్తగా వెలుతున్న బైపాస్ రోడ్ చేరువలో 42సెంట్ల పొలం అమ్మకము. Cell: 94405 22286. [R-860013]

FOR LEASE

■ గొర్రెల పెంపకం కొరకు 50 ఎకరముల ఎర్ర నేల బోర్లు వసతితో 10 సం॥ల లీజుకు కావలెను. ✆ 95055 05505, 99631 11119 [B-884118]



BUSINESS OFFER



■ అక్షయ్ అతి తక్కువ (6వేలు) పెట్టుబడితో ఎక్స్‌పోర్టు క్యాండిల్స్ తయారు చేసి ఎక్కువ ఆదాయం పొందవచ్చు. షెల్టన్ ఎదురుగా రాజమండ్రి. సెల్ : 8500111283. [R-840300]

■ విఘ్నేశ్వర పేపర్ ప్లేట్ మిషన్స్ తక్కువ రేటులో అమ్మకానికి కలవు. 5సం॥ల బైబ్యాక్ అగ్రిమెంట్ & మిషన్ వారంటి కలదు. రా మెటిరియల్ & ట్రాన్స్‌పోర్ట్ చార్జెస్ ఫ్రీ. Ph: 99858 52307 G-597366]

■ చాక్‌పీస్‌లు తయారుచేయు పరిశ్రమ నెలకొల్పడం ద్వారా నెలకు అధిక ఆదాయాన్ని సంపాదించుకోవచ్చు. అచ్చులు, ముడిసరుకులు మా వద్ద లభించును. ✆ 7799224518, 9071507522. [B-884224]

■ తక్కువ పెట్టుబడితో ట్యూబ్ లైట్ చౌక్ తయారు చేస్తూ అధిక ఆదాయం పొందండి. రా మెటీరియల్ మేమే ఇస్తాము. తయారీ సరుకు మేమే కొంటాము. 8978517836, 040-40021822. [H-618886]

కొవ్వొత్తుల తయారి

■ మైనపువత్తులు తయారుచేసి రోజుకు అధిక ఆదాయం సంపాదించండి. ముడిసరుకులు మేమే ఇస్తాం, కొంటాం. No Charges. సంప్ర॥ శాంతి క్యాండిల్స్. సెల్: 7550180671, 7550180681 [K-614437]

BEAUTY CARE



■ మహిమ బ్యూటీ క్లినిక్ & ట్రైనింగ్ సెంటర్. అన్ని రకముల ఫేషియల్స్, హెయిర్ కట్స్, బ్రైడల్ మేకప్ చేయబడును. గ్యారంటీ ఫెయిర్‌నెస్ క్రీమ్ లభించును. స్త్రీలకు మాత్రమే. J.P. రోడ్, రాజమండ్రి. 94408 54399, 94934 29088 [R-840312]

HEALTH CARE



■ H.I.V. వ్యాధిగ్రస్తులకు CD4 కౌంట్ పెరుగుదలకు, ఆయుర్వేద చికిత్స మరియు అన్ని రకాల దీర్ఘకాలిక వ్యాధులకు చూడబడును. అపాయింట్‌మెంట్ కొరకు రామకృష్ణ, రావులపాలెం. సెల్ :98662 54584 [R-840118]

MARRIAGE BUREAU



వధువు కావలెను

■ కాపు 40 సం॥ డైవర్స్-B.Sc.,Agri. తూ॥ గో॥ జిల్లా, వ్యవసాయశాఖలో ఉద్యోగం 30,000/- కలిగిన వరునికి చదువుకున్న సాంప్రదాయం కల్గిన వధువు కావలెను. ఫోన్ : 8985608552, 9515292569 [R-840469]

GROOM WANTED

■ డైరెక్ట్ కాపు - 39 సం॥ ల పిల్లలులేని డైవర్సీ వధువునకు 2వ పెళ్ళి/డైవర్సీ ఉద్యోగి వరుడు కావలెను కాపు మాత్రమే సంప్రదించగలరు 8106472108 [HA-48117]

TOURS & TRAVELS

■ దసరా సెలవులలో రైలు యాత్రలు 19-09-2017 - 8రోజులు, సంపూర్ణ కేరళ, కన్యాకుమారి - ₹ 8,800/-, 10-10-2017- 10 రో॥ ఢిల్లీ, ఆగ్రా, ఋషికేష్ - ₹ 8,500/- C. ట్రావెల్స్: 90323 93835, 94946 58479 [V- 596804]



SPOKEN ENGLISH

■ ఛాలెంజ్ ! ప్రజ్ఞలో చేరిన తర్వాత ఇంగ్లీష్ మాట్లాడలేకపోతే మనీవాపస్, ఆంధ్రాలోఎక్కడాలేని విధంగా English Fluency ఆడియో & వీడియో ల్యాబ్ గణేష్‌చౌక్, Rjy- 95500 66894. 14-08-2017న న్యూ బ్యాచ్ ప్రారంభం. [R-28]

COMPUTER EDUCATION

■ ఫొటోషాప్ నేర్పబడును:- 60రోజుల్లో b/w to కలర్ ఫ్లెక్స్ & ఆల్బమ్ డిజైనింగ్ వర్క్ మొత్తం మీ ఇంటి వద్ద గాని, మా వద్ద గాని నేర్పబడును. సెల్: 81253 36368 [R-860101]

SPOT ADMINISSION 2017

■ SPOT ADMINISSION 2017 B.Sc (Agricuture), B.A.M.S, M.B.B.S. Cont: 9177379123, 9492028760, www.stenora.in [K-863601]



■ శ్రీ సుగుణ పిల్లల హాస్పటల్ నందు పని చేయుటకు నర్సులు, కాంపౌండర్స్ కావలెను. Cont: దానవాయిపేట, బొమ్మనరాజ్‌కుమార్ అపార్ట్‌మెంట్ ఎదురుగా, రాజమండ్రి. 0883-2446957. [R-840337]

■ Deccan School required teachers for LKG, UKG, and Upper Primary Classes Opp. GPT Mehar Nagar, Kakinada. Ph : 93968 99497 [R-840464]

■ హెల్పర్స్ కావలెను. కాకినాడలోనివాసం ఉండే వారికి కాకినాడ రోమా ఫైనాన్స్ - జ్యూయలర్స్ నందు పనిచేయుటకు 10th చదివిన వారు కావలెను. పెద మార్కెట్ స్ట్రీట్ డో.నెం.37-2-27, ఫోన్ : 9948955555 [R-840467]

■ Wanted Teachers, to teach L.K.G-V(E.M) all Subjects contact S.K.V.S.M. Model School, Cheediga, K.K.D. Ph : 9573101861 [R-840458]

■ 1997లో స్థాపించిన ROCK & OLW తూ॥గో॥జిల్లాలో ప్రారంభమవుతున్న కంపెనీలో పర్మినెంట్‌గా జాబ్ చేయుటకు 7th, 10th, ఇంటర్ చదివిన స్త్రీ/పు కావలెను. నోఫీజు, రూంఫ్రీ. 91770 59739, 85550 05218. [R-48]

■ Wanted Accountants, Office Assistants, Supervisors & Helpers to work in Fabrications Idustry at Rajahmundry. Cont : 94411 45004. [R-840290]

■ విద్యా వాలంటరీస్ TM - EM కావలెను. Qly : డిగ్రీ పాస్, శాలరీ నెలకు 5,000/-లు Cont: మిషన్స్ టు ది నేషన్స్, డోర్.నెం. 3-19-6, కన్నయ్యకాపు నగర్, శాంతినగర్ రోడ్, కాకినాడ. సెల్: 99484 40448. [R-31]

■ హైద్రాబాద్, నెల్లూరు, వృద్దుల ఆశ్రమంలో పని చేయుటకు, ఆయాలు, నర్సులు, వంటవారు, భార్యాభర్తలు కావలెను. మంచి జీతం, భోజన వసతి సౌకర్యం. సెల్ : 92481 45666. [N-7013]

■ కాకినాడలోని ప్రఖ్యాత గోల్డ్ షోరూంకి 10th /ఇంటర్, 5'8", 75Kgs, 4 సం॥ అనుభవం గల సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. రూం + ఫ్రీ మీల్స్. ✆ 9441239336, 9490106223. [B-599162]

■ పనివారు కావలెను. హైదరాబాద్, బెంగళూరులో ఉండి ఇంటిపని,వంటపని, వృద్ధులసేవ, పిల్లల పోషణ చేయుటకు స్త్రీలు, హౌస్‌కీపింగ్, (M/F) కావలెను.సంప్ర.9032688849/040-66207272 [H-693227]

■ పెద్దవారికి సేవ చేయుటకు యువతి యువకులు వెంటనే కావలెను. జీతం: 9 వేలు, ఉచిత భోజనం+వసతి. సంప్ర: H.No: 30-642/4/1A, ECIL, HYD. 9502192727 / 9000165899 [HA-16005]

■ Wanted Dynamic sales men (Min 1 yrs,Exe in FMCG/OTC) For a Reputed Ayurdedic company to promote in FMCG/OTC Segment Salary 1 0,000+Experience+ incentives. Con: 9989182777 [C-617220]

■ విజయవాడలో ముగ్గురికి వంట చేయుటకు ఏ బాదర బందీ లేని ఆడమనిషి కావలెను. ఆకర్షణీయమైన జీతం. అందరూ సంప్రదించగలరు. బ్రాహ్మణులకు ప్రాధాన్యత. ✆ 81790 19731. [B-601297]

■ కాకినాడ గురూజి బార్ & రెస్టారెంట్‌లో పని చేయుటకు అనుభవం గల కెప్టెన్స్ వెయిటర్స్ కావలెను. ఫోన్ : 98482 18282 [R-840470]

■ 4th, 6th E.M. స్కూల్ పిల్లలు ఇద్దరికి (2) హోమ్ ట్యూషన్ 2 1/2 గం॥ ఇంగ్లీష్, మేథ్స్ బోధించుటకు టీచర్ (M/F) కావలెను. ఆకర్షణీయమైన జీతం. Cont: గోకవరం, 96764 87692. [R-840338]

■ ఉభయ గోదావరి జిల్లాలో SMC సంస్థ నందు స్కూల్స్/ కమర్షియల్ ఫీల్డ్ వర్క్ చేయుటకు ఉత్సాహవంతులైన యువతీ/యువకులు కావలెను. Qly: 10th to Degree. సంపాదన : 12 to 20,000/- రూమ్ ఫ్రీ. Cell : 8309990517. [R-860104]

■ Wated teachers to teach VIII to X Class Physical Science, Biology, Maths, Physical Education REGENCY Public School, Yanam. Ph: 98661 97903. [R-840471]

■ ఇంటర్ లేదా డిగ్రీతో ఇంగ్లీషు ప్రాథమిక పరిజ్ఞానం కల వారికి ముంబైలో ఉద్యోగ అవకాశాలు. అమలాపురం పరిసరాల వారికి ప్రాధాన్యం. Cell: 91779 66183. [R-860014]

■ కాకినాడ, సర్పవరం జంక్షన్ సూర్య హాస్పిటల్ ప్రక్కన ఆరోగ్య మెడికల్స్‌కు సీనియర్ సేల్స్‌మేన్స్, సేల్స్ ఉమెన్స్ కావలెను. సీనియారిటికి తగ్గ జీతం. డా॥ చిన్నిబిల్లి సత్యనారాయణ, ఫోన్ : 0884-2346677. [R-13461]

■ హెల్పర్లు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత. జీతం: రూ.9,000/-. Cont: ఉమామహేశ్వరరావు, శ్రీదేవి హోండా, ఆథరైజ్డ్ డీలర్ : హోండా టూ వీలర్స్, అపోలో హాస్పటల్ తరువాత, మెయిన్ రోడ్, కాకినాడ. [R-294]

■ 10th, పాసైన, BC, SC, ST విద్యార్థులకు 100% ఉద్యోగ అవకాశాలు గల ఇంటర్ ఒకేషనల్ కోర్సులైన కంప్యూటర్స్, నర్సింగ్, ల్యాబ్ టెక్నీషియన్ యందు 2 సం॥లు ఉచిత విద్య & ఉచిత హాస్టల్ సౌకర్యం, కాకినాడ. సెల్: 98488 51528. [R-02]

■ రామకృష్ణ ఓల్డేజ్ హోం హైదరాబాద్‌కు సూపర్‌వైజర్లు, అకౌంటెంట్లు, మేనేజర్లు OC/BCలు కావలెను. భోజనం+వసతి+మంచి జీతం కలదు. వయస్సు 30-50 సం॥ చదువు 10th- డిగ్రీ. నాగోల్. Ph: 9505124000, 9505125000 [H-693952]

■ హోమ్ ట్యూషన్ 9వ తరగతి CBSC Syllbas Future Kids విద్యార్థికి ఇంటికి వచ్చి లెక్కలు, సైన్స్ ట్యూషన్ చెప్పుటకు ట్యూషన్ మాస్టారు కావలెను. రాజా థియేటర్ ఎదుట, మున్సిపల్ కాలనీ, రాజమండ్రి. 95504 97737. [R-10394]

■ కాకినాడలో ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ నందు DTCP ఎప్రూవ్డ్ ప్లాట్లు (బ్యాంక్ లోన్ మరియు ఇన్‌స్టాల్‌మెంట్ సదుపాయంతో) మార్కెటింగ్ చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, మేనేజర్స్, మరియు టెలీకాలర్స్ కావలెను. విద్యార్హత ఇంటర్/డిగ్రీ ఉన్నవారు సంప్రదించగలరు. Contact: 99514 77666. [R-213]

■ జీతం : రూ.10,000/-+ రూ.6,000/- (ఇన్సెంటివ్) = రూ.16,000/-.2 వీలర్ సర్వీస్‌లో టెక్నికల్ నాలెడ్జ్ ఉన్న కస్టమర్ కేర్ అడ్వైజర్స్ (జెంట్స్) కావలెను. ఇంటర్వ్యూ: ఉ.10 నుండి 12 వరకు, Cont : ఉమామహేశ్వరరావు, శ్రీ దేవి హోండా, ఆథరైజ్డ్ డీలర్ : హోండా టూ వీలర్స్ అపోలో హాస్పిటల్ తరువాత, మెయిన్‌రోడ్, కాకినాడ. [R-72]



PACKERS & MOVERS

■ ANJALI PACKERS & MOVERS. Specialist : Household Packing & Shiftings. Kakinada. Cell: 98480 60888, 95533 60888. website : www.anjalipackersandmovers.com. [R-17]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన్యంలో ఢిల్లీ శాస్త్రజ్ఞుల బృందం

ఔషధ మొక్కల సంరక్షణపై సూచనలు



వనాలను పరిశీలిస్తున్న ఢిల్లీ బృందం

రాజవొమ్మంగి (రంపచోడవరం) : రాజవొమ్మంగి అటవీక్షేత్ర పరిధిలో అటవీశాఖ ఆధ్వర్యంలో పెరుగుతున్న ఔషధ మొక్కల వనాలను ఢిల్లీ నుంచి వచ్చిన నేషనల్ మెడిషినల్ ప్లాంట్స్ కౌన్సిల్‌కు చెందిన శాస్త్రజ్ఞుల బృందం శనివారం పరిశీలించింది. కిమ్మిలిగెడ్డ, వయ్యేడు, కొట్టంపాలెం, కొచ్చవారి వీధి ఫారెస్ట్ సెక్షన్లలో సుమారు 25 హెక్టార్లలో ఏపుగా పెరుగుతున్న మారేడు, నాగదుద్దిలం తదితర ఔషధ మొక్కలను పరిశీలించి వారు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ మొక్కల సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై స్థానిక అటవీ క్షేత్రాధికారి టీనాగేశ్వర్రావు తదితర అటవీఅధికారులకు సూచనలు ఇచ్చారు. ఢిల్లీ నుంచి వచ్చిన వారిలో సన్‌జల్ భండారీ, ఇంద్రజిత్ కౌర్, కిరణ్ తుమ్మా వున్నారు. వారికి ఏలేశ్వరం సబ్ డీఎఫ్‌ఓ శ్రీనివాస్ మార్గదర్శకత్వం వహించారు. రేంజ్ అధికారి టీ నాగేశ్వర్రావుతో పాటు సెక్షన్ ఆఫీసర్లు ఎర్రయ్యదొర, సత్యనారాయణ, కే రామకృష్ణ ఇతర అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు పురుషోత్తపట్నం ట్రయల్ రన్

- ప్రాజెక్టు వద్దకు చేరుకున్న రెండు మోటార్లు
- రామవరపు ఆవ వద్ద కిలోమీటరు మేర భూమిపై పైపులు
- ఉత్కంఠలో జలవనరులశాఖ అధికారులు
- 15న ప్రాజెక్టును ప్రారంభించనున్న సీఎం



పురుషోత్తపట్నం పంపు హౌస్ వద్ద శనివారం జరుగుతున్న మోటారు ఏర్పాటు పనులు

సాక్షి, రాజమహేంద్రవరం : పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం కీలక దశకు చేరుకుంది. 10 మోటార్లు, ఐదు వరుసల పైపుల ద్వారా 3500 క్యూసెక్కుల నీటిని తోడేందుకు రూ.1,638 కోట్లతో ఈ ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం జనవరి మొదటి వారంలో ప్రారంభించింది. గోదావరి నుంచి పురుషోత్తపట్నం వద్ద పంప్‌హౌస్ ద్వారా నీటిని తోడి 10.10కిలో మీటర్ల దూరంలోని పోలవరం కాల్వలోకి పంపించి అక్కడ నుంచి ఏలేరు ప్రాజెక్టు ఆయకట్టుకు 67,614 ఎకరాలకు నీరు అందించనున్నారు. ఏలేరు జలాశయం నుంచి విశాఖకు గోదావరి నీటిని తరలించనున్నారు. ఇందుకు గాను పురుషోత్తపట్నం స్టేజ్ 1, స్టేజ్ 2గా పనులు విభజించి చేపడుతున్నారు. స్టేజ్ 1లో పంప్‌హౌస్ వద్ద పది పంపులను ఏర్పాటు చేసి ఒకో పంప్ ద్వారా 350 క్యూసెక్కుల నీటిని తోడాలని ప్రతిపాదించారు. ఆ లెక్కన మొత్తం 3,500క్యూసెక్కుల నీటిని తోడవచ్చు. ఇందుకోసం ఐదు వరుసల మేర పైపులు ఏర్పాటు చేయాల్సి ఉండగా, ప్రస్తుతం రెండు వరుసల మేర మాత్రమే పూర్తి చేశారు. రెండు మోటార్ల ద్వారా 700 క్యూసెక్కుల నీటిని ఒక పైపు లైను ద్వారా తరలించనున్నారు. ఈ నెల 15వ తేదీన ఎట్టి పరిస్థితుల్లో ప్రాజెక్టును ప్రారంభిస్తామని సీఎం చంద్రబాబు ఈ నెల 7వ తేదీన ప్రాజెక్టు పనులు పరిశీలించిన అనంతరం స్పష్టం చేశారు. ఈ మేరకు ఆదివారం ప్రాజెక్టు వద్ద ఒక మోటారును ఏర్పాటు చేసి ట్రయల్ రన్ నిర్వహించేందుకు అధికారులు ముమ్మురంగా ఏర్పాట్లు చేస్తున్నారు. శనివారం ఒక మోటారును అధికారులు పురుషోత్తపట్నంకు తరలించారు. రెండు మోటార్ల ద్వారా ప్రాజెక్టును ప్రారంభిస్తామని సీఎం చెప్పగా ప్రస్తుతం ఒక మోటారు మాత్రమే వచ్చింది. మంగళవారం ప్రాజెక్టును ప్రారంభించేందుకు సీఎం చంద్రబాబు రానున్నారు. ఇక రెండు రోజులే సమయం మిగిలి ఉన్న నేపథ్యంలో రెండో మోటారు ఏర్పాటుపై ఆసక్తి నెలకొంది. మరో వైపు ప్రాజెక్టుకు సమీపంలో రామవరపు ఆవ వద్ద పైపులైను గోతుల కింద నీరు ఊరి కిలో మీటరు మేర పైపులు భూమిపైకి లేచాయి. వాటిని అలాగే ఉంచి ట్రయల్ రన్ నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆవ వద్ద భూమిపైనే పైపులు ఉండగా నీటిని పంపింగ్ చేస్తే ఎలాంటి పరిస్థితి ఉత్పన్నమవుతుందోనన్న ఉత్కంఠలో అధికారులున్నారు. ఇప్పటికే ఒక మోటారు బిగించామని, రెండో మోటారు బిగించి ఆదివారం ట్రయల్ రన్ నిర్వహిస్తామని జలవనరులశాఖ డీఈ వెంకటరావు తెలిపారు.

కాంట్రాక్టు కార్మికుల ఆందోళన

పెండింగ్ జీతాల చెల్లింపునకు హామీ కావాలని డిమాండ్



ఆందోళన నిర్వహిస్తున్న పారిశుద్ధ్య సిబ్బంది

కాకినాడ వైద్యం : మూడు నెలల పెండింగ్ జీతాల చెల్లింపునకు జీజీహెచ్ అధికారుల నుంచి హామీ కావాలని, నూతన కాంట్రాక్టులో కనీస వేతనాలు అమలు చేయాలని కోరుతూ శనివారం సీఐటీయూ, శానిటేషన్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ గౌరవాధ్యక్షుడు, సీపీఎం నగర కార్యదర్శి పలివెల వీరబాబు మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులకు పాత కాంట్రాక్ట్ జూలై నెలాఖరుతో పూర్తయిందని, నిర్వాహకులు కార్మికులకు మూడు నెలల జీతాల బకాయి చెల్లించాల్సి ఉందన్నారు. ఆగస్టు 1 నుంచి కొత్త కాంట్రాక్టర్‌కు ప్రభుత్వం అనుమతి ఇవ్వాల్సి ఉండగా, నేటికీ ఉత్తర్వులు విడుదల చేయకపోవడంతో పారిశుద్ధ్య సిబ్బంది జీతాల చెల్లింపుపై అయోమయం నెలకొందన్నారు. ఆగస్టు నుంచి జీజీహెచ్‌లో శానిటేషన్ పనులు నిలువుదల చేయాలనుకున్నామని, ప్రభుత్వం నుంచి నూతన కాంట్రాక్టుపై ఉత్తర్వులు వచ్చే వరకు పెండింగ్ జీతాల చెల్లింపుపై బాధ్యత తీసుకుంటానని జీజీహెచ్ సూపరింటెండెంట్ హామీ ఇవ్వడంతో ఆసుపత్రిలో పనులు కొనసాగిస్తున్నామన్నారు. ఈ విషయమై యూనియన్ సభ్యులు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎం.రాఘవేంద్రరావుతో చర్చించగా పెండింగ్ జీతాలపై ప్రభుత్వానికి నివేదిక సమర్పించినట్టు హామీ ఇచ్చారన్నారు. కొత్త కాంట్రాక్టర్‌తో నూతన కాంట్రాక్టుపై కనీస వేతన ఒప్పందంపై అగ్రిమెంట్ జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరామన్నారు. పెండింగ్ జీతాల చెల్లింపు, నూతన వేతనాల ఒప్పందం అమలు కాకపోతే అధికారులు, ఉద్యోగ, కార్మిక యూనియన్ల మద్దతుతో నిరవధిక ఆందోళనకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ వర్కర్స్ వర్కర్స్ యూనియన్ సభ్యులు మంగతాయారు, రమేష్, శేషు, లక్ష్మిప్రియ, కుమార్‌లు పాల్గొన్నారు.

మత్స్యకారుల నష్టపరిహారానికి హామీ



ఢిల్లీలో కేంద్రమంత్రితో సమావేశమైన మంత్రి కృష్ణారావు, ఎంపీ రవీంద్రబాబు

కాకినాడ రూరల్ : డ్రిల్లింగ్ పనుల వల్ల మత్స్యకారులకు కలిగిన నష్టానికి పరిహారం చెల్లించేందుకు కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ అంగీకరించినట్టు అమలాపురం పార్లమెంట్ సభ్యుడు పండుల రవీంద్ర ఢిల్లీ కార్యాలయం నుంచి తెలిపారు. ఎంపీ పండుల రవీంద్రబాబు, పుదుచ్చేరి పార్లమెంట్ సభ్యుడు ఆర్.రాధాకృష్ణన్, పుదుచ్చేరి ఆరోగ్యశాఖమంత్రి మల్లాడి కృష్ణారావు, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిరాజు కేంద్రమంత్రిని కలసి గుజరాత్ పెట్రోలియం కార్పొరేషన్ గాడిమొగలో చేస్తున్న డ్రిల్లింగ్ పనుల వల్ల మత్స్యకారులకు జరుగుతున్న నష్టాన్ని వివరించి సాయమందించాలని కోరారు. కేంద్రమంత్రి స్పందించి మత్స్యకారులకు నష్టపరిహారం చెల్లించడానికి సుముఖత వ్యక్తం చేశారు.

ప్రజావాణి రద్దు

కాకినాడ సిటీ : కృష్ణాష్టమి పురస్కరించుకుని ప్రభుత్వ సెలవు రోజు కావడంతో ఈ నెల 14వ తేదీ సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్టు కలెక్టర్ కార్తికేయ మిశ్రా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని అర్జీదారులు గమనించి సహకరించాలని కోరారు.

కాపులను సర్కారు అణగదొక్కుతోంది

వైఎస్సార్ సీపీ అధికార ప్రతినిధి కరణం ధర్మశ్రీ



ముద్రగడను కలిసి సంఘీభావం వ్యక్తం చేస్తున్న కరణం ధర్మశ్రీ

కిర్లంపూడి (జగ్గంపేట) : కాపు ఉద్యమాన్ని ప్రభుత్వం ఉక్కుపాదంతో అణగదొక్కేందుకు ప్రయత్నం చేస్తోందని, కాపులు ఆగ్రహానికి గురైతే ప్రభుత్వాన్ని కూకటివేళ్లతో పెకలించి వేస్తారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే, విశాఖ జిల్లా చోడవరం కోఆర్డినేటర్ కరణం ధర్మశ్రీ హెచ్చరించారు. శనివారం ఆయన కిర్లంపూడిలో ముద్రగడను కలుసుకుని ఆయన చేస్తున్న ఉద్యమానికి తన సంఘీభావం తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాపులకు ఆరు నెలల్లోపు రిజర్వేషన్ అమలు చేస్తాం, 1965లో దామోదరం సంజీవయ్య కాలంలో ఉన్న రిజర్వేషన్లు పునరుద్ధరిస్తాం అని చెప్పి అధికారం చేపట్టి మూడున్నర సంవత్సరాలు గడుస్తున్నా ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడంతో ముద్రగడ పద్మనాభం గాంధేయ మార్గంలో శాంతియుతంగా పాదయాత్ర చేపడితే పోలీసుల సాయంతో ఉక్కుపాదంతో తొక్కుతోందన్నారు. ఉద్యమాన్ని నీరుగార్చేందుకు మంత్రివర్గంలోని కొందరితో ప్రకటనలు గుప్పించడం కాపుజాతి క్షమించదన్నారు. రిజర్వేషన్లు సాధించుకోవడానికి యావత్తు కాపుజాతి సిద్ధంగా ఉందన్నారు. పోలీసుల జులుంతో కిర్లంపూడిని నిర్బంధించడం దేశంలో ఉన్న కాపులే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కాపులు ప్రభుత్వ దుశ్చర్యను ఖండిస్తున్నారన్నారు. బీసీ రిజర్వేషన్‌లో వాటా కానీ కోటా కానీ వద్దని మాకిస్తానన్న రిజర్వేషన్‌లు మాత్రమే మేం అడుగుతున్నామన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి తక్షణమే మంజునాథ కమిషన్ రిపోర్టు తెప్పించుకుని కాపులను బీసీల్లోకి చేర్చాలని డిమాండ్ చేశారు. ముద్రగడ పాదయాత్రకు అనుమతినివ్వాలని లేనిపక్షంలో కాపుల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందన్నారు. తుని ఘటనకు కాపులకు సంబంధం లేదని నియోజకవర్గంలో ఉన్న అధికార పక్ష నేతలే ఈ దుశ్చర్యకు పాల్పడ్డారన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తాళ్లూడి వెంకటరాజారావు, పిల్లా వెంకటేశ్వరరావు, జగ్గారావు ఉన్నారు.

'పుష్కర' నీరు విడుదల

సీతానగరం (రాజానగరం) : పురుషోత్తపట్నంలోని తోట వెంకటాచలం పుష్కర ఎత్తిపోతల పథకం నుంచి సాగునీటిని విడుదల చేశామని పుష్కర డీఈ వెంకట్రావు తెలిపారు. శనివారం డీఈ విలేకరులతో మాట్లాడుతూ పుష్కర-1 నుంచి మెగా కంపెనీ విద్యుత్ తీసుకోవడంతో నిలిపివేశామని, పుష్కర-2 నుంచి సాగునీటిని విడుదల చేస్తున్నామన్నారు. పుష్కర-2లో ఉన్న నాలుగు పంపులలో రెండింటి ద్వారా సాగునీటిని విడుదల చేశామన్నారు. మిగిలిన రెండు పంపులకు సంబంధించి పైప్‌లైన్ మరమ్మతుల తో నిలిపివేశామని, దా నితో రెండు పంపుల ద్వారా 350 క్యూసెక్కుల సాగునీటిని విడుదల చేశామన్నారు. మరమ్మతులు పూర్తయ్యాక మిగిలిన రెండు పంపుల తో నీటిని విడుదల చేస్తామని డీఈ వెంకట్రావు వివరించారు.

భక్తులతో కిక్కిరిసిన సత్యదేవుని ఆలయం

- స్వామివారిని దర్శించిన 40 వేల మంది
- ఆదాయం రూ.35 లక్షలు



వ్రతాలు ఆచరిస్తున్న భక్తులు

అన్నవరం (ప్రత్తిపాడు): రత్నగిరిపై కొలువైన శ్రీసత్యదేవుని ఆలయం శనివారం భక్తులతో కిటకిటలాడింది. శనివారం పర్వదినం సందర్భంగా వేలాదిగా విచ్చేసిన భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుంచి సాయంత్రం వరకూ భక్తుల తాకిడి కొనసాగింది. వ్రత మండపాలన్నీ భక్తులతో నిండిపోవడంతో ఉదయం పది గంటలు తరువాత వచ్చిన భక్తులు సుమారు గంటసేపు వ్రతాల నిర్వహణకు వేచి ఉండాల్సి వచ్చింది. ఆలయ ప్రాంగణంలో వివాహాలు కూడా జరుగుతుండడంతో స్వామి సన్నిధి నవ దంపతులతో ప్రత్యేక శోభను సంతరించుకుంది. శనివారం స్వామివారిని 40 వేల మంది భక్తులు దర్శించుకున్నారు. స్వామివారి వ్రతాలు 4,122 జరగ్గా రూ.35 లక్షలు ఆదాయం సమకూరిందని అధికారులు తెలిపారు.

తిరుచ్చి వాహనం మీద సత్యదేవుని ఊరేగింపు...

శనివారం పర్వదినం సందర్భంగా వెండి తిరుచ్చి వాహనం మీద శ్రీ సత్యదేవుని ఊరేగించారు. పండితులు, అర్చక స్వాములు వెంటరాగా ఆలయ ప్రాంగణం చుట్టూ స్వామివారిని మూడు పర్యాయాలు ఊరేగించారు.

ఆగస్టు 15 వరకూ కొనసాగనున్న రద్దీ...

శనివారం నుంచి ఆగస్టు 15వ తేదీ వరకూ వరుస సెలవులు రావడంతో రత్నగిరి భక్తులతో పోటెత్తనుంది. భక్తుల రద్దీకి తగ్గట్టుగా దేవస్థానం అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

నేడు రచయితల సమితి సమావేశం

రాజమహేంద్రవరం కల్చరల్ : కళాగౌతమి అనుబంధ సంస్థ రచయితల సమితి ప్రతినెలా రెండో ఆదివారం నిర్వహించే సమావేశం ఆదివారం ఉదయం 10 గంటలకు దానవాయిపేట గాంధీపార్కులోని పాఠశాలలో జరుగుతుంది. '70 ఏళ్ల స్వాతంత్ర్యం' అనే అంశంపై రచయితలు తమ రచనలు వినిపిస్తారు.

బాలల సంగీత కచేరీ

భారతీయ సాహిత్యపరిషత్ నగర శాఖ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం 6 గంటలకు ప్రకాశ్ నగర్ ధర్మంచర కమ్యూనిటీ హాలులో జూలూరి వీరేశలింగం స్మారక బాలల సంగీత కచేరీ జరుగుతుందని సంస్థ కార్యదర్శి డీఎస్‌వీ సుబ్రహ్మణ్యం శనివారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.

కళాతపస్వి కె.విశ్వనాథ్‌కు సన్మానం

నవరస నటసమాఖ్య ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం 5.30 గంటల నుంచి ఆనం కళాకేంద్రంలో కళాతపస్వి కె.విశ్వనాథ్‌కు సన్మాన కార్యక్రమం ప్రారంభమవుతుంది.

నేడు శాస్త్రీయ నృత్యప్రదర్శన

శ్రీసద్గురు సన్నిధి ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం 5.30 నుంచి త్యాగరాజ నారాయణదాస సేవాసమితి ప్రాంగణంలో ప్రముఖ కూచిపూడి నాట్యాచార్యుడు హేమాద్రి చిదంబర దీక్షితుల శిష్యులు కూచిపూడి నృత్యాన్ని ప్రదర్శిస్తారు. ఈ మేరకు సద్గురు సన్నిధి వ్యవస్థాపకుడు శిష్ట్ల మధుసూదనరావు శనివారం విడుదల చేశారు.

15న కొంపెల్ల ద్వితీయ వార్షిక వేదశాస్త్రసభ

రాజమహేంద్రవరం కల్చరల్ : కొంపెల్ల సుబ్బరాయశాస్త్రి పేరిట నెలకొల్పిన కొంపెల్ల సుబ్బరాయశాస్త్రి వేదశాస్త్రపరిషత్ ద్వితీయ వార్షిక వేదసభ ఈనెల 15వ తేదీ ఉదయం 8 గంటల నుంచి టీచర్స్ కాలనీలోని కొంపెల్ల కాంప్లెక్స్‌లో జరుగుతుందని పరిషత్ కార్యదర్శి, మహామహోపాధ్యాయ కొంపెల్ల సత్యనారాయణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. శాస్త్రరత్నాకర విశ్వనాథ గోపాలకృష్ణ అధ్యక్షతన జరిగే ఈసభలో శ్రీ రామాయణ తత్త్వజ్ఞ డాక్టర్ చిర్రావూరి శ్రీరామశర్మ ముఖ్యవక్తగా పాల్గొంటారన్నారు. విజయవాడకు చెందిన మహామహోపాధ్యాయ మంగిపూడి వేంకట శాస్త్రి వేదస్వస్తి నిర్వహిస్తారన్నారు. వేదశాస్త్రాభిమానులు హాజరు కావాలని కోరారు.

క్రైం కార్నర్

నగలు పోయాయంటూ ఫిర్యాదు

రాజమహేంద్రవరం క్రైం : నాలుగు తులాల బంగారు నగలు, రూ. 4 వేలు ఉన్న బ్యాగును ఓ మహిళ ఆటోలో మర్చిపోయి దిగిపోయింది. ప్రకాష్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. విశాఖపట్నానికి చెందిన మోతుకు సరోజ శనివారం విశాఖపట్నం నుంచి రాజమహేంద్రవరం బంధువుల ఇంటికి వచ్చింది. రాజమహేంద్రవరం రైల్వే స్టేషన్ నుంచి ఆటోలో జాగృతి బ్లడ్ బ్యాంక్ వద్ద దిగింది. ఆటోలో నాలుగు తులాల బంగారు నగలు, రూ 4 వేలు ఉన్న బ్యాగ్ మరచిపోయి ఆటో దిగిపోయింది. దీనిపై ప్రకాష్ నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది.

తండ్రిపై కుమారుడి దాడి

సిమెంటరీ పేటకు చెందిన చింతాడ చక్రవర్తి కొంతకాలంగా మద్యానికి బానిసయ్యాడు. శనివారం మద్యం తాగేందుకు తన తండ్రి చింతాడ రామారావును డబ్బులు అడిగాడు. ఆయన లేవని చెప్పడంతో ఆగ్రహించిన చక్రవర్తి.. కర్రతో తండ్రిని బలంగా కొట్టాడు. తీవ్రగాయాలపాలైన రామారావును చికిత్స నిమిత్తం ప్రభుత్వ హాస్పటల్‌కు తరలించారు. వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు.

సాక్షి.. సినిమా

స్వామి :	జయ జానకి నాయక	రాజా :	లై
శ్యామల :	నేనే రాజు నేనే మంత్రి	రంభ :	గౌతమ్‌నంద
ఊర్వశి :	లై	మేనక :	వైశాఖం
సూర్య :	నేనే రాజు నేనే మంత్రి	**ధవళేశ్వరం**	
సూర్యమినీ :	ముబారక్	మురళీకృష్ణ :	నేనే రాజు నేనే మంత్రి
అశోక :	నేనే రాజు నేనే మంత్రి		
నాగదేవి :	లై	**నామవరం**	
కుమారి :	ఫిదా	వీఎస్ మహల్ :	లై
అనుశ్రీ సినిమాస్ :	లై	**కడియం**	
గీతాఅప్సర :	జయ జానకి నాయక	విజయ :	జయ జానకి నాయక
శ్రీశివజ్యోతి :	జయ జానకి నాయక	వెంకటసూర్య :	నేనే రాజు నేనే మంత్రి

22వ తేదీ నుంచి ఇంటింటికీ 'నవరత్నాలు'

- వైఎస్సార్ సీపీ సిటీ కో ఆర్డినేటర్ రౌతు
- పార్టీ నాయకులతో సమావేశం


సమావేశంలో మాట్లాడుతున్న సూర్యప్రకాశరావు

దానవాయిపేట : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రకటించిన నవరత్నాలు పథకాలను పార్టీ శ్రేణులు నగరంలో ప్రతి ఇంటికీ వెళ్లి ప్రచారం చేయాలని ఆ పార్టీ సిటీ కో ఆర్డినేటర్ రౌతు సూర్యప్రకాశరావు పిలుపునిచ్చారు. శనివారం సాయంత్రం జాంపేటలోని పార్టీ నగర కార్యాలయంలో పార్టీ నాయకులు, పలు డివిజన్ల ఇన్‌చార్జులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రౌతు మాట్లాడుతూ నగర పరిధిలోని 42 డివిజన్లలో ఈ నెల 22వ తేదీ నుంచి ప్రతిరోజు 4 డివిజన్లలో ఇంటింటికీ తిరిగి నవరత్నాలును ప్రచారం చేస్తామన్నారు. అలాగే ప్రతి డివిజన్ నుంచి 10 మంది సభ్యులు ఒక కన్వీనర్‌తో కలిపి బూత్ కమిటీలను ఏర్పాటు చేస్తామన్నారు. బూత్ కమిటీ సభ్యులు వారి వివరాలను 17వ తేదీలోగా పార్టీ కార్యాలయంలో అందజేయాలన్నారు. సమావేశంలో పార్టీ నగర ప్రధాన కార్యదర్శి దంగేటి వీరబాబు, యువజన విభాగం ప్రధాన కార్యదర్శి పోలు కిరణ్ మోహన్ రెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర కమిటీ సభ్యుడు మాసా రామ్ జోగ్, ట్రేడ్ యూనియన్ నగర అధ్యక్షుడు నరవ గోపాలకృష్ణ, నగర అధికార ప్రతినిధి కాను బొయిన సాగర్, నాయకులు పెంకే సురేష్, కోడి కోటా, కాటం రజనీకాంత్ పాల్గొన్నారు.

'సత్యసాయి'లో కృష్ణాష్టమి వేడుకలు

కంబాలచెరువు : లాలాచెరువులోని సత్యసాయి స్కూల్లో శనివారం కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. కృష్ణుడు, గోపికల వేషధారణలో చిన్నారులు అలరించారు. చిన్నారులు ప్రదర్శించిన అలనాటి శ్రీకృష్ణలీలలు నాటిక అలరించింది. 25 మంది శ్రీకృష్ణులు ఆడిన మ్యూజికల్ చైర్ గేమ్ ఆకట్టుకుంది. స్కూలు వ్యవస్థాపకురాలు సత్యవతి, డైరెక్టర్ సాయిరమేష్ రాజు, హెచ్‌ఎం సుధారాణి, వెంకటరత్నం పాల్గొన్నారు.


ఆకట్టుకున్న చిన్నారుల వేషధారణ

వేదనాదంతో ఘోషించనున్న గోదావరి

- నగరంలో వేదసభలకు ఏర్పాట్లు
- 14 నుంచి కార్యక్రమాలు

రాజమహేంద్రవరం కల్చరల్ : శ్రావణమాసం సందర్భంగా నగరమంతటా వేదసభలు నిర్వహించడానికి ధార్మిక సంస్థలు, పరిషత్తులు విస్తృతమైన ఏర్పాట్లు చేస్తున్నాయి. వేదశాస్త్ర పరిషత్ ఆధ్వర్యంలో 14వ తేదీ ఉదయం 7.30 గంటలకు విశ్వేశ్వరస్వామి ఆలయం నుంచి మార్కండేయస్వామి ఆలయం వరకు వేదస్వస్తి చెబుతూ వేద విద్యార్థులు ఊరేగింపు నిర్వహిస్తారు. అదేరోజు మధ్యాహ్నం 3 గంటలకు వాడ్రేవువారి సత్రంలో పండిత మహాసభ జరుగుతుంది. కళాగౌతమి ఆధ్వర్యంలో 14వ తేదీ మధ్యాహ్నం 1.30 గంటలకు విశ్వేశ్వరస్వామి ఆలయంలో వేదసభ జరుగుతుంది. బ్రహ్మశ్రీ కొంపెల్ల సుబ్బరాయశాస్త్రి వేదపరిషత్ ఆధ్వర్యంలో 15వ తేదీ ఉదయం 8 గంటలకు టీచర్స్ కాలనీలోని మహామహోపాధ్యాయ కొంపెల్ల సత్యనారాయణ గృహంలో జరుగుతుంది. బ్రహ్మశ్రీ రేమెళ్ల సూర్యప్రకాశశాస్త్రి వేదశాస్త్ర చారిటబుల్ పరిషత్తు ఆధ్వర్యంలో పరిషత్తు రజతోత్సవం సందర్భంగా ఈనెల 15,16 తేదీల్లో పద్మావతీ కల్యాణమండపంలో వేదసభలు జరుగుతాయి. ఉభయ తెలుగురాష్ట్రాల నుంచి తరలి వచ్చే వేదపండితులు ధార్మికశాస్త్రాలు, వేదసాహిత్యం తదితర అంశాలపై ప్రసంగిస్తారు.

'ప్రియదర్శిని'లో రాఘవబాబు జయంతి


రాఘవబాబు జయంతి సందర్భంగా కేక్ కట్ చేస్తున్న దృశ్యం

కంబాలచెరువు : వైఎస్సార్ సీపీ నాయకుడు, మాజీ కార్పొరేటర్ దివంగత చోడిశెట్టి రాఘవబాబు జయంతిని రాజా థియేటర్ సమీపంలోని ప్రియదర్శిని చెవిటి, మూగ ఆశ్రమ పాఠశాలలో శనివారం నిర్వహించారు. రాఘవబాబు ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కేక్ కట్‌చేసి స్కూలులోని చెవిటి, మూగ పిల్లలకు భోజనాలు అందించారు. కడితి జోగారావు, ఇ.రాజబాబు, మర్రి పుష్పరాజ్, మోత పండు, మనపు పరశురామ్, శిల్పల శివ, ఎమ్.శివ, గురుపల్లి కిశోర్‌కుమార్ పాల్గొన్నారు.

గజవాహనంపై రాధాకృష్ణులు


రాధాకృష్ణులు


అలరించిన నృత్య ప్రదర్శన

రాజమహేంద్రవరం కల్చరల్ : గజేంద్రుని కాపాడిన శ్రీహరి గజవాహనంపై ఆసీనుడయ్యాడు. అంతర్జాతీయ శ్రీకృష్ణ చైతన్యసంఘం (ఇస్కాన్) ఆధ్వర్యంలో జరుగుతున్న జన్మాష్టమి వేడుకల్లో భాగంగా శనివారం గజవాహనంపై రాధాకృష్ణులను వైభవంగా ఊరేగించారు.

హరే కృష్ణ హరే కృష్ణ, కృష్ణకృష్ణ హరే హరే నామపారాయణతో పెద్ద సంఖ్యలో భక్తులు ఊరేగింపులో పాల్గొన్నారు. సత్యగోపీనాథ్ దాస్ తన భాగవత ప్రవచనంలో ఆధ్యాత్మికతతోనే సమాజంలో శాంతి వెల్లివిరుస్తుందన్నారు. అఖండ కృష్ణనామసంకీర్తనతో ఇస్కాన్ మార్మోగింది. ఇస్కాన్ మందిరమంతా విద్యుద్దీపాలను అలంకరించారు. రాత్రి జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి.


గజవాహనం ఊరేగింపులో పాల్గొన్న భక్తులు


భక్తులను ఉద్దేశించి ప్రసంగిస్తున్న సత్యగోపీనాథ్ దాస్

రాష్ట్రపతికి 'పార్డన్' అధికారాన్ని కల్పించిన ఆర్టికల్?



కొప్పుల మల్లేశం
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ కళాశాల.

జనరల్ స్టడీస్
ఇండియన్ పాలిటీ
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1 రక్త సంబంధం లేదా వారసత్వం ద్వారా పౌరసత్వాన్ని పొందడాన్ని ఏమంటారు?
1) జస్‌సోలి 2) జస్ సాంగ్వునిస్
3) హెరిడిటరీ 4) హెరిటోజనిస్

2 భారత రాజ్యాంగంలో ఓట్-ఆన్-అకౌంట్ గురించి తెలిపే ఆర్టికల్ ఏది?
1) 112 2) 113 3) 116 4) 117

3 అవిశ్వాస తీర్మానంపై సభ్యులు వేసే ఓటును ఏమంటారు?
1) కాన్ఫిడెన్స్ ఓటు 2) సపోర్టింగ్ ఓటు
3) బిలీవబుల్ ఓటు 4) ట్రస్ట్ ఓటు

4 'పార్లమెంట్ 'రిసెస్'లో ఉంది' అంటే..?
1) పార్లమెంట్ సమావేశంలో ఉంది
2) పార్లమెంట్ సమావేశంలో లేదు
3) లోక్‌సభ ఎన్నికల సందర్భం
4) లోక్‌సభ రద్దయి ఉండటం

5 దేని గురించి అధ్యయనం చేసే శాస్త్రాన్ని 'సెఫాలజీ' అంటారు?
1) ఎన్నికలు
2) నేరమయ రాజకీయాలు
3) రాజకీయాలు 4) రాజకీయ పార్టీలు

6 ఏదైనా అంశంపై శాసనం చేయాలని ప్రజలు ప్రభుత్వాన్ని కోరడం అనేది ఏ విధానానికి సంబంధించింది?
1) కమ్యూనిస్ట్ ప్రభుత్వ విధానం
2) నియంతృత్వ ప్రభుత్వ విధానం
3) రాచరిక ప్రభుత్వ విధానం
4) ప్రత్యక్ష ప్రజాస్వామ్య విధానం

7 'స్నాప్ పోల్' అనేది ఏ తరహా ఎన్నిక?
1) సాధారణ ఎన్నిక 2) ఉప ఎన్నిక
3) మధ్యంతర ఎన్నిక 4) పైవేవీకావు

8 రాజకీయ పార్టీలు జారీ.చేసే 'విప్' స్వభావం ఎలాంటిది?
1) ఆజ్ఞాపరమైంది 2) విన్నపం లాంటిది
3) మర్యాద పూరితమైంది
4) తిరస్కరణపరమైంది

9 ప్రతిపక్షాలు 'టోకెన్ కోత' పేరుతో కోత తీర్మానాన్ని ప్రవేశపెట్టి ప్రభుత్వ ప్రతిపాదిత బడ్జెట్‌లో ఎంత తగ్గించాలని కోరవచ్చు?
1) రూ. 1 2) రూ. 100
3) ప్రతిపక్ష పార్టీ నిర్ణయించిన మొత్తం
4) అధికార పార్టీ నిర్ణయించిన మొత్తం

10 యుద్ధం లాంటి అత్యవసర సందర్భంలో ప్రభుత్వానికి అవసరమైన ఖర్చుకు పార్లమెంట్ నామమాత్రపు అనుమతితో చేసే వ్యయాన్ని ఏమంటారు?
1) ఓట్-ఆన్- క్రెడిట్
2) ఓట్-ఆన్-అడ్వాన్స్
3) ఓట్-ఆన్-ఎమర్జెన్సీ
4) ఓట్-ఆన్-ప్రివెన్షన్

11 'మెయిడ్ ఇన్ స్పీచ్' అంటే..?
1) సుదీర్ఘంగా ప్రసంగించడం
2) ప్రజా ప్రతినిధి పదవీకాలంలో ఒకే ఒకసారి ప్రసంగించడం
3) తొలిసారి ఎన్నికైన వ్యక్తి మొదటిసారి చట్ట సభల్లో ప్రసంగించడం
4) పూర్తి సాక్ష్యాలు చూపుతూ ప్రసంగించడం

12 ప్రశ్నోత్తరాల (క్వశ్చన్ అవర్) సమయంలో సభ్యులు అడిగే ప్రశ్నలు ఎన్ని రకాలు?
1) 2 2) 3 3) 4 4) 5

13 పార్లమెంట్ సమావేశాల్లో మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభమయ్యే 'శూన్య సమయం' అనేది?
1) రాజ్యాంగం ప్రకారం అవతరించింది
2) పార్లమెంట్ రూల్స్ ప్రొసిజర్ ప్రకారం అవతరించింది
3) శాసనం ప్రకారం అవతరించింది
4) పార్లమెంట్ స్వతహాగా ప్రారంభించింది

14 కింది వాటిలో పార్లమెంట్‌లో ప్రవేశపెట్టడానికి 50 మంది సభ్యుల మద్దతు అవసరం లేనిది ఏది?
1) వాయిదా తీర్మానం
2) సావధాన తీర్మానం
3) అవిశ్వాస తీర్మానం
4) ప్రభుత్వంపై ప్రవేశపెట్టే అభిశంసన తీర్మానం

15 'బఫర్ స్టేట్' అంటే..?
1) యుద్ధాన్ని కోరుకునే దేశం
2) శాంతిని కోరుకునే దేశం
3) రెండు పెద్ద దేశాల మధ్య ఉన్న చిన్న తటస్థ దేశం
4) అస్థిర ప్రభుత్వం ఉన్న దేశం

16 రాష్ట్రపతికి 'పార్డన్' అధికారాన్ని కల్పించిన ఆర్టికల్ ఏది?
1) 71 2) 72 3) 171 4) 172

17 ఫ్రెంచ్ భాషా పదం 'లేజాఫేర్' అంటే?
1) ఎక్కువ జోక్యం చేసుకునే ప్రభుత్వం
2) తక్కువ జోక్యం చేసుకునే ప్రభుత్వం
3) ప్రభుత్వం లేని దేశం
4) జాతీయ ప్రభుత్వం ఉన్న దేశం

18 'ఒక వ్యక్తిని తనకు తాను వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పాలని బలవంతం చేయరాదు' అనేది..?
1) సెల్ఫ్ ఇంక్రిమినేషన్
2) డ్యూ ప్రాసెస్ ఆఫ్ లా
3) డబుల్ జియోపార్డీ
4) ఎక్స్ పోస్ట్ ఫాక్టో లా

19 దక్షిణాఫ్రికాలో నల్ల జాతి వారి పట్ల శ్వేత జాతీయులు ఆధిపత్యం చలాయించడాన్ని ఏమంటారు?
1) డెమోగాగ్ 2) జెనోసైడ్
3) అసీలమ్ 4) అపార్థీడ్

20 'అసైలమ్' అంటే..?
1) రాజకీయ బహిష్కరణ
2) దేశ బహిష్కరణ
3) రాజకీయ ఆశ్రయం
4) దేశద్రోహ నేరం

21 ఒకే నేరానికి రెండుసార్లు శిక్షించరాదని ఆర్టికల్ - పేర్కొంటోంది. రాజ్యాంగ పరిభాషలో దీన్ని ఏమంటారు?
1) డబుల్ పనిష్మెంట్
2) డబుల్ జియోపార్డీ
3) డబుల్ జడ్జిమెంట్
4) డబుల్ జస్‌సోలి

22 ద్విసభా విధానం అమల్లో ఉన్న దేశాల్లో బిల్లుల రూపకల్పనలో ఒక సభ పొరపాటును మరో సభ సరిదిద్దటాన్ని ఏమంటారు?
1) కరెక్షన్ ఆఫ్ ది చాంబర్
2) కరెక్షన్ ఆఫ్ ది పారడాక్స్
3) కరెక్షన్ ఆఫ్ ది లాస్
4) కరెక్షన్ ఆఫ్ ది యాక్ట్

23 లోక్‌సభ సమావేశాన్ని స్పీకర్ 'అడ్జర్న్' చేయడం అంటే?
1) తాత్కాలిక వాయిదా
2) నిరవధిక వాయిదా
3) దీర్ఘకాలిక వాయిదా
4) సభకు అధ్యక్షత వహించడం

24 విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ల విషయంలో పాటించే 'క్రిమిలేయర్' అంటే?
1) బీసీల్లో ఆర్థికంగా ఉన్నతులు
2) ఎస్సీ, ఎస్టీ, బీసీల్లో ఆర్థికంగా ఉన్నతులు
3) బీసీల్లో ఆర్థికంగా వెనకబడినవారు
4) ఎస్సీ, ఎస్టీ, బీసీల్లో ఆర్థికంగా వెనకబడినవారు

25 ప్రజా ప్రభుత్వాన్ని కూలదోసి, మిలిటరీ అధికారాన్ని చేజిక్కించుకుని పరిపాలించే ప్రభుత్వాన్ని ఏమంటారు?
1) మార్షల్ గవర్నమెంట్
2) ఆలిగార్కి 3) మోనార్కి
4) జుంటా ప్రభుత్వం

26 అరిస్టాటిల్ పేర్కొన్న 'కులీన ప్రభుత్వం' ( ) అంటే..?
1) మేధావుల ప్రభుత్వం
2) సైనిక ప్రభుత్వం
3) అజ్ఞానుల ప్రభుత్వం
4) ప్రజా ప్రభుత్వం

27 ముఖ్యమైన నాయకులు రహస్యంగా నిర్వహించే సమావేశాన్ని ఏమంటారు?
1) సపరేట్ సమ్మిట్ 2) కాన్‌క్లేవ్
3) హైలెవల్ సమ్మిట్ 4) జుంటా సమ్మిట్

28 భారత పార్లమెంటరీ విధానంలో 'సమాంతర ప్రభుత్వం' అని దేన్ని అంటారు?
1) హై కమాండ్
2) ఇన్నర్ కేబినెట్ 3) కిచెన్ కేబినెట్
4) ప్రధానమంత్రి ఆఫీస్ (పీఎంవో)

29 ప్రాథమిక చట్టాల్లోని అంశాలను మార్చడానికి లేదా నూతన అంశాలను చేర్చడానికి రూపొందించే నూతన చట్టాన్ని ఏమంటారు?
1) హెన్రీ -XIII క్లాస్
2) హెన్రీ -XIV క్లాస్
3) హెన్రీ -XX క్లాస్ (
4) హెన్రీ -XVI క్లాస్

30 రాష్ట్రపతి అధికారమైన 'సమన్' అంటే?
1) లోక్‌సభను రద్దు చేయడం
2) పార్లమెంట్ సమావేశాలను ముగించడం
3) పార్లమెంట్‌ను సమావేశపరచడం
4) పార్లమెంట్‌ను ఉద్దేశించి ప్రసంగించడం

31 'మూడో ప్రపంచ దేశాలు' అంటే?
1) అభివృద్ధి చెందిన దేశాలు
2) అభివృద్ధి చెందుతున్న దేశాలు
3) ఆసియా ఖండ దేశాలు
4) ఆఫ్రికా ఖండ దేశాలు

32 'రాజ్యాంగ మౌలిక స్వరూపం' అనే పదాన్ని సుప్రీంకోర్టు తొలిసారిగా ఎప్పుడు ఉపయోగించింది?
1) 1967 2) 1969
3) 1971 4) 1973

33 రాజ్యాంగం లేదా చట్టం ప్రకారం అధికారాన్ని కలిగి ఉండటాన్ని ఏమంటారు?
1) డి ఫాక్టో 2) డి జ్యూర్
3) నామినల్ పవర్ 4) లీగల్ పవర్

34 ఆర్టికల్ - 1 ప్రకారం రాష్ట్రపతి జారీ చేసిన 'ఆర్డినెన్స్' అనేది..
1) శాసన నిర్మాణశాఖ శాసనం
2) కార్యనిర్వాహక శాఖ శాసనం
3) న్యాయశాఖ శాసనం
4) పైవన్నీ

35 న్యాయస్థానాలు తమకు తామే జోక్యం చేసుకుని ఒక అంశాన్ని స్వీకరించి తీర్పు ఇవ్వడాన్ని ఏమని పిలుస్తారు?
1) సుమోటో 2) లోకస్ స్టాండీ
3) సెల్ఫ్ ఇంక్రిమినేషన్
4) ఆల్ట్రా వైరస్

36 'చట్టం నిర్ధారించిన పద్ధతి' (ప్రొసిజర్ ఎస్టాబ్లిష్డ్ బై లా)ని ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
1) అమెరికా 2) ఇంగ్లండ్
3) ఫ్రాన్స్ 4) జపాన్

37 శిక్ష అనుభవిస్తున్న ఖైదీని కొన్ని ప్రత్యేక సందర్భాల్లో కొన్ని షరతులతో తాత్కాలికంగా విడుదల చేయడాన్ని ఏమంటారు?
1) గ్యాలప్ 2) బెయిల్
3) పెరోల్ 4) కండీషనింగ్

38 ఎన్నికల ముందు అధికారంలో ఉన్న పార్టీ వియోజక వర్గాలను తమకు అనుకూలంగా పునర్విభజించుకోవడాన్ని ఏమంటారు?
1) ఫిలిబస్టర్ 2) గెర్రిమాండరింగ్
3) స్పాయిల్ విధానం
4) నాన్-డీలిమిటేషన్

39 పార్టీ ఫిరాయింపులకు సంబంధించి 'ఫ్లోర్ క్రాసింగ్' అంటే?
1) ప్రతిపక్ష పార్టీ నుంచి అధికార పార్టీకి ఫిరాయించడం
2) అధికార పార్టీ నుంచి ప్రతిపక్ష పార్టీకి ఫిరాయించడం
3) మూకుమ్మడిగా పార్టీ ఫిరాయించడం
4) పార్టీని విడిచి నూతన పార్టీని స్థాపించడం

40 'ఫిలిబస్టర్' అంటే?
1) చట్ట సభల నియమాలను ఉల్లంఘించడం
2) సభా కార్యక్రమాలకు ఆటంకం కలిగించడం
3) చట్ట సభల్లో సుదీర్ఘంగా ప్రసంగించడం
4) సభ నుంచి వాకౌట్ చేయడం

41 పార్లమెంట్ సమావేశాల కాలం తక్కువగా ఉండి, ఆమోదించాల్సిన బిల్లులు ఎక్కువగా ఉన్నప్పుడు ఎలాంటి చర్చ లేకుండా మూకుమ్మడిగా ఆమోదించడాన్ని ఏమంటారు?
1) రాటిఫికేషన్ 2) గిలిటనింగ్
3) రెడీటన్ 4) యాక్సెప్టెన్సీ

42 'కొన్ని కేసుల్లో న్యాయస్థానాలు పూర్తిగా విచారించి, తీర్పు ఇచ్చిన తర్వాత మళ్లీ పునర్విచారణ చేయకూడదు' అనే భావన?
1) క్యురెటివ్ 2) రెస్ జ్యుడికేటా
3) ప్రివెంటివ్‌నెస్ 4) క్లోజర్

43 'అమికస్ క్యూరీ' అంటే?
1) పిటిషన్ వేసినవారు
2) సాక్ష్యం చెప్పిన వారు
3) కోర్టు సహాయకుడు
4) నేరం మోపబడిన వారు

44 'కమ్యూనిస్ట్ దేశాలకు, ప్రజాస్వామ్య దేశాలకు మధ్య ఇనుప తెర (I) ఉంది' అని ఎవరు వ్యాఖ్యానించారు?
1) రూజ్‌వెల్ట్ 2) ఉడ్రోవిల్సన్
3) లెనిన్ 4) విన్‌స్టన్ చర్చిల్

45 'ప్రాథమిక హక్కులను ప్రభుత్వం అమలు చేయాలి, పౌరుడు అనుభవించాలి. దీని నుంచి ఎవరికీ మినహాయింపు లేదు' అనే భావనను ఏమంటారు?
1) డాక్ట్రిన్ ఆఫ్ వేవర్
2) డాక్ట్రిన్ ఆఫ్ ఎక్లిప్స్
3) డాక్ట్రిన్ ఆఫ్ సెవరబిలిటీ
4) డాక్ట్రిన్ ఆఫ్ ప్రాస్పెక్టివ్ లా

46 అమెరికాలో అమల్లో ఉన్న 'డ్యూ ప్రాసెస్ ఆఫ్ లా' అనే పదాన్ని భారత సుప్రీంకోర్టు తొలిసారి ఏ కేసులో ఉపయోగించింది?
1) కేశవానంద భారతీ కేసు (1973)
2) గోలక్‌నాథ్ కేసు (1967)
3) మినర్వా మిల్స్ కేసు (1980)
4) మేనకా గాంధీ కేసు (1978)

47 'రాజ్యాంగబద్ధతావాదానికి (C t) సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?
1) ఇది ప్రభుత్వానికి అధికారం కల్పిస్తుంది
2) నియంత్రణలు విధిస్తుంది
3) పరిపాలన మార్గదర్శకాలను తెలుపుతుంది
4) పైవన్నీ సరైనవే

48 'పునరాయనం' (రీకాల్) అంటే?
1) సమావేశాలను ఆహ్వానించడం
2) చట్ట సభలను పునరుద్ధరించడం
3) ప్రజా ప్రభుత్వాన్ని పునరుద్ధరించడం
4) ఎన్నికైన ప్రతినిధిని వెనక్కి పిలవడం

49 'మేం ఆజ్ఞాపిస్తున్నాం' అనేది ఏ రిట్‌కు సరైన అర్థ వివరణ?
1) మాండమస్ 2) కో-వారెంటో
3) ప్రొహిబిషన్ 4) సెర్షియోరరీ

50 'బై క్యామరల్ లెజిస్లేచర్' అంటే?
1) కేంద్రం, రాష్ట్రాల్లో వేర్వేరు చట్ట సభలు ఉండటం
2) కేంద్రం, రాష్ట్రాల్లో వేర్వేరు ప్రభుత్వాలు ఉండటం
3) కేంద్ర శాసన నిర్మాణ శాఖలో రెండు సభలు ఉండటం
4) కేంద్రంలో ఒకే పార్టీ రెండుసార్లు అధికారాన్ని చేపట్టడం

సమాధానాలు

1) 2	2) 3	3) 4	4) 2	5) 1
6) 4	7) 3	8) 1	9) 2	10) 1
11) 3	12) 2	13) 4	14) 2	15) 3
16) 2	17) 2	18) 1	19) 4	20) 3
21) 2	22) 2	23) 1	24) 1	25) 4
26) 1	27) 2	28) 4	29) 1	30) 3
31) 2	32) 4	33) 2	34) 2	35) 1
36) 4	37) 3	38) 2	39) 1	40) 3
41) 2	42) 2	43) 3	44) 4	45) 1
46) 4	47) 4	48) 4	49) 1	50) 3

2017 ICC Women's World Cup Winner?

N. Vijayender Reddy
Subject expert
Hyderabad

GENERAL AWARENESS

1. Who will become the first female President of the Supreme Court of the United Kingdom on October 2, 2017?
1) Nicola Blackwood
2) Jill Black 3) Brenda Hale
4) Amber Rudd
5) Luciana Berger

2. Which country won the women's cricket world cup in July 2017?
1) Australia 2) England
3) India 4) South Africa
5) New Zealand

3. The United Nations General Assembly created which of the following days as International Day for 'Micro, Small and Medium Enterprises'?
1) April 27 2) May 27
3) June 27 4) July 27
5) August 27

4. Dorgria Kondh tribe is in the news recently. These people live in:
1) Rajasthan 2) Jharkhand
3) Chhattisgarh
4) Odisha 5) West Bengal

5. Which of the following airports is renamed after Pandit Deen Dayal Upadhyaya?
1) Bhopal 2) Gandhinagar
3) Lucknow 4) Ranchi
5) Agra

6. Which of the following companies has acquired eBay India?
1) Amazon 2) Future Group
3) Flipkart 4) Abof
5) Alibaba

7. Park street was renamed Sheikh Mujibur Rahaman Road in April 2017. It is in:
1) Kolkata 2) New Delhi
3) Chennai 4) Mumbai
5) Ranchi

8. Which of the following became the first country in the world to ban metals mining recently?
1) Cuba 2) Honduras
3) Bahamas 4) El Salvador
5) Venezuela

9. The G7 Foreign Ministries Meeting was held in April 2017 in Lucca, a city in:
1) USA 2) Germany
3) Italy 4) France
5) Canada

10. Who is the author of the book "The Flaming Tresses of Draupadi" ?
1) Pratibha Ray
2) Pranab Mukharjee
3) P. Chidambaram
4) M. Veerappa Moily
5) None of these

11. Deoghar airport will be expanded into a world class airport. It is in:
1) Jharkhand 2) Chhattisgarh
3) Haryana
4) Madhya Pradesh
5) Rajasthan

12. Which is the first tiger reserve in India to officially introduce a Mascot?
1) Jim Corbett 2) Kanha
3) Sariska 4) Ranthambore
5) Bandipur

13. The fifth hub of the National Security Guard (NSG) was operationalised recently in the state of:
1) Tamil Nadu 2) Assam
3) Gujarat 4) Karnataka
5) Kerala

14. India-Mongolia military training exercise was held in April 2017 in Mizoram. It is called:
1) Lamitye 2) Ekuverin
3) Maitri
4) Nomadic Elephant
5) Prabal Dostyk

15. Which state government has launched "Operation Durga" to ensure safety of women?
1) Haryana 2) West Bengal
3) Uttar Pradesh
4) Rajasthan 5) Gujarat

16. Which Bollywood actor has launched "Bharat Ke Veer" a web portal and mobile application?
1) Anupam Kher
2) Ajay Devgan
3) Shah Rukh Khan
4) Akshay Kumar
5) Amitabh Bachchan

17. The biennial Thakurani Jatra fesitval of Berhampur was held recently in:
1) Jharkhand 2) Bihar
3) Odisha 4) Uttar Pradesh
5) Punjab

18. What is the minimum capital required for the Wholesale and Long Term Finance (WLTF) banks?
1) Rs. 100 Cr. 2) Rs. 200 Cr.
3) Rs. 500 Cr. 4) Rs. 1000 Cr.
5) Rs. 2000 Cr.

19. The Banks Board Bureau (BBB) has drawn up an elaborate Governance, Reward and Accountability Framework (GRAF) for:
1) Payments Banks
2) Small Finance Banks
3) Public Sector Banks
4) Private Sector Banks
5) None of these

20. Which State has initiated "Tare Zameen Par" Program to enlighten children in naxal-affected areas?
1) Chhattisgarh 2) Jharkhand
3) Madhya Pradesh
4) Bihar 5) Odisha



BANK
POs, Clerks
&
Groups
Special

21. The Regeneron Science Talent Search Competition is also known as?
1) Green Nobel Prize
2) Science Nobel Prize
3) Alternative Nobel Prize
4) Junior Nobel Prize
5) Jewish Nobel Prize

22. Who is the author of the book "Mr and Mrs Jinnah"?
1) V.K. Cherian 2) Sheela Reddy
3) Douglas Murray
4) Harris Khalique
5) None of these

23. The Centre on Integrated Rural Development for Asia and the Pacific (CIRDAP) has its headquarters in:
1) Jakarta 2) Singapore
3) Dhaka 4) Tokyo
5) Beijing

24. Who took over as the Managing Director and Chief Executive Officer of engineering and construction giant Larsen and Toubro (L & T) on July 1, 2017?
1) Anil Singhvi
2) Subodh Bhargava
3) Bhavish Aggarwal
4) S.N. Subrahmanyan
5) None of these

25. Who has been appointed as Ambassador and Permanent Representative of India to the United Nations Offices in Geneva?
1) Navarang Saini
2) Ranjit Rae
3) Rajiv Kumar Chander
4) Manjeev Singh Puri
5) None of these

26. Cervantes Prize is awarded annually to honor the lifetime achievement of an outstanding writer in which of the following languages?
1) Portuguese 2) Russian
3) Spanish 4) Arabic
5) German

27. Girish Chandra Saxena passed away on April 14, 2017. He was former Governor of:
1) Assam
2) Jammu & Kashmir
3) Bihar 4) Odisha
5) West Bengal

28. The 24th BASIC Ministerial Meeting on Climate Change took place in which of the following cities in April 2017?
1) Shanghai 2) New Delhi
3) Mumbai 4) Beijing
5) Kolkata

29. Which of the following countries is not a member of BASIC?
1) Brazil 2) Australia
3) India 4) China
5) South Africa

30. The Footwear Design and Development Institute (FDDI) is headquartered in:
1) Mumbai 2) Patna
3) Noida 4) Chennai
5) Hyderabad

31. Nicos Anastasiades visited India in April 2017. He is the President of:
1) Cyprus 2) Greece
3) Lebanon 4) Malta
5) Israel

32. Yerevan is in the news recently. It is the capital of:
1) Belarus 2) Armenia
3) Ukraine 4) Georgia
5) Latvia

33. Who became the first Sri Lankan cricketer to be inducted into ICC's Hall of fame in June 2017?
1) Sanath Jayasuriya
2) Kumar Sangakkara
3) Muttiah Muralitharan
4) Mahela Jayawardene
5) Aravinda de Silva

34. Who won the Korchnoi Zurich chess challenge title in April 2017?
1) Viswanathan Anand
2) Magnus Carlsen
3) Vladimir Kramnik
4) Hikaru Nakamura
5) None of these

35. Nour El Sherbini successfully defended her world squash title in April 2017. She belongs to:
1) Iran 2) Turkey
3) Egypt 4) Indonesia
5) Brunei

36. Who is the author of the book "Fedegraphica: A Graphic Biography of the Genius of Roger Federer"?
1) Mark Hodgkinson
2) William Skidelsky
3) David Foster Wallace
4) Chris Bowers
5) Brad Gilbert

37. Who among the following has created an app named "100 MB"?
1) Sania Mirza
2) Sachin Tendulkar
3) P.V. Sindhu 4) P. Gopichand
5) Leander Paes

38. Who won his first ever Malaysia Open badminton title in April 2017?
1) Lin Dan 2) Lee Chong Wei
3) Chen Hung-ling
4) Kidambi Srikanth
5) None of these

39. Who won the Malaysia Open badminton women's single title in April 2017?
1) P.V. Sindhu
2) Carolina Marin
3) Tai Tzu Ying
4) Jinhua Tang
5) None of these

40. Who won the Formula One Chinese Grand Prix title in April 2017?
1) Lewis Hamilton
2) Sebastian Vettel
3) Max Verstappen
4) Daniel Ricciardo
5) Felipe Massa

KEY

1) 3	2) 2	3) 3	4) 4	5) 5
6) 3	7) 2	8) 4	9) 3	10) 4
11) 1	12) 2	13) 3	14) 4	15) 1
16) 4	17) 3	18) 4	19) 3	20) 2
21) 4	22) 2	23) 3	24) 4	25) 3
26) 3	27) 2	28) 4	29) 2	30) 3
31) 1	32) 2	33) 3	34) 4	35) 3
36) 1	37) 2	38) 1	39) 3	40) 1


ఈ రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి.





కనుక్కోండి

కుట్టును కంటిన్యూ చెయ్యడానికి 1, 2, 3, 4, 5, 6 లలో ఏ ఊలు ఉపయోగించాలో కనుక్కోండి.



ఔనా

ఆస్ట్రేలియాలో ప్రజలకన్నా కంగారూలే ఎక్కువగా ఉన్నాయి



నాన్నా చెప్పవా?

శిలాజాలు ఎలా రూపొందుతాయి?


డైనోసారస్‌లు, జడల ఏనుగులు వంటి పలు జీవులు ప్రస్తుతం మన భూమి మీద బతికిలేవు. అయినా సరే వాటి గురించి మనం తెలుసుకోగలగడానికి శిలాజాలే ప్రధాన కారణం. పురాతన కాలంలో బతికిన జంతువుల, చెట్ల అవశేషా



లను, వాటి తాలూకు ముద్రలను, గుర్తులను, జాడలను, ఇంకా వాటి గురించి, వాటి జీవన విధానం గురించి తెలిపే ఇతర ఆధారాలను శిలాజాలు అంటారు. భూమి మీద ప్రతి ఖండం లోనూ మనకు శిలాజాలు లభిస్తాయి. అవి కొన్ని కోట్ల సంవత్సరాల కిందట రూపొందినవి మొదలుకొని, కొన్నివేల సంవత్సరాల కిందట రూపొందినవిదాకా ఉండవచ్చు. ఇంకా తక్కువ వయసువీ ఉండవచ్చు. కొన్ని కొన్ని సందర్భాలలో కొన్నిజీవుల శరీరాలు గాని, వాటి శరీర భాగాలుగాని బురద, ఇసుక, మట్టి, జిగురు, మంచు వంటి పదార్థాలలో కూరుకుపోతాయి. కాలం గడిచేకొద్దీ ఆ జీవి శరీరంపై ఆ పదార్థం తాలూకు మరిన్ని పొరలు ఏర్పడతాయి. ఓ పక్క ఈ పొరలు గట్టిపడి శిలగా రూపొందుతూ ఉంటే, మరోపక్క లోపల కూరుకుపోయిన జీవి శరీరంలో ఎన్నో మార్పులుచేర్పులు వస్తాయి. వాటి ఎముకల లోపలిభాగంలో పదార్థాలు క్రమక్రమంగా కరిగిపోయి, వాటిస్థానంలో (నీటి ద్వారా) ఇతర ఖనిజాలు వచ్చి చేరుతుంటాయి. ఏమైతేనేం చివరికి అచ్చం అసలు జీవి ఆకృతినే పోలి ఉండే ఓ పదార్థంలాంటి నిర్మాణం రూపొందుతుంది. దీనినే మనం శిలాజం అంటున్నాం. ఇదిమాకారంలో మాత్ర జీవినే పోలి ఉన్నప్పటికీ రసాయనికంగా మాత్రం దాదాపుగా ఓ శిలలాగా ఉంటుంది. కొన్ని సందర్భాలలో జంతువుల పాదాలు, దంతాలు, గోళ్లు, వంటి వాటిముద్రలు కూడా శిలాజాలుగా రూపొందుతాయి. వీటిని అధ్యయనం చేయడం ద్వారా ఒకప్పుడు నివసించిన జీవుల గురించి ఎన్నో విషయాలను తెలుసుకోవచ్చు.

కింద ఉన్న మష్రూమ్ బొమ్మను చూసి, ఖాళీ గళ్లలో బొమ్మను అలాగే గీయండి.

కనుక్కోండి జవాబు: 3



గుర్తించండి

కింద ఉన్న బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి

raft
palm
jewel
shovel
ginger
oyster
necklace
elephant



d	q	s	m	l	a	p	w	z
e	r	h	z	i	r	l	t	s
c	i	o	l	c	e	j	n	w
a	t	v	e	o	g	s	a	o
l	f	e	w	t	n	h	h	i
k	a	l	e	n	i	z	p	q
c	r	l	j	s	g	b	e	y
e	o	y	s	t	e	r	l	z
n	f	p	e	c	n	f	e	c

ఏవి ఎన్ని? – లెక్కించండి



మీకు తెలుసా?

1867లో రష్యా నుంచి అలస్కాను అమెరికా 7.2 మిలియన్ డాలర్లకు కొనుగోలు చేసింది




అమెరికాలో పొగతాగే వారికన్నా వారిపక్కనున్న కారణంగా ఏటా మరణిస్తున్నవారి సంఖ్య

50,000



చుక్కలు కలపండి.. రంగులు వేయండి



విఘ్నేశ్వరుని సన్నిధిలో జేసీ కుమార్తెకు అక్షరాభ్యాసం

అయినవిల్లి (పి.గన్నవరం) : జాయింట్ కలెక్టర్ మల్లికార్జున అయినవిల్లి విఘ్నేశ్వరస్వామి వారిని శనివారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆయనకు ప్రధానార్చకులు అయినవిల్లి సూర్యనారాయణమూర్తి, సిబ్బంది పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. మల్లికార్జున కుమార్తెకు పండితులతో అక్షరాభ్యాసం చేయించారు. జేసీ దంపతులను స్వామిశేషవస్త్రాలతో సత్కరించి, స్వామి చిత్రపటం ప్రసాదం అందజేశారు. ఆ దంపతులు ఉపాలయాల్లో కొలువైన అన్నపూర్ణ సమేత విశ్వేశ్వరస్వామి, శ్రీదేవి, భూదేవి సమేత కేశవస్వామి, కాలభైరవస్వామివార్లకు పూజలు చేశారు.



కుమార్తెకు అక్షరాభ్యాసం చేయిస్తున్న జేసీ మల్లికార్జున దంపతులు

బేస్‌బాల్ జిల్లా బాలుర జట్టు ఎంపిక



జట్టుతో జిల్లా బేస్‌బాల్ అసోసియేషన్ సభ్యులు

భానుగుడి(కాకినాడ) : ఏపీ ఇంటర్ డిస్ట్రిక్ట్ సబ్ జూనియర్ బేస్‌బాల్ బాలుర జట్టు ఎంపిక శనివారం స్థానిక రంగరాయ మెడికల్ కళాశాలలో క్రీడాప్రాంగణంలో జరిగింది. జిల్లా నలుమూలల నుంచి 70 మంది క్రీడాకారులు పాల్గొనగా, 14 మందిని సెలక్టర్లు ఎంపిక చేశారు.ఈ జట్టు సభ్యులు ఈనెల 17 నుంచి 20 వరకు కడపజిల్లా జమ్మలమడుగులో జరిగే ఇంటర్ డిస్ట్రిక్ట్ పోటీల్లో తలపడుతుందని అసోసియేషన్ కార్యదర్శి డాక్టర్ స్వర్జన్‌రాజు తెలిపారు.

కోచ్‌లు రవికార్, గోవింద్ స్వామినాయుడు జిల్లా జట్టు కూర్పులో పాల్గొన్నారన్నారు. కార్యక్రమంలో జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ఇన్‌ఛార్జి కార్యదర్శి రవిరాజు తదితరులు పాల్గొన్నారు.

తెలుగుజాతి ముద్దుబిడ్డ ఎన్టీఆర్

- హీరో నందమూరి బాలకృష్ణ
- లక్ష్మీనరసింహాలయం ప్రారంభోత్సవంలో శ్లోకాల ఆలాపన



అభిమానులను ఉద్దేశించి మాట్లాడుతున్న బాలకృష్ణ

ఎస్ యానాం(ఉప్పలగుప్తం):

తెలుగుజాతి ఖ్యాతిని ఖండాంతరాల్లో చాటిన తెలుగువారి ముద్దుబిడ్డ స్వర్గీయ నందమూరి తారకరామారావు అని ప్రముఖ హీరో, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అన్నారు. శనివారం ఎస్.యానాంలో జరిగిన లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రారంభానికి వచ్చిన ఆయన అభిమానులతో మాట్లాడారు. పేద, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి రాజకీయ పార్టీ పెట్టి రాజకీయ చరిత్రలో సువర్ణయుగానికి నాందిపలికిన ఎన్టీఆర్ వారసుడిగా గర్వపడుతున్నానని, తల్లిదండ్రుల తరువాత దైవంగా భావించే లక్ష్మీనరసింహ స్వామిని నిత్యం కొలుస్తానంటూ మంత్రోచ్చారణ, శ్లోకాలతో అందరినీ ఆకర్షించారు. రాష్ట్ర విభజన తరువాత లోటు బడ్జెట్ ఉన్నా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజా రంజక పాలన అందిస్తున్నారన్నారు. పెండింగ్ ప్రాజెక్టల పూర్తికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు. ఉపముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప, ఎమ్మెల్యే ఆనందరావులు ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని వివరించారు.

అభిమానుల సందడి

హీరో బాలకృష్ణ రాకతో ఎస్.యానాం గ్రామం కిక్కిరిసిపోయింది. ఓ పక్క వర్షం పడుతున్నా చుట్టు పక్కల గ్రామాల నుంచి తరలి వచ్చిన అభిమానులు, కార్యకర్తలతో దారులన్నీ కిటకిటలాడాయి. బాలకృష్ణకు అగ్నికుల క్షత్రియ యువత మోటారు సైకిల్ ర్యాలీతో స్వాగతం పలికింది. బాలకృష్ణను చూసేందుకు కరచాలనం చేసుకునేందుకు జనం ఎగబడటంతో తోపులాట జరిగింది. కారులో నుంచి బాలకృష్ణ అభివాదం చేశారు.సాయన గ్రామంలోని రవ్వ చమురు క్షేత్రం లివింగ్ క్వార్టర్స్ కొద్దిసేపు విశ్రాంతి తీసుకుని, గ్రామ పెద్దలతో మాట్లాడారు. కాగా బాలకృష్ణ అంతకు ముందు అంబాజీపేట మండలంలోని పుల్లేటికుర్రులో వేంచేసియున్న శ్రీ చౌడేశ్వరస్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు.

16 నుంచి రాష్ట్రస్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు

కంబాలచెరువు(రాజమహేంద్రవరం సిటీ): రాష్ట్రస్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు ఈనెల 16 నుంచి రాజమహేంద్రవరంలో జరగనున్నాయని నిర్వాహకులు తెలిపా రు.. స్థానిక షెల్టాన్ హోటల్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కొడాలి తనూజ మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో అండర్ 13, అండర్ 15 బాలురు, బాలికల విభాగంలో నిర్వహిస్తున్న ఈ పోటీలు 19 వరకు జరుగుతాయన్నారు. రాష్ట్రంలోని 13 జిల్లాల నుంచి మొత్తం 1000 మంది క్రీడాకారులు హాజరవుతారన్నారు. దీనిపై నగరప్రజలకు అవగాహన కలిగిం చేందుకు ఆదివారం ఉదయం ఏడు గంటలకు మోటారుసైకిల్, కార్ల ర్యాలీ నిర్వహిస్తున్నామన్నారు.మున్సిపల్ కమిషనర్ వి.విజయరామరాజు ప్రారంభించే ర్యాలీ పుష్కర్‌ఘాట్ నుంచి గోదావరిబండ్, డీలక్స్‌సెంటర్, బైపాస్‌రోడ్, దానవాయిపేట, ఏవీ అప్పారావురోడ్డుల మీదుగా ఆఫీస ర్స్ క్లబ్‌కు చేరుతుందన్నారు. క్రీడాకారులకు ఉచిత భోజన, వసతి సదుపాయం కల్పిస్తున్నామన్నారు. విలేకరుల సమావేశంలో టోర్నమెంట్ ఉప కార్యదర్శి కొత్తపల్లి బాలు, ట్రెజరర్ నల్లమిల్లి సత్తిరెడ్డి, ఎంఎస్‌బీ శంకర్, కేశవభట్ల శ్రీనివాస్, పి.రవికుమార్, బి. వెంకట్, డాక్టర్ పి.విజయ భాస్కర్, కోచ్ భద్రం పాల్గొన్నారు.

'గొయ్యుందో.. గోవిందా!



వార్ఫ్ రోడ్డుకు మధ్యలో పెద్ద గొయ్యి పడడంతో అడ్డుగా ఉంచిన కర్ర



సంజీవయ్యనగర్ రోడ్లో ఎక్కడ చూసినా ఇలాంటి గతుకులు, గోతులే

కాకినాడ నగరంలో పలు రోడ్లు ఇలా అధ్వానంగా దర్శనమిస్తున్నాయి. కాకినాడను స్మార్ట్ సిటీగా ప్రకటించినా.. ఇక్కడ రహదార్లు అధ్వానంగా ఉండడంతో ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు. వర్షాకాలం రోడ్లన్నీ నీటితో నిండిపోవడంతో ఎక్కడ గొయ్యి ఉందో తెలియక వాటిలో పడి ప్రమాదాలపాలవుతున్నారు.

– నడిపూడి కిషోర్, సాక్షి, కాకినాడ






పోర్ట్‌రోడ్డు వైపు వెళ్లే రోడ్డులో అడుగడుగునా ఇలాంటి కందకాలే..

బకింగ్ హామ్ కెనాల్

- కాకినాడ టు పాండిచ్చేరి.. అలనాటి మేటి నీటిబాట
- దక్షిణాదిలో అతిపెద్ద జలరవాణామార్గం
- బ్రిటిష్ కాలంలో స్వర్ణయుగం
- ఆధునికీకరిస్తే నేటికీ అద్భుతమే



బకింగ్‌హామ్ కాలువలో అలనాటి పడవల సందడి (ఫైల్)



బకింగ్‌హామ్ కాలువ పునరుద్ధరణకు సంబంధించిన మ్యాప్

చరిత్ర కెరటాలు

కాకినాడ :

బకింగ్‌హామ్ కెనాల్.. దక్షిణాదిలో అతిపెద్ద జలరవాణా వ్యవస్థ. బ్రిటిష్ కాలంలో రూపొందిన ఈ కాలువ మూడు రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థ పురోగతిలో కీలకభూమిక పోషించింది. ఈ కాలువ ఆరంభమైంది మన జిల్లా కేంద్రమైన కాకినాడలోనే. కాకినాడ నుంచి చెన్నై (మదరాసు) మీదుగా పాండిచ్చేరి వరకు జలరవాణా జరిగేది. ప్రయాణికులతో పాటు పలు ఉత్పత్తుల ఎగుమతి, దిగుమతులు పడవల ద్వారా సాగేవి. సుదీర్ఘమైన ఈ నీటిబాటకు 19, 20 శతాబ్దాల్లో స్వర్ణయుగమనే చెప్పాలి. గోదావరి జిల్లాల నుంచి వ్యవసాయ ఉత్పత్తులు ఎగుమతి కాగా, చెన్నై నుంచి సిమెంట్, ఐరన్ వంటివి దిగుమతయ్యేవి. కాకినాడ నుంచి ధవళేశ్వరం, అక్కడ నుంచి ఏలూరు గోదావరి, కృష్ణా కాలువల మీదుగా విజయవాడ, చినగంజాం, పులికాట్ మీదుగా చెన్నై, అక్కడ నుంచి పాండిచ్చేరి వరకు రాకపోకలు సాగేవి. రాజధాని మదరాసుకు కొందరు పడవల పైనే ప్రయాణించే వారు.

ఇవీ ద్రవమార్గపు ఘనతలు..

- బకింగ్‌హామ్ కెనాల్ పొడవు 1095 కిలోమీటర్లు. వెడల్పు 32 మీటర్లు (ఆక్రమణలతో ఇప్పుడు 6 మీటర్లకు కుదించుకుపోయింది.) లోతు 2.5 మీటర్లు.
- 1806లో దీనిని కోచరన్ కెనాల్ అని, తరువాత లార్డ్ క్లెవ్ఫ్ కెనాల్ అని పిలిచేవారు. మదరాసు గవర్నర్‌గా పనిచేసిన బకింగ్‌హామ్ పేరు మీద 1878 నుంచి బకింగ్‌హామ్ కాలువ (మన గోదావరి జిల్లా వాసులు మదరాసు కాలువ అనే వారు)గా స్థిరపడింది.
- 1806లో మదరాసు ఉత్తర, దక్షిణ ప్రాంతాల్లోని ఉప్పునీటి కయ్యల్లో జలరవాణా సాగేది. తరువాత మన రాష్ట్రంలోని నెల్లూరు జిల్లా పులికాట్ వరకు విస్తరించారు.
- 1837లో విజయవాడ వరకూ, తమిళనాడులోని మరక్కా వరకు విస్తరించారు. తరువాత ఉత్తరం వైపు గోదావరి ద్వారా కాకినాడకు, దక్షిణం వైపు పాండిచ్చేరి వరకు ఈ కాలువ విస్తరించింది.
- కాకినాడ, మదరాసు పోర్టుల మధ్య జలరవాణా కాలువగా సేవలందించింది. మదరాసులో సెంట్రల్ రైల్వే స్టేషన్‌ను ఆనుకుని ఈ కాలువ ఉంది.

పలు చోట్ల కాలువ ఆనవాలే లేదు..

రోడ్డు రవాణా వ్యవస్థ విస్తృతం కావడంతో క్రమేపీ బకింగ్‌హామ్ కాలువ మూలనపడింది. జలరవాణా నిలిచిపోవడంతోపాటు పలుచోట్ల ఆక్రమణలకు గురైంది. ప్రభుత్వాలే అడ్డగోలు నిర్మాణాలు చేయడం పలుచోట్ల ఈ కాలువ ఆనవాలే లేకుండా పోయింది. 2008లో బకింగ్‌హామ్ కాలువను కేంద్రం నేషనల్ వాటర్ వే నెం.4 (ఎన్‌డబ్ల్యూ–4)గా గుర్తించింది. ఇటీవల కేంద్రం జలరవాణాకు పెద్దపీట వేయాలని నిర్ణయించడంతో బకింగ్‌హామ్ కెనాల్ మరోసారి తెరపైకి వచ్చింది. కాకినాడ నుంచే కాక పోలవరం పూర్తయితే భద్రాచలం, కృష్ణాలో వజీరాబాద్ నుంచి చెన్నై, అక్కడ నుంచి పాండిచ్చేరికి సరుకు రవాణాకు వినియోగించాలని భావిస్తోంది. ఇందుకు రూ.2 వేల కోట్లు ఇస్తామని ప్రకటించింది. ఈ కాలువకు పూర్వవైభవం వచ్చి, మళ్లీ జలరవాణా మొదలైతే ఇప్పటి తరంవారికి అది ఒక వింత అనుభూతే.





ఉల్లి రేటు.. విజయానికి చేటు!


- పదిరోజుల్లో రెండు రెట్ల వరకూ పెరిగిన ధర
- ఎన్నికల్ని ప్రభావితం చేస్తుందని 'టీడీపీ' దడ

కాకినాడ రూరల్ / మండపేట :

సామాన్యుల నుంచి సంపన్నుల వరకూ నిత్యావసరమైన ఉల్లిధర ఎన్నికల వేళ పైపైకి ఎగబాకుతోంది. వినియోగదారులను కోయకుండానే కన్నీళ్లు పెట్టిస్తోంది. ఈ పెంపుదల అధికారపక్షాన్ని కలవరపరుస్తోంది. చాలాకాలం కిందట లోక్‌సభకు జరిగిన ఎన్నికలను 'ఆనియన్ (ఉల్లి) ఎలక్షన్స్'గా పేర్కొన్నారు. కారణం.. ఆ సమయంలో ఉల్లిపాయను సామాన్యునికి విలాసవస్తువు అనిపించేలా..విపరీతంగా పెరిగిన రేటే. పది రోజుల కిందటి వరకు స్థిరంగా ఉన్న ఉల్లి ధరలు ఇప్పుడు అనూహ్యంగా పెరుగుతున్నాయి. రైతు బజారులో ఉల్లిపాయల ధర శనివారం కిలో రూ.30 కాగా, బహిరంగ మార్కెట్‌లో కిలో రూ.35 నుంచి రూ.40 దాటి విక్రయిస్తున్నారు. తోపుడుబండ్ల వారు డిమాండ్‌ను బట్టి అధిక ధరలకు అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. పది రోజుల కిందట వరకూ కిలో ఉల్లి రూ.14, రూ.15 ధర ఉండగా నేడు రెండు రెట్ల వరకూ పెరిగింది. టమాటా ధర తగ్గుతుందనుకుంటే ఇప్పుడు ఉల్లిధర కూడా పెరగడం ప్రజలను కలవరపెడుతోంది. ఉల్లిపాయలు మూడు గ్రేడ్‌లలో లభ్యమవుతుంగా గ్రేడ్–3 రకాన్ని తక్కువకు విక్రయించాల్సిన వ్యాపారులు దానిని కూడా గ్రేడ్–1 రకం ధరకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఉల్లిపాయలు ఎక్కువగా మహారాష్ట్ర నుంచి వస్తుంటాయి. అక్కడ ఉల్లిపాయలు పండే ప్రాంతాల్లో ఇటీవల వరదలు రావడంతోనే ఉల్లి ధరలు అమాంతంగా పెరిగాయని, ఇప్పట్లో తగ్గే అవకాశం లేదని అంటున్నారు. ఈ ధరలు ఇలానే కొనసాగితే కార్పొరేషన్ ఎన్నికల్లో టీడీపీకి గట్టి దెబ్బ తగులుతుందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. కాకినాడ సిటీ, రూరల్ నియోజకవర్గాలతో పాటు చుట్టుపక్కల నియోజకవర్గాల్లో రోజుకి సుమారు 150 క్వింటాళ్ల ఉల్లిపాయలు విక్రయాలుంటాయని వ్యాపారులు చెబుతున్నారు. బహిరంగ మార్కెట్‌లో హోల్‌సేల్ వ్యాపారుల నుంచి మరో 50 క్వింటాళ్ల వరకు రిటైల్ వ్యాపారులు కొనుగోలు చేస్తారంటున్నారు. వ్యాపారులు కూడా ఉల్లికి కృత్రిమ కొరత సృష్టిస్తున్నట్లు తెలుస్తోంది.

అపశకునంగా పరిగణిస్తున్న అధికార పార్టీ

ఎన్నికల సమయంలో ఉల్లి రేటు సామాన్యులకు అందనంత ఎత్తుకు వెళ్తుండడంతో అధికార పార్టీ అభ్యర్థులపై తీవ్ర ప్రభావం చూపుతుందంటూ ఆ పార్టీ నాయకులు మల్లగుల్లాలు పడుతున్నారు. 'ధర ఇప్పుడే పెరగాలా? ఇది మా విజయావకాశాలకు అపశకునమే!' అని వారు నిట్టూర్చుతున్నారు. డివిజన్లలోని నాయకులు మంత్రులు, ఎమ్మెల్యేలతో మాట్లాడుతున్న సమయంలో ఉల్లి రేట్లు తగ్గించే విధంగా చర్యలు చేపట్టకపోతే పార్టీ అభ్యర్థులపై ఉల్లి రేటు తీవ్ర ప్రభావం చూసే అవకాశం ఉంటుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోలింగ్ తేదీ వరకు ఉల్లిధరలు ఇలానే కొనసాగితే నష్టం తప్పదంటున్నారు. ఉల్లి రేట్లను ప్రజలకు అందుబాటులోకి తెచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



హలో.. అక్కా! అంతా కులాసాయేనా?

- ఎక్కడెక్కడో ఉన్న ఓటర్లపై అభ్యర్థుల అవ్యాజానురాగం
- పోలింగ్ నాటికి తప్పక వచ్చి ఓట్లెయ్యాలని ఫోన్లు



కాకినాడ : 'అక్కా! అంతా బాగున్నారా? బావ ఉన్నారా? అందరూ కులాసాయేనా? నేను మీ చెల్లెలిని. నేను ఎన్నికలలో పోటీ చేస్తున్నాను. మీ ఓట్లు మా వార్డులో ఉన్నాయి. ఆ రోజు తప్పక బావతో, పిల్లలతో కలిసి మనూరు రండి. మీ ఓట్లు తప్పక నాకే వెయ్యాలన్నా!..'.. కాకినాడలో ఓట్లుండి, ఉద్యోగ, ఉపాధి రీత్యా ఇతర ప్రాంతాల్లో ఉంటున్న వారికి ఇప్పుడు ఇలాంటి ఫోన్లు వస్తున్నాయి. గెలుపోటములు కొన్ని సందర్భాల్లో ఒక్క ఓటుతోనే నిర్ణయమవుతాయి. అందుకనే కార్పొరేషన్ ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులు ప్రతి ఒక్క ఓటరునూ స్వయంగా పలకరించడానికి ప్రయత్నిస్తున్నారు. అన్ని వార్డుల పరిధిలో వ్యాపారాలు, ఉద్యోగాల వంటి వ్యాపకాలతో ఇతర ప్రాంతాల్లో ఉంటున్న వారి మొబైల్ నంబర్లను సేకరిస్తున్నారు. ఫోన్లు చేసి పలకరిస్తున్నారు. ఇప్పటి వరకూ వారెక్కడున్నారో, ఇక్కడున్న వారి బంధువులెవరో ఏ మాత్రం పట్టించుకోకపోయినా.. ఉన్నట్టుండి 'మనమంతా ఓ కుటుంబం' అన్నట్టు 'బిల్డప్' ఇస్తున్నారు. అవతలి వారిని ప్రసన్నం చేసుకోవడానికి బంధుత్వాలు కలిపి ఆప్యాయంగా మాట్లాడుతున్నారు. ఎంత దూరంలో ఉన్నా పోలింగ్ రోజుకు తప్పక రావాలని, అలా వచ్చినందుకు అయ్యే ఖర్చులు భరిస్తామని చెపుతున్నారు. కొందరు సెల్‌ఫోన్లు అందుబాటులో ఉండడంతో మెసేజ్‌ల ద్వారా ఓట్లు అభ్యర్థిస్తున్నారు. ముఖ్యంగా అభ్యర్థుల అనుచరులు ఇటువంటి ఓట్ల పైనే ప్రత్యేక శ్రద్ధ వహించి, వివరాలు సేకరిస్తున్నారు. అలాంటి ఓటర్లు ఎవరితో సిఫారసు చేయిస్తే తమవైపు మొగ్గుతారోనని ఆరా తీస్తున్నారు.

అక్కడా, ఇక్కడా వైఎస్సార్‌సీపీ గెలుపు తథ్యం


ఎమ్మెల్సీ బోస్



కాజులూరు (రామచంద్రపురం) :

నంద్యాల అసెంబ్లీ ఉప ఎన్నికలలోనూ, కాకినాడ మునిసిపల్‌కార్పొరేషన్ ఎన్నికలలోనూ వైఎస్సార్‌సీపీ కచ్చితంగా ఘన విజయం సాధిస్తుందని ఆ పార్టీ కేంద్రపాలక మండలి సభ్యుడు, ఎమ్మెల్సీ పిల్లి సుభాష్‌చంద్రబోస్ అన్నారు. శనివారం కుయ్యేరు శివారు రేడుబాడవలో జరిగిన వైఎస్సార్ సీపీ నాయకుడు, స్థానిక ఎంపీటీసీ సభ్యుడు పిల్లి కృష్ణమూర్తి గృహప్రవేశ కార్యక్రమంలో బోస్ పాల్గొన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించటంలో టీడీపీ నేతలు విఫలమయ్యారన్నారు. అభివృద్ధి పేరుతో అవినీతికి తెరతీసి అడ్డూఅదుపు లేకుండా దోచుకుంటున్నారని, రాజధాని నిర్మాణం పేరుతో సంపాదించిన అక్రమార్జనతో 21 మంది ఎమ్మెల్యేలను కొనుగోలుచేసి రాజ్యాంగాన్ని అపహాస్యం పాలు చేశారని ధ్వజమెత్తారు. జగన్‌మోహన్ రెడ్డి నంద్యాలలో ఎమ్మెల్సీ చక్రపాణిరెడ్డితో పదవికి రాజీనామా చేయించే ఆయనను వైఎస్సార్ సీపీలోకి తీసుకున్నారన్నారు. ఎన్నికలనాటి హామీలను తుంగలోకి తొక్కిన తెలుగుదేశం ప్రభుత్వం జిల్లా కేంద్రమైన కాకినాడను ఏ విధంగానూ అభివృద్ధి చెయ్యలేక పోయిందని విమర్శించారు.

ఎవరేమన్నారంటే...



హలో..హలో.. మైక్ టెస్టింగ్..!

- లౌడు స్పీకర్లు, మైక్‌సెట్లను బుక్ చేసుకుంటున్న అభ్యర్థులు
- బిజీబిజీగా ప్రింటర్లు, ఫ్లెక్స్ మెషీన్లు
- మూలనపడ్డ రిక్షాలకూ పెరిగిన గిరాకీ
- పెయింటర్ల బ్రష్‌లకూ బోలెడు పని



కాకినాడ కరపత్రాల ముద్రణలో బిజీగా ఉన్న ప్రింటర్



ఇక ఇలాంటి ఫ్లెక్సీల తయారీ ముమ్మరం



ఇక రిక్షాలు ఇలా తిరగనున్నాయి

పిఠాపురం :

కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల వేడి ఊపందుకుంది. ఇప్పటికే నామినేషన్ల ప్రక్రియ పూర్తవగా పార్టీల అభ్యర్థులతో పాటు స్వతంత్రంగాబరిలోకి దిగిన వారూ ప్రచారాలకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. డివిజన్లలో ప్రచారానికి లౌడ్‌స్పీకర్లను ఉపయోగించనుండడంతో వాటికి గిరాకీ పెరిగింది. ఈ దఫా కార్పొరేషన్ ఎన్నికలలో అభ్యర్థులు ఎక్కువ మంది పోటీ పడే అవకాశం ఉండడంతో మైక్‌సెట్లకు పోటీ పెరిగింది దీనిని వినియోగించుకుని ఎక్కువ మొత్తం రాబట్టాలని మైక్‌సెట్ల నిర్వాహకులు ఆశిస్తున్నారు. ముందుగా అడ్వాన్సు ఇచ్చి రిజర్వ్ చేసుకుంటేనే ఉంటాయని చెబుతుండడంతో అభ్యర్థులు వాటిని రిజర్వ్ చేసుకుంటున్నారు. ఇప్పటి వరకూ మైకు ద్వారా ప్రచారం కోసం ఒకవ్యక్తి అవసరం కాగా ప్రస్తుతం రికార్డింగులను ఉపయోగిస్తున్నారు. వివిధ రకాల వాయిస్‌లతో ముందుగానే నిర్ణయించిన ప్రకారం అయా అభ్యర్థుల వాగ్దానాలతో కేసెట్లు సిద్ధం చేస్తున్నారు. వాటిని రిక్షాలు, ఆటోలకు లౌడ్ స్పీకర్లు ఏర్పాటు చేసి వాటి ద్వారా ప్రచారం చేయనున్నారు. ఇప్పటికే అనేక మంది అభ్యర్థులు మైక్ పర్మిషన్ కోసం అధికారులకు దరఖాస్తు చేసుకుంటున్నారు. అసలే పెళ్లిళ్ల సీజన్ కావడంతో బిజీగా ఉన్న మైక్ సప్లయర్స్‌కు ఈ ఎన్నికలు జాక్‌పాట్‌లా తగిలాయని చెప్పవచ్చు. అలాగే ఎక్కే నాథుడు లేక, పొట్ట గడవక ఇబ్బందులెదుర్కొంటున్న రిక్షావాలాలు తమ గాడీలకు గిరాకీ పెరగడంతో సంబరపడుతున్నారు. అన్ని ప్రాంతాల్లో ఉన్న రిక్షాలను ఇప్పటికే అభ్యర్థులు బుక్ చేసుకోవడంతో ఇక డివిజన్లలో రిక్షాలపై లౌడ్‌స్పీకర్లు హోరెత్తనున్నాయి. ప్రచారానికి రోజుకు మైకులకు, సౌండ్‌బాక్సులకు రూ.1000 నుంచి రూ.2500 వరకు డిమాండ్ చేస్తున్నప్పటికీ ఆర్డర్ల మీద ఆర్డర్లు రావడం విశేషం. వీటికి తోడు బేనర్లు ఫ్లెక్స్‌లు వాల్‌పోస్టర్లు, కరపత్రాల ముద్రణకు గిరాకీ పెరగడంతో ప్రింటింగ్ ప్రెస్‌లు కిటకిటలాడనున్నాయి. ఇక గుర్తులు ఖరారు చేసే నాటికి అన్ని రకాల ఏర్పాట్లు చేసి ఉంచి ఇలా గుర్తు కేటాయించగానే వెంటనే ఆ గుర్తుతో ఉన్న వాల్‌పోస్టర్లు ఇచ్చేలా ఇప్పటికే ప్రింటింగ్ ప్రెస్‌లకు ఆర్డర్లు కుప్పలుతెప్పలుగా వచ్చిపడ్డాయి. అయితే ఇదంతా ఎన్నికల ఖర్చులో పడకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అభ్యర్థుల పేరున కాకుండా అభిమానుల పేరున ఆర్డర్లు ఇస్తున్నారు. ముఖ్యంగా ఇప్పటి ప్రచారంలో ప్రథమ భూమిక పోషిస్తున్న ఫ్లెక్స్ బోర్డుల కోసం అందరు అభ్యర్థులూ తమ ఫొటోలను, వివరాలను సిద్ధం చేసి గుర్తులు తెలియగానే ప్రింట్ వేసి ఇచ్చేలా ఆర్డరు చేస్తున్నారు. ఇక కొందరు అభ్యర్థులు పెయింటర్ల సేవలను వాడుకుంటున్నారు. పెయింటర్లు ఎక్కడెక్కడున్నదీ వాకబు చేసి మరీ డివిజన్లలో గోడలపై ప్రచారం పని అప్పగిస్తున్నారు. ఎవరి ప్రచారం ఫలించి పదవి వరిస్తుందో, ఎవరి ప్రచారం వృథా ప్రయాసగా మిగులుతుందో గానీ..కొందరి ఉపాధికి మాత్రం కొత్త ఊపు వచ్చింది.

తేలని సీట్ల పంచాయితీ

- టీడీపీ, బీజేపీల మధ్య కుదరని సయోధ్య
- 9, 40 డివిజన్‌లపై 'కమలం' పట్టు
- ఇవ్వలేమంటున్న 'దేశం'
- వదులుకోవాలంటే వాటా పెంచాలంటున్న కాషాయ నేతలు
- అధిష్టానాల దృష్టికి వ్యవహారం
- రేపు తేలనున్న సీట్ల పంపకం

సాక్షి ప్రతినిధి, కాకినాడ : టీడీపీ, బీజేపీల మధ్య కాకినాడ కార్పొరేషన్ ఎన్నికలకు సంబంధించిన సీట్ల పంపకం ప్రతిష్టంభన కొనసాగుతూనే ఉంది. ఇరుపార్టీలూ దేనికదే పట్టు విడవకపోవడంతో సయోధ్య కుదరలేదు. బలం లేని బీజేపీకి అడిగినన్నీ ఇచ్చేస్తే అసలుకే ఎసరొస్తుందని టీడీపీ నేతలు బెంబేలు పడుతున్నారు. పొత్తును కాదనలేక, కోరిన మేర ఇవ్వలేక పచ్చనేతలు సతమతమవుతున్నారు. గత మూడు రోజులుగా ఇరుపార్టీల నాయకులు పాల్గొన్న చర్చలు పూర్తిగా ఫలించకపోవడంతో సీట్ల కేటాయింపుపై స్పష్టత రాలేదు. ఈనెల 14న పొత్తు రగడకు ఫుల్‌స్టాప్ పెట్టాలన్న నిర్ణయానికి ఇరుపార్టీ నేతలు వచ్చారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కళా వెంకట్రావు, ఆర్థికమంత్రి యనమల రామకృష్ణుడు, హోం మంత్రి నిమ్మకాయల చినరాజప్ప, బీజేపీ తరపున దేవాదాయశాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు, ఎమ్మెల్యేలు ఆకుల సత్యనారాయణ, విష్ణుకుమార్‌రాజు మూడురోజులు చర్చించినా ఏకాభిప్రాయానికి రాలేకపోయారు. శనివారం తుది నిర్ణయం తీసుకోవాలని అనుకున్నప్పటికీ ఎవరిపనుల్లో వారి తీరిక లేకుండా ఉండడంతో 14కి వాయిదా వేశారు.

ఆరునూరైనా 40వ డివిజన్ ఇవ్వం..

రెండంకెల సంఖ్యలో సీట్లిస్తామన్న టీడీపీ నాయకులు ఆనక మాట మార్చి తొమ్మిదే కేటాయించినట్టు బీజేపీ నేతలకు తెలియకుండా పత్రికా ప్రకటన విడుదల చేయడం చిచ్చు రేపింది. ఒప్పందం అమలు చేయకపోగా తప్పుదారి పట్టించిందని కాషాయ నేతలు గుర్రుగా ఉన్నారు. తొలుత 23 డివిజన్లన్న బీజేపీ నేతలు తర్వాత 13 ఇవ్వాలని డిమాండ్ చేయగా రెండంకెల్లోనే సీట్లు ఇస్తామన్న టీడీపీ నాయకుల మాటకు సరే అన్నారు. కాకపోతే 9, 40 డివిజన్‌లు తమకివ్వాలని డిమాండ్ చేశారు. సుదీర్ఘ చర్చల తర్వాత 9వ డివిజన్ విషయంలో వెనక్కి తగ్గినా.. 40వ డివిజన్ విషయంలో తలొగ్గేదే లేదని టీడీపీ నేతలు మొండి పట్టు పడుతున్నారు. 40వ డివిజన్ ఇవ్వకపోతే మరిన్ని డివిజన్‌లు తమకివ్వాలని బీజేపీ నాయకులు పట్టుబడుతున్నారు. అలాగని, బలం లేని డివిజన్‌లిచ్చి చేతులు దులుపుకోవద్దని, తామడిగిన డివిజన్‌లే కేటాయించాలని డిమాండ్ చేస్తున్నారు. దీంతో ఈ వ్యవహారాన్ని ఇరుపార్టీలూ అధిష్టానాల ముందుంచాయి.

బలవంతంగా విత్‌డ్రాయల్ ఫారాల సేకరణ

కాగా సీట్ల కేటాయింపులకు ముందే తమకు ఇచ్చిన డివిజన్‌లలో నామినేషన్ వేసిన టీడీపీ నాయకులను విత్‌డ్రా చేయించాలని బీజేపీ నాయకులు షరతు పెట్టారు. ప్రతిగా తమకొచ్చే డివిజన్‌లలో నామినేషన్ వేసిన బీజేపీ అభ్యర్థులతో కూడా విత్‌డ్రా చేయించాలని టీడీపీ నేతలు కోరారు. ఈ విషయంలో ఇరువురి మధ్య సయోధ్య కుదరడంతో ప్రాథమికంగా కేటాయించిన డివిజన్లలో ఇరుపార్టీల తరపున నామినేషన్లు వేసిన వారి నుంచి బలవంతంగా సంతకాలు చేయించి విత్‌డ్రాయల్ ఫారాలు తీసుకుంటున్నారు.